


# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

Circulated Telangana & Andhra Pradesh States

సంపుటి : 23 సంచిక : 93 ది.14-6-2024 విజయవాడ శుక్రవారం పేజీలు : 8 వెల : రూ.1/- ఎడిటర్ : వీర్ల శ్రీ రామ్ యాదవ్

## జంతు వధ ఆపాలంటూ పోలీసులకు తెలంగాణ హైకోర్టు ఆదేశం..

**హైదరాబాద్,జూన్ 13 (వార్తాప్రభ) :** బక్రీద్ పండగ సందర్భంగా గోవధ జరగకుండా చూడాలని తెలంగాణ ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. ఈ మేరకు గోవులను తరలించకుండా తగిన చర్యలు తీసుకోవాలని పోలీసులను ఆదేశించింది. జంతు వధ చట్టం పటిష్ఠంగా అమలు చేస్తున్నట్లు హైకోర్టుకు ప్రభుత్వ తరపు న్యాయవాది తెలిపారు. మూడు కమిషనరేట్ల పరిధిలో 150చెక్‌పోస్టులు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ఇప్పటికే గోవుల తరలింపుపై 60 కేసులు నమోదు చేసినట్లు హైకోర్టుకు న్యాయవాది తెలిపారు. ఎవరైనా జంతువుల అక్రమ వధకు పాల్పడితే చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది..

# టీటీడీని ప్రక్షాళన చేస్తాం... తిరుమల పవిత్రను కాపాడతాం

## ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు

- తిరుమలలో గోవింద నామస్మరణం తప్ప మరో మాట వినిపించకూడదు
- స్వార్థ ప్రయోజనాల కోసం తిరుమలను గత పాలకులు అపవిత్రం చేశారు
- ప్రజలకు మంచి చేసే శక్తిని ఇవ్వాలని శ్రీవారిని కోరుకున్నా
- రాష్ట్రంలో ప్రజాపాలన ప్రారంభమైంది... ప్రజలంతా భాగస్వామ్యం వహించాలి



**తిరుమల/తిరుపతి,జూన్ 13 (వార్తాప్రభ) :** కుటుంబ సభ్యులతో కలిసి గురువారం ఉదయం వెంకటేశ్వరస్వామిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం తిరుచానారు అమ్మవారిని కూడా దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. అంతకముందు కొండపైన మీడియాతో చంద్రబాబు నాయుడు మాట్లాడారు."మొన్నటి సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు చారిత్రాత్మక తీర్పునిచ్చారు. 93 శాతం స్ట్రైక్ రేట్ ఎప్పుడూ దేశ, రాష్ట్ర చరిత్రలో రాలేదు. నేను ఏ సంకల్పం తీసుకన్నా వెంకటేశ్వరస్వామిని తలచుకుని ముందకు వెళ్తా. చిన్నతనంలో కూడా దేవుడికి మొక్కలు తీర్చుకోవడానికి నడిచివచ్చేవాళ్లం. ఆయన ఆశీస్సులతో అంచలంచలుగా నేను ఎదగి, రాష్ట్రానికి ముఖ్యమంత్రి అవ్వడం, దేశ రాజకీయాల్లో పాత్ర పోషించాను. 2003లో వెంకటేశ్వరస్వామికి పట్టు వస్త్రాలు సమర్పించడానికి వస్తుంటే క్లెమోర్ మైన్స్ పేలాయి...అప్పుడు ఆ ఏడుకొండలవారే నన్ను బతికించారు. ఆయన సేవకు వచ్చి చనిపోతే అపవాదు వస్తుందనో, నా వల్ల ఈ రాష్ట్రానికి..తెలుగుజాతికి ఇంకా మంచి చేయాలన్న ఆశీస్సులతోనో ప్రాణభిక్ష పెట్టారు. తిరుపతిలో అన్నదాన కార్యక్రమాన్ని ఎన్టీఆర్ ప్రవేశపెట్టారు. నా మనవడు దేవాన్ష్ ప్రతి పుట్టినరోజు నాడు అన్నదానానికి విరాళం అందిస్తున్నా. నేను ఎక్కువగా పూజలు చేయకపోయినా పవిత్రమైన మనసుతో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని దేవుడ్ని ఒకటే కోరుకుంటా." అని సీఎం చంద్రబాబు అన్నారు.

**రాష్ట్రంలో తిరుమల తిరుపతి దేవస్థానం నుండే ప్రక్షాళన మొదలుపెడతామని...తిరుమలలో ఓం నమో వెంకటేశాయా, గోవింద నామస్మరణ తప్ప మరో నినాదమే వినపడకుండా చేస్తామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకటించారు. గత పాలకుల హయాంలో తిరుమల కొండపైకి గంజాయితో పాటు నాన్ వెజ్, మద్యం తీసుకొచ్చి పవిత్రమైన తిరుమలను అపవిత్రం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు.**



**తెలుగుజాతి అత్యున్నత స్థాయిలో ఉండాలి..** ప్రపంచంలోనే భారతదేశం అగ్రస్థానంలో ముందుండాలి... అందులో తెలుగుజాతి అగ్రస్థానంలో ఉండాలి..అందులో తెలుగుజాతి అగ్రస్థానం ఉండాలి. సంపద సృష్టించడం ఎంత ముఖ్యమో..సృష్టించిన సంపద పేదవారికి అందడం అంతే ముఖ్యం. సంపద కొంతమందికే పరిమితం కాకుండా పేదరికం లేని సమాజంగా మారాలి. పేదరికం లేని రాష్ట్రం, జిల్లాగా మారినప్పుడే మెరుగైన జీవన ప్రమాణాలతో ప్రజలు ముందుకెళ్తారు. ప్రజల మధ్య ఆర్థిక అసమానతలు తగ్గించాలి..ఇది ప్రభుత్వం తీసుకొచ్చే విధానాలతో సాధ్యం అవుతుంది. 1995లో సీబీఎన్ పాలన ప్రారంభమైంది. అంతకముందు సచివాలయానికే పరిమితమైన పరిపాలన ప్రజల మధ్యన జరిగింది. ఆరోజు చేసిన అభివృద్ధితో వచ్చిన ఫలాలు చూసి ప్రపంచాధినేతలంతా హైదరాబాద్ రావడానికి ప్రయత్నించారు. జరిగిన మంచిని ప్రపంచమంతా గుర్తిచ్చింది...ఆ గుర్తింపునే మేము తీసుకొచ్చాం. దేశానికి అతిపెద్ద సంపద కుటుంబ వ్యవస్థ. కుటుంబ వ్యవస్థలో ఎనర్జీ రీఛార్జ్ తో పాటు, భద్రత, ఆనందం, బాధలను పంచుకునే భాగస్వాములుగా ఉంటారు. నేను జైల్లో ఉన్నప్పుడు నాకు అండగా కుటుంబం నిలబడింది. జైల్లో కలవడానికి కుటుంబ సభ్యులకు వారానికి రెండు సార్లు మాత్రమే కలవనిచ్చారు. భారతదేశంలోని కుటుంబ వ్యవస్థ ప్రపంచానికే ఆదర్శం. వెంకటేశ్వరస్వామి కలియుగ దేవుడు...మా ఇంటి ఇలవేల్పు దైవం. బ్రహ్మోత్సవాల సమయంలో ఒక్కపొద్దుతో నిష్టగా పూజలు చేసిన తర్వాతే మధ్యాహ్నం భోజనం చేసేవాళ్లం...ఈ సంస్కృతి చిత్తూరు జిల్లాలో చాలా కుటుంబాల్లో ఉండేది. కలియుగం దైవం వెంకటేశ్వరస్వామిని ఒక్కసారైనా దర్శించుకోవాలని అనుకుంటారు. ఎన్నిసార్లు వచ్చినా మళ్లీ రావాలని కోరుకుంటారు. ప్రపంచంలో మనదేశం

- 8లో

# ఆగస్టు 15 నాటికి లక్షా ఇరవై వేల ఎకరాలకు గోదావరి నీళ్లు

## కెనాల్ వెంట 63 కిలోమీటర్లు ప్రయాణం చేసిన డిప్యూటీ సీఎం, మంత్రులు

- సీతారామ పేరిట రీ డిజైన్ తో ప్రజాధనం దుర్వినియోగం
- ఎనిమిది వేల కోట్లు ఖర్చుపెట్టి ఒక ఎకరానికి నీరు ఇవ్వని గత బిఆర్ఎస్ ప్రభుత్వం
- ఎన్మార్ లింకు కెనాన్‌కు రాజీవ్ కెనాల్ గా నామకరణం
- మంత్రులతో కలిసి సీతారామ ప్రాజెక్టుపై సమీక్షించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క
- ఇరిగేషన్ సెక్టార్ ను నాశనం చేసిన మాజీ సీఎం కేసీఆర్: మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి
- 6 గంటల పాటు సీతారామ ప్రాజెక్టు పనుల పరిశీలన



**హైదరాబాద్,జూన్ 13 (వార్తాప్రభ) :** ఆగస్టు 15 నాటికి ఎన్మార్ లింకు కెనాల్ ను పూర్తి చేసి లక్షా ఇరవై వేల ఎకరాలకు ఇందిరమ్మ రాజ్యంలోని ప్రజా ప్రభుత్వం గోదావరి నీళ్లను అందిస్తుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు తెలిపారు. గురువారం సాగునీటి పారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, రెవిన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తో కలిసి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం అమ్మగారి పల్లి వద్ద ఉన్న సీతారామ హెడ్ రెగ్యులేటరీ పనులను, అక్కడ ఉన్న వ్యూ పాయింట్ వద్ద ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్ను తిలకించారు. అక్కడి నుంచి సీతారామా లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ పంప్ హౌజ్- 1 వద్దకు చేరుకొని పంప్ హౌజ్ పనులను పరిశీలించిన అనంతరం పవర్ సప్లై ను ప్రారంభించారు. ఆ తర్వాత పంపు హౌజ్ -3 వద్దకు చేరుకొని ప్రాజెక్టు పురోగతిపై అధికారులతో సమీక్షించారు. పవర్ పాయింట్ ప్రజెం టేషన్ ద్వారా ఇప్పటివరకు జరిగిన ప్రాజెక్టు పనులు, కొనసాగుతున్న కెనాల్స్ పనులు, భూ సేకరణ, ప్రాజెక్టు పూర్తి కావడానికి కావలసిన నిధులు, ఎదురవుతున్న సమస్యలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఇరిగేషన్ ఇంజనీరింగ్ అధికారులు మంత్రులకు వివరించారు. అనంతరం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ కేవలం రూ. 2654 కోట్లతో పూర్తయ్యే రాజీవ్, ఇందిరా సాగర్ ప్రాజెక్టులను సీతారామ ప్రాజెక్టుగా రీ డిజైన్ చేసి 20 వేల కోట్ల రూపాయలకు పెంచి గత ప్రభుత్వం ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసిందని విమర్శించారు. దశాబ్ద పాలనలో సీతారామ ప్రాజెక్టుపై ఎనిమిది వేల కోట్ల రూపాయలను ఖర్చు పెట్టిన గత ప్రభుత్వం ఒక్క ఎకరానికి కూడా తాగునీరు ఇవ్వలేదన్నారు. ఇందిరమ్మ రాజ్యంలోని ప్రజా ప్రభుత్వ అధికారంలోకి రాగానే రాష్ట్రంలో ఉన్న పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయడానికి సచివాలయంలో ఉన్నత స్థాయి సమీక్షలు చేశామన్నారు. సీతారామ ప్రాజెక్టు పూర్తి చేయడానికి సమీక్షంచమన్నారు. సీతారామ ప్రాజెక్టు కు ఎన్ఎస్పిఎల్ కెనాల్ కు లింకు చేయడానికి 9 కిలోమీటర్లు ఉన్న ఎన్మార్ లింక్ కెనాల్ ను పూర్తి చేయడానికి 72 కోట్లు రూపాయలు మంజూరి చేశామన్నారు. ఎన్నికల కోడ్ ముందు ఈ పనులను సాగునీటి పారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి వైరాకు వచ్చి శంకుస్థాపన చేసిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. అదేవిధంగా పంప్స్ ట్రయల్ రన్ చేయడానికి కావలసిన పవర్ సప్లై కోసం నిధులు ఇచ్చామన్నారు. పంప్స్ ట్రయల్ రన్ ప్రాసెసింగ్ కొనసాగుతుందని చెప్పారు. ఎన్మార్ లింకు కెనాల్ ను రాజీవ్ కెనాల్ గా నామకరణం చేస్తున్నట్టు వెల్లడించారు. సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ పంప్ హౌజ్ 1, 2, 3 డిస్ట్రిబ్యూటరీ ప్యాకేజీ పనులు తొందరలోనే మొదలు పెడతామని వెల్లడించారు

**ఇరిగేషన్ సెక్టార్ ను నాశనం చేసిన కేసీఆర్: మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి..** ప్రణాళిక లేకుండా అనాలోచితంగా ఇరిగేషన్ సెక్టార్ను గత ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రం కోలుకోలేని విధంగా ఆర్థికంగా చాలా నష్టం చేసిందని సాగునీటి పారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి విమర్శించారు. కాలేశ్వరం ప్రాజెక్టుకు 90 4000 కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి కేవలం 93000 ఎకరాల కొత్త ఆయకట్టు మాత్రమే సాగులోకి తీసుకువచ్చిందని వివరించారు పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టుకు 27 వేల కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఒక ఎకరం కూడా కొత్త ఆయకట్టు తీసుకురాలేదన్నారు. సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుకు 9000 కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి ఒక ఎకరం కొత్త ఆయకట్టుకు నీరు ఇవ్వలేదన్నారు.

# రాష్ట్రంలో 'మహిళా శక్తి - క్యాంటీన్ సర్వీస్' ల ఏర్పాటు - సి.ఎస్ శాంతి కుమారి



**హైదరాబాద్,జూన్ 13 (వార్తాప్రభ) :** రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాలననుసరించి రాష్ట్రంలో 'మహిళా శక్తి – క్యాంటీన్ సర్వీస్ ' లను ఏర్పాటు చేయనున్నట్టు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి వెల్లడించారు. రాష్ట్రంలో క్యాంటీన్ సర్వీస్ ల ఏర్పాటుపై నేడు సచివాలయంలో ఏర్పాటుచేసిన సమీక్షా సమావేశానికి రెవిన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్, పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమీషనర్ అనిత రామచంద్రన్, ఆరోగ్య శాఖ కమీషనర్ కర్ణన్, దేవాదాయ, ధర్మాదాయ శాఖ కమీషనర్ హనుమంత రావు, టూరిజం శాఖ డైరెక్టర్ నిఖిల, టూరిజం కార్పొరేషన్ ఎండీ రమేష్ నాయుడు, తదితరులు హాజరయ్యారు. ఈ సందర్బంగా సి.ఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ రాష్ట్రంలో మహిళా సంఘాలను ఆర్థికంగా బలోపేతం చేయాలన్న ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు అన్ని ప్రధాన కార్యాలయాలు, కలెక్టరేట్లు, పర్యాటక ప్రాంతాలు, దేవాలయాలు, బస్ స్టాండ్ లు, పారిశ్రామిక ప్రాంతాలలో మహిళా సంఘాల నిర్వహణలో ప్రత్యేకంగా క్యాంటీన్ లను ఏర్పాటు చేయనున్నామని తెలిపారు. ఇప్పటికే, "అన్న" క్యాంటీన్ల పేరుతో కేరళలో, దీదీ కా రసోయ్ అనే పేరుతో బెంగాల్ లో నడుస్తున్న క్యాంటీన్ ల పనితీరుపై అధ్యయనం చేసినట్లు వివరించారు. రానున్న రెండేళ్లలో కనీసం 150 క్యాంటీన్లను ఏర్పాటు చేయాలనే లక్ష్యంగా పెట్టుకున్నామని వెల్లడించారు. ఈ క్యాంటీన్ ల నిర్వహణను గ్రామైక్య సంఘాలకు అప్పగించనున్నట్టు తెలిపారు. క్యాంటీన్ నిర్వహణపై ఈ సంఘాలకు ప్రత్యేక శిక్షణ కూడా ఇవ్వనున్నట్టు అన్నారు. ఈ క్యాంటీన్ ల పనితీరు, నిర్వహణ, వీటి ఏర్పాటుకు ఎంత విస్తీర్ణంలో స్థలం అవసరం, వీటి ఏర్పాటుకు రోడ్ మ్యాప్ తదితర అంశాలపై సవివరంగా ప్రణాళికను రూపొందించాల్సింగా గ్రామీణాభివృద్ధి, పంచాయితీ రాజ్ శాఖ కమీషనర్ ను సి.ఎస్ ఆదేశించారు.

# ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు 5 అంశాలపై తొలి రోజు సంతకాలు

- లబ్ధిదారులు, సాధారణ ప్రజల సమక్షంలో ఫైళ్లపై సంతకాలు
- 16,347 టీచర్ పోస్టుల భర్తీపై ముఖ్యమంత్రి తొలి సంతకం
- ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దుపై రెండో సంతకం, పెన్షన్లు రూ.4 వేలకు పెంపుపై మూడో సంతకం
- యువత నైపుణ్య గణన, అన్న క్యాంటీన్ల పునరుద్ధరణ ఫైళ్లపై సంతకాలు చేసిన సీఎం



**అమరావతి,జూన్ 13 (వార్తాప్రభ) :** ఏపీ ముఖ్యమంత్రిగా నిన్న ప్రమాణ స్వీకారం చేసిన నారా చంద్రబాబు నాయుడు ఈ రోజు అమరావతిలోని సచివాలయం మొదటి బ్లాక్ లో సాయంత్రం 4.41 గంటలకు బాధ్యతలు చేపట్టారు. వేదపండితులు పూజల నిర్వహించిన అనంతరం చంద్రబాబు నాయుడు బాధ్యతలు తీసుకున్నారు. ముఖ్యమంత్రి హోదాలో 5 ఏళ్ల తరువాత సచివాలయానికి వచ్చిన చంద్రబాబు నాయుడు కి రాజధాని రైతులు అత్యంత ఘనమైన స్వాగతం పలికారు. వేల మంది రోడ్ల మీదకు వచ్చి....రాహదారులు అన్నీ పూలమయం చేసి ముఖ్యమంత్రి పై అభిమానం చాటారు. అలాగే సచివాలయంలో సచివాలయ ఉద్యోగులు, అధికారులు సిఎంకు స్వాగతం పలికారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, డీజీపీ సహా మంత్రులు, ఆలిండియా సర్వీసెస్ అధికారులు ముఖ్యమంత్రిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

**మెగా డీఎస్సీపై తొలి సంతకం..** ముఖ్యమంత్రిగా బాధ్యతలు తీసుకున్న అనంతరం ముఖ్యమంత్రి ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చే ఫైళ్లపై సంతకాలు చేశారు. ప్రచారంలో ఇచ్చిన హామీ మేరకు మెగా డీఎస్సీపై ముఖ్యమంత్రి చంద్రబాబు తొలిసంతకం చేశారు. మొదటి హామీ అయిన మెగా డీఎస్సీపై తొలి సంతకం పెట్టిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు...నిరుద్యోగుల సమక్షంలోనే 16,347 టీచర్ పోస్టుల భర్తీ చేయనున్నట్లు తెలిపారు. ప్రజల భూములకు రక్షణ లేకుండా చేసే ల్యాండ్ టైటలింగ్ యాక్ట్ పై రద్దు చేస్తానన్న రెండో హామీపై రైతుల సమక్షంలోనే సంతకాలు చేశారు. సామాజిక పెన్షన్లు రూ.4 వేలకు పెంపు దస్త్రంపైనా లబ్ధిదారులు సమక్షంలో మూడో సంతకం చేశారు. అన్నక్యాంటీన్ల పునరుద్ధరణపై నాలుగో సంతకం, నైపుణ్య గణన దస్త్రంపై విద్యార్థుల సమక్షంలో ఐదో సంతకాన్ని చేశారు. అనంతరం ముఖ్యమంత్రి మాట్లాడుతూ....."గత ప్రభుత్వంలో ఉద్యోగాలు లేవని ఎన్నికల ప్రచార సమయంలో యువత పెద్ద తమ ఆవేదన నా దృష్టికి తీసుకువచ్చారు. డిఎస్సీ ద్వారా ఒక్క పోస్టు కూడా భర్తీ చేయలేదు..ఇతర ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఇవ్వలేదు. పరిశ్రమలు రాకపోవడంతో ప్రైవేట్ ఉద్యోగాలు కూడా లేవు. దేశంలోనే ఎక్కువగా మన రాష్ట్రంలో 24 శాతం నిరుద్యోగం రేటు ఉంది. దీంతో నిరుద్యోగుల ఆవేదనను అర్థం చేసుకుని ఉద్యోగాలు కల్పించాలని నేను, పవన్ కళ్యాణ్, బీజేపీ ఎన్నికల ప్రచారంలో ప్రకటించాం. తొలి సంతకం మెగా డీఎస్సీపైనే పెడతామని హామీ ఇచ్చాం. ఇచ్చిన హామీ మేరకే 16,347 ఉపాధ్యాయ ఉద్యోగాల భర్తీపై తొలి సంతకం చేశాను అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించారు.

**ల్యాండ్ టైటలింగ్ యాక్ట్ రద్దు పై రెండో సంతకం..** "గత ప్రభుత్వం ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ తీసుకొచ్చింది. దీనిలో అనేక సమస్యలు ఉన్నాయి. ప్రజల భూములకు రక్షణ లేకుండా చేసే ఈ చట్టంతో ప్రజలకు ఇబ్బందులు వస్తాయి. భూమిని కొందరు కొన్నారు...కొందరికి వారసత్వంగా వచ్చింది. కానీ ఆ పట్టాదారు పాసుపుస్తకాలపై జగన్ బొమ్మ వేసుకున్నారు... ఇది ఎంత వరకు న్యాయం? దానం చేసినట్లు జగనన్న భూహక్కు అని రాసుకున్నారు. చట్టాన్ని తెచ్చి ఆయన మనుషులను పెట్టుకుంటామన్నారు. సొంత మనుషులతో రికార్డుల మార్చడానికి ప్రయత్నించారు. రికార్డులు మార్చి సెటిల్ మెంట్లు కూడా చేసుకున్నారు. ఒకసారి రికార్డులు మార్చితే హైకోర్టుకు వెళ్లాలి...హైకోర్టుకు వెళితే ఏళు పడుతుంది. అందుకే దీన్ని రద్దు చేస్తున్నాం" అని ముఖ్యమంత్రి ప్రకటించారు.

**పెన్షన్ల పెంపుపై 3వ సంతకం..** "మొదటి సారి రూ.35లతో పెన్షన్లు ప్రారంభించింది ఎన్టీఆర్. సమైక్యరాష్ట్రంలో నేను దాన్ని రూ.75లకు పెంచాను. విభజన తర్వాత రూ.200 ఉన్న పెన్షన్లను రూ.1000లకు, తర్వాత రూ.2వేలకు పెంచాను. కానీ తర్వాత వచ్చిన ప్రభుత్వం విడతల వారీగా పెంచింది వెయ్యి రూపాయలు మాత్రమే. ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీ మేరకు పెన్షన్ రూ.4 వేలకు పెంచాం. పెంచిన పెన్షన్ పెన్షన్ తో పాటు ఏప్రిల్, మే, జూన్ నెలలకు నెలకు రూ. 1000 చొప్పున కలిపి ఇస్తానని చెప్పాను. పెంచిన వాటితో కలిపి జులైలో రూ.7 వేలు పెన్షన్ లబ్ధిదారులకు అందుతుంది. దివ్యాంగుల పెన్షన్ కూడా రూ.6 వేలకు

- 8లో

## సీఎం ముఖ్య కార్యదర్శిగా పదవీ బాధ్యతలు చేపట్టిన యం.రవిచంద్ర



**అమరావతి,జూన్ 13 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి ముఖ్య కార్యదర్శిగా యం.రవిచంద్ర గురువారం పదవీ బాధ్యతలు చేపట్టారు.ఈమేరకు రాష్ట్ర సచివాలయం మొదటి బ్లాకులో ఆయన సీఎం ముఖ్య కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టారు.ఈ సందర్భంగా వేదపండితులు ఆయనకు దివ్య ఆశిస్సులు అందించారు.అనంతరం పలువురు అధికారులు, సిబ్బంది రవిచంద్రకు పుచ్ఛ గుచ్ఛాలు అందించి శుభా కాంక్షలు తెలిపారు. తదుపరి ఆయన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ ను మర్యాద పూర్వకంగా కలిశారు. అంతకు ముందు టిఆర్అండ్బి ముఖ్య కార్యదర్శి ప్రద్యుమ్న,గుంటురు జిల్లా కలక్టర్ యం.వేణు గోపాల్ రెడ్డి,ఎస్పి తుషార్ గూడి, న్యాయశాఖ కార్యదర్శి సత్య ప్రభాకర్,ప్రోటోకాల్ డైరక్టర్ బాల సుబ్రహ్మణ్యం రెడ్డి,సచివాలయ వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది,ఉద్యోగ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.



## వార్తాప్రభ - పంచాంగం

**శుక్రవారము 14-6-2024**

1946 క్రోధి

శ్రీ క్రోధి నామ సంవత్సరం

ఉత్తరాయణం

జ్యేష్ఠ మాసం

శుక్ల పక్షము, గ్రీష్మ ఋతువు

**శుక్రవారము, జూన్ 14, 2024**

**రాహుకాలం** - 10:38 నుండి 12:17 వరకు

**యమగండం** - 15:34 నుండి 17:13 వరకు

**అమృత ఘడియలు** - 00:06, జూన్ 15 నుండి, 01:55, జూన్ 15 వరకు

**దుర్ముహూర్తం** - 08:09 నుండి 09:01 వరకు

**తిథి** - అష్టమి 00:04 వరకు

**నక్షత్రం** - ఉత్తర నిండా రాత్రి వరకు

## వార్తాప్రభ - రాశిఫలాలు




జ్యోతిష్యశాస్త్రం ప్రకారం, ఈరోజు అమల యోగం ప్రభావంతో మేషం, తులా, ధనస్సుతో సహా ఈ 5 రాశులకు మెరుగైన ఫలితాలు రానున్నాయి. ఈ నేపథ్యంలో మిగిలిన రాశుల వారికి ఎలాంటి ఫలితాలు రానున్నాయంటే...

**మేష రాశి ఫలితాలు..** ఈ రాశి వారు ఈరోజు స్నేహితులతో కలిసి సుదీర్ఘ యాత్రకు వెళ్లేందుకు ప్లాన్ చేసుకోవచ్చు. ఈరోజు మీ కోపాన్ని నియంత్రించుకోవాలి. లేకపోతే సీనియర్ అధికారితో వివాదం మీకు హాని కలిగిస్తుంది. మీ వైవాహిక జీవితంలో సామరస్యం ఉంటుంది.

**వృషభ రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారు ఈరోజు పనికి సంబంధించిన కొత్త పథకాలపై దృష్టి సారిస్తారు. ఇది మీకు చాలా ప్రయోజనాలను కల్పిస్తుంది. ప్రభుత్వ ఉద్యోగాలలో పనిచేసే వ్యక్తులు ఈరోజు అధిక పని కారణంగా అధికారుల కోపాన్ని ఎదుర్కోవాల్సి ఉంటుంది.

**మిధున రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారికి ఈరోజు ఆర్థిక పరంగా మంచి లాభాలు వచ్చే అవకాశం ఉంది. మీ తల్లిదండ్రుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి వైద్యుల సలహాలు పాటించాలి. ఈరోజు ఏదైనా కొత్త పనిని ప్రారంభించాలనుకుంటే, మీరు కష్టపడి పని చేసిన తర్వాత కూడా విజయం సాధించే అవకాశం ఉంది.

**కర్కాటక రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారికి ఈరోజు ఖర్చులు పెరిగే అవకాశం ఉంది. కాబట్టి మీ ఖర్చులను నియంత్రించుకోవాలి. ప్రత్యర్థుల విమర్శలను పట్టించుకోకుండా మీ పని చేసుకుంటూ పోతే భవిష్యత్తులో విజయం మీ పాదాలను ముద్దాడుతుంది. ఈరోజు ఉద్యోగుల హక్కులు పెరుగుతాయి.

**సింహ రాశి వారి ఫలితాలు ..** ఈ రాశి వారికి ఈరోజు తండ్రి నుంచి ఆశీస్సులు లభిస్తాయి. మీ ఆదాయం కూడా పెరుగుతుంది. సోదరుని సహాయంతో పెండింగ్‌లో ఉన్న పనులు పూర్తి అవుతాయి. ఆకస్మిక ధనలాభానికి బలమైన అవకాశాలు ఉన్నాయి.

**కన్య రాశి వారి ఫలితాలు..**ఈ రాశి వారిలో విద్యార్థులు తమ భవిష్యత్తును బలోపేతం చేసుకోవడానికి సరైన నైపుణ్యాలను ఎంచుకుంటారు. ఇది వారి భవిష్యత్తుకు మంచి ఫలితాలను తెస్తుంది. కుటుంబ పరిస్థితులు అనుకూలంగా ఉంటాయి.

**తులా రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారిలో ఉద్యోగులకు కార్యాలయంలో శుభ ఫలితాలొస్తాయి. ఈరోజు మీ ప్రేమ జీవితంలో, మీకు సంతోషాన్ని కలిగించే బహుమతిని పొందే అవకాశం ఉంది. మరోవైపు విద్యార్థులు తమ సమస్యలకు సరైన పరిష్కారాలు లభించక అశాంతికి గురవుతారు.

**వృశ్చిక రాశి ఫలితాలు..**ఈ రాశి వారికి ఈరోజు ప్రేమ జీవితంలో సంతోషంగా ఉంటుంది. ఈరోజు కుటుంబ సభ్యులందరూ కొన్ని శుభకార్యాల కోసం ప్రత్యేక సన్నాహాల్లో పాల్గొనొచ్చు. ఇందులో అధిక ఖర్చులు కూడా ఉంటాయి.

**ధనస్సు రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారు ఈరోజు భవిష్యత్తును బలోపేతం చేసేందుకు చేసే ప్రయత్నాల్లో సఫలమవుతారు. కొత్త పరిచయాలు మీ అదృష్టాన్ని పెంచుతాయి. మీ రోజువారీ పనులలో జాప్యం చేయొద్దు. ప్రభుత్వ పనులు కూడా ఈరోజు వేగవంతమవుతాయి.

**మకర రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారికి ఈరోజు వైవాహిక జీవితంలో సంతోషంగా ఉంటుంది. మీ మీ ధైర్యసాహసాలు పెరగడం వల్ల శత్రువుల మనోబలం దెబ్బతింటుంది. మీ ఇంటికి అతిధుల ఆకస్మిక రాక వల్ల మనస్సులో ఆనందంగా ఉంటుంది.

**కుంభ రాశి వారి ఫలితాలు..**ఈ రాశి వారికి ఈరోజు కుటుంబ జీవితంలో కొంత గందరగోళంగా ఉంటుంది. ఉద్యోగులకు కార్యాలయంలో సమస్యలు ఎదురవుతాయి. ఈరోజు భూమి, వాహనాలు కొనుగోలు చేసే అవకాశం ఉంది. ఈరోజు ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీలు జరిగే అవకాశం ఉంది.

**మీన రాశి వారి ఫలితాలు..**ఈ రాశి వారు ఈరోజు పిల్లలకు సంబంధించిన సమస్యలను పరిష్కరించడంలో విజయం సాధిస్తారు. విద్యార్థులు పోటీ పరీక్షల్లో విజయం సాధిస్తారు. ఈరోజు మీరు భూమి, భవనానికి సంబంధించిన విషయాలలో కొంత ఉపశమనం పొందొచ్చు.

# అందుబాటులో అత్యాధునిక సంతానోత్పత్తి చికిత్స

● తిరుపతి, రాజమండ్రిలో రెండు ఫెర్టీ 9 ఫెర్టిలిటీ సెంటర్లు ● లోగో విడుదల చేసిన ఫెర్టిలిటీ సెంటర్ మెడికల్ డైరెక్టర్ డాక్టర్ జ్యోతి






**హైదరాబాద్, జూన్ 13 (వార్తాప్రభ) :** ఆంధ్ర ప్రదేశ్ లోని తిరుపతి, రాజమండ్రిలో రెండు ఫెర్టీ 9 ఫెర్టిలిటీ సెంటర్లు ఏర్పాటు కానున్నాయి. ఇందుకు 'సంబంధించిన లోగోలను గురువారం 'సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విడుదల చేశారు. ఫెర్టీ 9 ఫెర్టిలిటీ సెంటర్ మెడికల్ డైరెక్టర్ డాక్టర్ జ్యోతి విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ "తిరుపతి,రాజమండ్రి లో మా మద్దతును కోరుతున్న ప్రతి జంటకు వ్యక్తిగతీకరించిన, సమర్థవంతమైన చికిత్స ప్రణాళికలను అందించడానికి మా బృందం థ్రిల్‌గా ఉంది. ఈ కొత్త కేంద్రాలు భద్రత, పారదర్శకత, కారుణ్య సంరక్షణకు ప్రాధాన్యతనిస్తూ, సహాయక సంతానోత్పత్తి చికిత్సలలో అత్యుత్తమ-తరగతి ఫలితాలను సాధించడంలో మా కొనసాగుతున్న నిబద్ధతకు పొడిగింపు అన్నారు. "తిరుపతి, రాజమండ్రిలో మా కొత్త కేంద్రాలను ప్రారంభించడం ద్వారా, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ మార్కెట్‌లలో మేము అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఐ వి ఎఫ్ చైన్‌గా ఉన్నందుకు చాలా గర్వపడుతున్నానని ఫెర్టీ 9 ఫెర్టిలిటీ సెంటర్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, సి ఈ ఓ వినేష్ గాధియా అన్నారు. ఫెర్టీ 9 వారసత్వం, నిబద్ధత గురించి మరింత మాట్లాడుతూ "ఈ విస్తరణ మరిన్ని కుటుంబాలకు అత్యాధునిక సంతానోత్పత్తి చికిత్సలు, కారుణ్య సంరక్షణను అందించడం మా మిషన్‌లో ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుంది. ఇప్పటి వరకు 12,000 విజయవంతమైన గర్భాలతో, మా బృందం మా శ్రేష్ఠత వారసత్వాన్ని కొనసాగించడానికి, మరింత మంది జంటలు వారి తల్లిదండ్రుల కలలను సాధించడంలో సహాయపడటానికి అంకితం చేయబడిందన్నారు." రాజమండ్రిలోని ఫెర్టి9 ఫెర్టిలిటీ సెంటర్, ఫెర్టిలిటీ కన్సల్టెంట్ డాక్టర్ సౌమ్య వరుడు మాట్లాడుతూ, "రాజమండ్రి ఫెర్టి9 ఫెర్టిలిటీ సెంటర్‌లో, ఈ ప్రాంతంలో సంతానోత్పత్తి సంరక్షణను మార్చే అధునాతన సాంకేతికతను మేము కలిగి ఉన్నాము. ప్రతి చికిత్సా ప్రణాళిక మా రోగుల ప్రత్యేక అవసరాలకు ప్రత్యేకంగా రూపొందించబడిందని నిర్ధారించడానికి మేము ప్రయత్నిస్తాము, వారికి పరిష్కారాలను మాత్రమే కాకుండా, తల్లిదండ్రులుగా మారడానికి వారి ప్రయాణంలో ఆశ మరియు అవగాహనను కూడా అందిస్తాము. రాజమండ్రిలోని ఫెర్టి9 ఫెర్టిలిటీ సెంటర్, ఫెర్టిలిటీ కన్సల్టెంట్ డాక్టర్ అశ్విని వుయ్యూరి మాట్లాడుతూ "అభివృద్ధి చెందుతున్న నగరమైన రాజమండ్రి నివాసితులకు నిపుణుల సంతానోత్పత్తి సంరక్షణను అందించడానికి మేము సంతోషిస్తున్నామన్నారు. ఇది కుటుంబాన్ని ప్రారంభించాలనుకునే జంటల జీవితాలపై గణనీయమైన ప్రభావాన్ని చూపుతుందని, అచంచలమైన అంకితభావం, ఇటీవలి శాస్త్రీయ పురోగతితో మా రోగులకు మార్గనిర్దేశం చేయడం, మద్దతు ఇవ్వడం గౌరవంగా ఉంటుందన్నారు. తిరుపతిలోని ఫెర్టి9 ఫెర్టిలిటీ సెంటర్‌లోని ఫెర్టిలిటీ కన్సల్టెంట్ డాక్టర్ సునీత సాధు మాట్లాడుతూ "మా పేషెంట్లు తల్లిదండ్రులు కావాలనే వారి కలను నెరవేర్చుకోవడానికి ఈ పరివర్తన ప్రయాణంలో భాగమైనందుకు నేను థ్రిల్‌గా ఉన్నాను. తిరుపతికి చెందిన ఫెర్టీ 9 ఫెర్టిలిటీ సెంటర్ ఫెర్టిలిటీ ట్రీట్‌మెంట్ల భవిష్యత్తును సూచిస్తుంది, ఇది ఆవిష్కరణ మరియు రోగి-కేంద్రీకృత సంరక్షణకు ప్రాధాన్యతనిస్తుంది. బృందం ఖచ్చితమైన రోగ నిర్ధారణపై దృష్టి పెడుతుంది. ప్రతి రోగి వారి నిర్దిష్ట అవసరాలకు అనుగుణంగా చికిత్స ప్రణాళికను పొందేలా చూస్తుంది. తిరుపతిలోని ఫెర్టి 9 ఫెర్టిలిటీ సెంటర్ ఫెర్టిలిటీ కన్సల్టెంట్ డాక్టర్ దీప్తి దామోదర మాట్లాడుతూ, "తిరుపతిలోని ఫెర్టి9 ఫెర్టిలిటీ సెంటర్‌లో సాంకేతికత, రోగి అనుభవం రెండింటిలోనూ శ్రేష్ఠతకు ప్రాధాన్యత ఇస్తున్నామని, ప్రతి రోగి ప్రయాణం, వారికి తగిన మద్దతు, సంరక్షణతో అందేలా చూడడమే మా లక్ష్యమన్నారు. ఫెర్టీ9 ఫెర్టిలిటీ సెంటర్, భారతదేశంలో మూడవ అతిపెద్దది, దక్షిణ భారతదేశంలోని ప్రముఖ ఐ వి ఎఫ్ చైన్‌లలో ఒకటి, తిరుపతి, రాజమండ్రిలలో రెండు కొత్త అత్యాధునిక సంతానోత్పత్తి క్లినిక్‌లను ప్రారంభించనుంది . ఫెర్టీ 9 వారి ఏడు సంతానోత్పత్తి కేంద్రాల ద్వారా ఒక దశాబ్దానికి పైగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో సంతానం లేని జంటలకు విశ్వసనీయ భాగస్వామిగా సేవలందిస్తోంది. ఈ రెండు కొత్త యూనిట్ల ప్రారంభంతో నైపుణ్యం మరియు అధునాతన పునరుత్పత్తి సాంకేతికతలు మరింత మందికి అందుబాటులోకి వస్తాయి. కొత్తగా ప్రారంభించబడిన తిరుపతి, రాజమండ్రి కేంద్రాలు వారి సంబంధిత నగరాల్లో ఐ యు ఐ , ఐ వి ఎఫ్ , ఐ సి ఎస్ ఐ , బ్లాస్టోసిస్ట్ కల్చర్, ఫై ఐ సి ఎస్ ఐ ఫెర్టిలిటీ ప్రిజర్వేషన్ వంటి మగ, ఆడ వంధ్యత్వానికి ప్రత్యేక చికిత్సలతో సహా సమగ్ర సంతానోత్పత్తి పరిష్కారాలను అందిస్తాయి. రెండు క్లినిక్‌లు అత్యాధునిక సాంకేతికత కలిగి ఉంటాయి. ఇవి సంతానోత్పత్తి చికిత్సల ఖచ్చితత్వం, విజయవంతమైన రేట్లను మెరుగుపరుస్తాయి. వీటిలో గుర్తించదగినది ఆర్ ఐ విట్‌నెస్, ఒక అధునాతన రేడియో ఫ్రీక్వెన్సీ ఐడెంటిఫికేషన్ వ్యవస్థ, ఇది రోగి గుర్తింపులను వారి సంబంధిత గేమేట్‌లకు సురక్షితంగా లింక్ చేస్తుంది. ఐ వి ఎఫ్ చక్రంలో అసమతుల్యతలను వాస్తవంగా తొలగిస్తుంది. ఫెర్టీ9 కొత్త కేంద్రాలలో ప్రత్యేకమైన జన్యు స్క్రీనింగ్ టెక్నిక్‌ను కూడా పరిచయం చేసింది, ఇది క్రోమోజోమ్ అసాధారణతల కోసం పిండాలను పరిశీలిస్తుంది. తిరుపతి, రాజమండ్రిలో ఈ మొదటి-రకం సాంకేతికత అందుబాటులోకి రావడంతో, ఐ వి ఎఫ్ విధానం మరింత ఖచ్చితమైన ఫలితాలను నిర్ధారిస్తుంది. తద్వారా ఆరోగ్యకరమైన శిశువులతో విజయవంతమైన గర్భధారణ అవకాశాలను పెంచుతుంది. ఇంకా, కె -సిస్టమ్ ఇంక్యుబేటర్‌లు పిండం అభివృద్ధికి అనువైన వాతావరణాన్ని అందిస్తాయి. అయితే XILTRIX అలారం సిస్టమ్ క్లిష్టమైన ల్యాబ్ పారామితులను నిశితంగా పర్యవేక్షిస్తుంది, నియంత్రిస్తుంది, అన్ని సిస్టమ్‌లు సజావుగా నడుస్తాయని నిర్ధారిస్తుంది. వారి సంతానోత్పత్తి ప్రయాణంలో దంపతుల మానసిక క్షేమానికి తోడ్పడేందుకు అనుభవజ్ఞులైన కౌన్సెలర్ల బృందం కూడా అందుబాటులో ఉంటుంది.

## స్కూలో బస్ లను తనిఖీ చేస్తున్న ఎంవిఐ శ్రీనివాస్





**శంఖవరం,జూన్ 13 (వార్తాప్రభ) :** కత్తిపూడి రవాణా యూనిట్ కార్యాలయం పరిధిలో గల స్కూల్ బస్సును క్షణంగా పరిశీలించి ఫిట్ నెస్ లు మంజూరు చేస్తున్నట్లు మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ బి.శ్రీనివాసరరావు తెలిపారు.తమ పరిధిలో మొత్తం 190 బస్సులు ఉన్నాయని, ఇప్పటి వరకు 150 వెహికల్స్ సామర్థ్య పరీక్షలు చేయగా మిగిలిన బస్సులు రిపేర్ లో ఉన్నాయని వాటిని సామర్థ్య పరీక్ష చేసి అనంతరం ఫిట్ నెస్ మంజూరు చేయడం జరుగుతుందన్నారు.ఈ సందర్భంగా స్కూల్ బస్సులు ప్రమాదాల నివారణకు చర్యల్లో భాగంగా వాహనదారులకు , డ్రైవర్లకు శంఖవరం యూనిట్ కార్యాలయం మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ బి. శ్రీనివాస్ అవగాహన కల్పించినట్లు తెలిపారు.

## పశ్చిమ నియోజకవర్గంలో ప్రజాసమస్యలను అత్యవసరంగా పరిష్కరించాలి - గల్లా మాధవి



**గుంటూరు,జూన్ 13 (వార్తాప్రభ) :** గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో గత 5ఏళ్ళ నుండి ప్రజలు అనేక సమస్యలను ఎదుర్కుంటున్నారని, వీటిని అత్యవసరంగా గుర్తించి, పరిష్కార దిశగా మునిసిపల్ అధికారులు కృషి చేయాలని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గల్లా మాధవి సూచించారు. గురువారం తనను మర్యాదపూర్వకంగా కలిసేందుకు వచ్చిన మునిసిపల్ అధికారాలతో మాధవి సమావేశమయ్యారు. నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారంలో తన దృష్టికి వచ్చిన పలు ప్రజాసమస్యల గురించి అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. అత్యవసరంగా పరిష్కరించాలని సూచించారు. అదేవిధముగా గుంటూరు A.T అగ్రహారంలో 14వ లైన్ లో కలుషితనీరు సరఫరా అవుతుందని తనను ఈ రోజు కలిసిన ప్రజలు,తన దృష్టికి తీసుకొనివచ్చారన్నారు. గతంలో మున్సిపల్ మంచి నీటి లైన్లలో కలుషిత డ్రైనేజి కలిసి అనేక మంది ప్రజలు తీవ్ర అనారోగ్యాలకు గురయ్యారని,దురదృష్టవశాత్తు కొంతమంది మరణించారని మాధవి గుర్తు చేసారు. ఇప్పుడు అలాంటి నిర్లక్ష్యాలు జరగటానికి వీలులేదని, వెంటనే దీనిని పరిష్కరించాలని అధికారులకు సూచించారు.

## సేవా కార్యక్రమాలు నిర్వహించాలి



**కాకినాడ,జూన్ 13 (వార్తాప్రభ) :** ఆర్భాటాలకు పోకుండా పుట్టినరోజు వేడుకలలో సేవా కార్యక్రమాలు నిర్వహించాలని నారా లోకేష్ యువజన ఫౌండేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మండపాక సుబ్బు సూచించారు. ఫౌండేషన్ పిఠాపురం అధ్యక్షులు మాదేపల్లి నాగేశ్వరరావు జన్మదిన వేడుకలు ఫౌండేషన్ రాష్ట్ర అధ్యక్షులు మండపాక సుబ్బు రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ చెరుకూరి సాయిరాం వర్మ మహిళా ప్రధాన కార్యదర్శి పులి పద్మ కుమారి ఆధ్వర్యంలో నిర్వహించారు. కేక్ కట్ చేసి పేదలకు లడ్డూలు పంపిణీ అనంతరం ఫౌండేషన్ ఏర్పర్చిన అన్న ఎన్టీఆర్ జనార్దన్ క్యారేజ్ 744వ రోజు మాదేపల్లి నాగేశ్వరరావు పేదలకు భోజనవసతి కల్పించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని పుట్టినరోజులు ఆర్భాటాలు పోకుండా ప్రతి పేదవారికి సహాయ పడాలని అన్నారు. అదేవిధంగా మాదేపల్లి నాగేశ్వరరావు తెలుగుదేశం పార్టీకి ఫౌండేషన్ కండగా ఉంటూ పిఠాపురం నియోజకవర్గంలో ఎన్నో సేవా కార్యక్రమాలతో పేదలకు అండగా ఉంటున్నారని కొనియాడారు. పిఠాపురం నియోజకవర్గం ఎమ్మెల్యే పవన్ కళ్యాణ్ ఎంపీ ఉదయ శ్రీనివాస్ టిడిపి ఇన్చార్జ్ వర్మ అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కడప జగదీష్ కర్రి వీరబాబు మండపాక నాగబాబు కళ్యాణ్ పోలిశెట్టి శ్రీను, ఆర్టీఐ జేఏసీ స్టేట్ ప్రెసిడెంట్ పప్పు దుర్గారమేష్, రాష్ట్ర నాయిబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు సుందరపల్లి గోపాలకృష్ణ,గొల్లప్రోలు టీడీపీ నాయకులు పర్వత సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయానికి తెలుగు అకాడమీ పుస్తకాల బహుకరణ




**విజయవాడ,జూన్ 13 (వార్తాప్రభ) :** బందర్ రోడ్, గవర్నర్ పేట, విజయవాడ నందు గల ఠాగూర్ స్మారక గ్రంథాలయంకు తెలుగు అకాడమి ఆంధ్రప్రదేశ్ వారిచే ప్రచురించబడిన విలువైన రెండు పుస్తకాలను డైట్ కాలేజ్ రిటైర్డ్ ప్రిన్సిపాల్ ఎం.వి.జి.ఆంజనేయులు బహుకరించారు. ఆయన మాట్లాడుతూ ఠాగూర్ గ్రంథాలయంలో టీచర్ రిక్రూట్మెంట్ కోసం ప్రిపేర్ అవుతున్న విద్యార్దులకు ఉపయోగకరంగా ఉండాలనే ఉద్దేశ్యంతో తెలుగులో పుస్తకాలకు సంపాదకుడిగా పని చేసిన తాను ఈ పుస్తకాలను విద్యార్థుల ఉపయోగార్థం బహుకస్తున్నాను అన్నారు. ఈ సందర్భంగా డి.యస్.సి. సెకండరీ గ్రేడ్ టీచర్ కోసం తెలుగు , అలాగే స్కూల్ అసిస్టెంట్ తెలుగు అనే రెండు పుస్తకాలను బహుకరించారు.గ్రంథాలయ అధికారిణి కే.రమాదేవి స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ పుస్తకాలను ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతున్నాను అన్నారు. విద్యార్దులకు అందుబాటులో ఉంచుతామని అన్నారు.ఈ కార్యక్రమంలో విద్యార్దులు, గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## సాకలి నరసింహులు అంత్యక్రియల్లో బీసీ ఐక్యవేదిక నేత భేరీ



**పరిగి,జూన్ 13 (వార్తాప్రభ) :** వికారాబాద్ జిల్లా, పరిగి నియోజకవర్గ, పూడూరు మండల, మిట్ట కంకల్ గ్రామ మెంబర్ సాకలి యాదయ్య, సిహెచ్ శేఖర్ ల తండ్రి సాకలి నరసింహులు ధివంగతులు అయ్యారు.వారి అంత్య క్రియల లో జాతీయ బీసీ సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు, గ్రామ మాజీ ఉప సర్పంచ్ బేరి రామచందర్ యాదవ్, మాజీ సర్పంచ్ మొగ్రి శ్యాం కుమార్ మరియు గ్రామ వార్డు మెంబర్లు గ్రామ పెద్దలు యోజన నాయకులు పాల్గొని శ్రద్ధాంజలి తెలిపారు.ఈ సందర్భంగా భేరి రామచంద్ర యాదవ్ మాట్లాడుతూ వారి కుటుంబ సభ్యులకు మనోధర్యాన్ని ప్రసాదించాలని భగవంతుని వేడుకున్నారు.

## భారీ ఈదురు గాలుల బీభత్సం





**విస్సన్నపేట, జూన్ 13 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలో భారీ ఎత్తున ఈదురు గాలుల వర్షంతో ప్రజలు భయభ్రాంతులకు గురయ్యారు. తూర్పు నుండి పడమరకు భారీ ఈదురు గాలులు రావడంతో టేకు అరటి మామిడి వంటి చెట్లు పలు ప్రాంతాలలో నేలకూలాయి.

## మైలవరం వర్తక సంఘం ఆధ్వర్యంలో అన్నదాన





**మైలవరం,జూన్ 13 (వార్తాప్రభ) :** వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు స్థానిక లకిరెడ్డి హనిమి రెడ్డి కాంప్లెక్స్ వద్ద ఏర్పాటుచేసిన మజ్జిగ పంపిణీ ముగింపు సందర్భం గా గురువారం స్థానిక తేజశ్విని హాస్పిటల్, లకిరెడ్డి హనిమిరెడ్డి వర్తక సంఘం ఆధ్వర్యంలో గురు వారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భం గా తేజశ్విని హాస్పిటల్ డాక్టర్ సతీష్ బాబు ను వర్తక సంఘం వారు ఘనంగా సన్మానించారు.అనంతరం డాక్టర్ సతీష్ బాబు మాట్లాడుతూ వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు మజ్జిగ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమ న్నారు.ప్రతి ఒక్కరూ ఆపదలో ఉన్నవారి కి సహాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వర్తక సంఘం సభ్యు లు ఐ నీడ్స్ పుల్లారెడ్డి,ఎ.చంద్రశేఖర్, శివరామిరెడ్డి, కె.శివ, మనోహర్, మురళీకృష్ణ, బి.శివకుమార్ రెడ్డి, బి. శ్రీనివాస్ రెడ్డి, భవ్య,సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

## స్కూల్ బస్ లకు ఫిట్ నెస్ తప్పనిసరి



**పెద్దాపురం,జూన్ 13 (వార్తాప్రభ) :** స్కూల్ బస్ లకు ఫిట్ నెస్ తప్పనిసరిగా ఉండాలని పెద్దాపురం రవాణా యూనిట్ అధికారి ఎన్.దుర్గా విఠల్ అన్నారు. పెద్దాపురం పరిధిలో 152స్కూల్ బస్సులు ఉండగా ఇప్ప టికి 125 బస్సులకు సామర్థ్య పరీక్షలు చేసి వాటికి పర్మిషన్ ఇవ్వడం జరిగిందని, మిగిలిన వాహనాలును పరీక్షించిన తర్వాతే అనుమతి ఇస్తామని తెలిపారు. ఈసందర్భంగా స్కూల్ బస్ వాహన దారులకు, డ్రైవర్లకు ప్రమాదాలు పై అవగాహన కల్పించామని మోటర్ వెహిక ల్ ఇన్స్పెక్టర్ ఎన్. దుర్గా విఠల్ అన్నారు.

# ఎమ్మెల్యే గడ్డం వివేక్ కి గొర్రెల కాపరుల సమస్యలపై వినతి పత్రం



హైదరాబాద్, జూన్ 13, ( వార్త ప్రభ ప్రతినిధి): తెలంగాణ రాష్ట్ర గొర్రెల మేకల పెంపకం వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొమ్ము అశోక్ యాదవ్ ఆధ్వర్యంలో చెన్నూర్ నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి ని మర్యాదపూర్వకంగా కలిసి రెండు విడతలు లో గొర్రె కాపరులు డీడీలు కట్టిన సమస్యలపై వినతి పత్రం అందజేయడం జరిగింది. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి గొర్రె కాపల సమస్య వీలైనంత త్వరగా పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణా రాష్ట్ర గొర్రెల మేకల పెంపకం వృత్తి దారుల సంఘం భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు గజ్జి రమేష్ యాదవ్, వనపర్తి జిల్లా అధ్యక్షులు మధు యాదవ్, భూపాలపల్లి నియోజకవర్గం అధ్యక్షులు మదం కొమురయ్య యాదవ్ మరియు భాషవేనా రాజేందర్ యాదవ్, అప్పం విష్ణు యాదవ్, రమేష్ యాదవ్ మరియు సంఘ నాయకులు పాలుగోన్నారు.

# అమోర్ ఆసుపత్రి లో వైద్యం పేరిట దోపిడి

## 16 లక్షలు వసూలు చేశారంటూ బాధితులు ధర్నా



కూకట్ వల్లి, జూన్ 13 (వార్తాప్రభ):అమోర్ ఆసుపత్రి లో వైద్యం పేరిట డబ్బులు వసూలు చేస్తున్నారంటూ బాధితులు ధర్నా చేపట్టారు. గత రెండు నెలల క్రితం యాక్సిడెంట్ తో ప్రవళిక(29) అనే మహిళ ఆసుపత్రిలో చేరిందని దాని చికిత్స నిమిత్తం 3 లక్షల 50 వేల ప్యాకేజీ తో నయమవుతుందని వైద్యులు చెప్పి ఆసుపత్రిలో జాయిన్ చేసుకున్నారని అన్నారు. గత రెండు నెలల నుండి వైద్యం పేరిట 16 లక్షల వరకు వసూలు చేశారని బాధిత కుటుంబ సభ్యులు ఆరోపించారు. నిన్న ఉదయం నుండి చికిత్సకు సహకరించడం లేదని బంధువులకు సమాచారం అందించి రాత్రి చనిపోయిందని కుటుంబ సభ్యులకు వైద్యులు తెలపడంతో ఆసుపత్రికి చేరుకున్న కుటుంబ సభ్యులు ధర్నా చేపట్టారు. నయమవుతుందని చెప్పి ఇప్పుడు చనిపోయిందని తెలపడం పైన ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. షూటింగ్లకు ఆసుపత్రులను ఇవ్వడం తప్ప ప్రజల ప్రాణాలను కాపాడే ఉద్దేశం వీరికి లేదని వెల్లడించారు. ఇప్పటికైనా సంబంధిత వైద్య అధికారులు వెంటనే స్పందించి ఈ ఆసుపత్రి పైన చర్యలు తీసుకొని బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

**IN THE COURT OF**
**II ADDL. SENIOR CIVIL JUDGE**
**(SENIOR DIVISION)**
**AT VIJAYAWADA**
**I.A. No. 101/2024**
**In**
**I.P. No. 5/2024**

Between :-
Mudraboina Rama Koteswara Rao ... Petitioner
And
Dapilli Narendra Reddy And 8 Others ... Respondents

To,
1). Sudhabathula Santhosh Kumar, S/o. Venkateswara Rao, Hindu, Aged About 33 Years, R/o. Karakatta South, Bhavanipuram,Vijayawada. ... (R-3)
2).Pidugu Raju, S/o. Satyanarayana, Hindu, Aged About 40 Years, R/o. Akula Vari Street, One Town, Vijayawada-1. ... (R-4)
3). Yenreddy Rama Krishna, S/o. Ramu, Hindu, Aged About 35 Years, R/o. Karakatta South, Bhavanipuram, Vijayawada ... (R-5)
4). Santimireddy Narasimha Reddy, S/o. Malakondaiah,Hindu, Aged About 35 Years, R/o. Atkuru, Krishna District - 521229. ... (R-6)

పై నెంబరు దావాలో రెస్పాండెంట్లు 3, 4, 5 And 6 వారి యొక్క హాజరు నిమిత్తము శ్రీ కోర్టు వారు ఎన్నిసార్లు నోటీసులు పంపిననూ తీసుకొనక కాలయాపన చేయుచున్నందున యీ పేపర్ ప్రకటన ద్వారా మీరు ది. 05-07-2024 ఉదయం 10-30 గంటలకు పై కోర్టు వారి ఏదుట స్వయముగా గాని, న్యాయవాది గారి ద్వారా గానీ హాజరై ఆక్షేపణలు ఉన్న యెడల తెలుపుకొనవలెను. లేని యెడల పై పిటీషన్ మీ పరోక్షమున తీర్మానింప బడునని తెలియజేయడమైనది.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారము)

ఇట్లు
**KOONALA MANI KUMAR,**
B.Com., LL.B
ADVOCATE
# 1-3/23-11/1, 1st Floor, Chandolluvari Street, Cement Road, Vidhyadharapuram, Vijayawada-12.
Cell : 9391340034
8-6-2024

**IN THE COURT OF**
**II ADDL. SENIOR CIVIL JUDGE**
**(SENIOR DIVISION)**
**AT VIJAYAWADA**
**I.P. No. 5/2024**

Between :-
Mudraboina Rama Koteswara Rao ... Petitioner
And
Dapilli Narendra Reddy And 8 Others ... Respondents

To,
1). Sudhabathula Santhosh Kumar, S/o. Venkateswara Rao, Hindu, Aged About 33 Years, R/o. Karakatta South, Bhavanipuram,Vijayawada. ... (R-3)
2).Pidugu Raju, S/o. Satyanarayana, Hindu, Aged About 40 Years, R/o. Akula Vari Street, One Town, Vijayawada-1. ... (R-4)
3). Yenreddy Rama Krishna, S/o. Ramu, Hindu, Aged About 35 Years, R/o. Karakatta South, Bhavanipuram, Vijayawada ... (R-5)
4). Santimireddy Narasimha Reddy, S/o. Malakondaiah,Hindu, Aged About 35 Years, R/o. Atkuru, Krishna District - 521229. ... (R-6)

పై నెంబరు దావాలో రెస్పాండెంట్లు 3, 4, 5 And 6 వారి యొక్క హాజరు నిమిత్తము శ్రీ కోర్టు వారు ఎన్నిసార్లు నోటీసులు పంపిననూ తీసుకొనక కాలయాపన చేయుచున్నందున యీ పేపర్ ప్రకటన ద్వారా మీరు ది. 05-07-2024 ఉదయం 10-30 గంటలకు పై కోర్టు వారి ఏదుట స్వయముగా గానీ, న్యాయవాది గారి ద్వారా గానీ హాజరై ఆక్షేపణలు ఉన్న యెడల తెలుపుకోవలెను. లేని యెడల పై పిటీషన్ మీ పరోక్షముగా తీర్మానింప బడునని తెలియ జేయడమైనది.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారము)

ఇట్లు
**KOONALA MANI KUMAR,**
B.Com., LL.B
ADVOCATE
# 1-3/23-11/1, 1st Floor, Chandolluvari Street, Cement Road, Vidhyadharapuram, Vijayawada-12.
Cell : 9391340034
8-6-2024

# డాక్టర్ రామ్మూర్తి హాస్పిటల్ పై దాడి దుర్మార్గం



హైదరాబాద్ ,జూన్ 13, ( వార్త ప్రభ ప్రతినిధి):సూర్యాపేట జిల్లా కేంద్రంలోని డాక్టర్ రామ్మూర్తి యాదవ్ హాస్పిటల్ పై నిబంధనలకి విరుద్దంగా మున్సిపల్ అధికారులు దాడి చేయడం దుర్మార్గకరమైన చర్య అని యాదవ విద్యావంతుల వేదిక రాష్ట్ర కమిటీ ఖండించింది. ఈ మేరకు వేదిక రాష్ట్ర అధ్యక్షులు చలకాని వెంకట్ యాదవ్ ఒక ప్రకటన విడుదల చేశారు. పదిహేను ఏండ్ల క్రితమే డాక్టర్ రామ్మూర్తి యాదవ్ హాస్పిటల్ నిర్మాణానికి మున్సిపాలిటీ అనుమతులు తీసుకుని నిర్మించారు.



తదనుగుణంగా ప్రతి సంవత్సరం ఒక లక్ష రూపాయల వరకు మున్సిపల్ టాక్స్ చెల్లిస్తూనే ఉన్నారు. గత పదిహేనేళ్ల నుంచి ఇప్పటి వరకు ఒక్క నోటీసు కూడా ఇవ్వకుండా రాత్రికి రాత్రి హఠాత్తుగా వచ్చి హాస్పిటల్ పై జేసీబీతో దాడి చేసి ర్యాంప్ మెట్లు ధ్వంసం చేయడం హేయనీయం అని పేర్కొన్నారు. హాస్పిటల్ లో ఉన్న ఇన్ పేషేంట్లు భయభ్రాంతులకు గురయ్యే విధంగా ఇలా అర్ధరాత్రి హాస్పిటల్ పై దాడి చేయాల్సిన అవసరం ఏమొచ్చిందని వెంకట్ యాదవ్ ప్రశ్నించారు. హాస్పిటల్ లో పేషేంట్లు ఉంటారన్న ఇంగిత జ్ఞానం కూడా మున్సిపల్ అధికారులు పాటించకపోవడం దుర్మార్గమని తెలిపారు. సమాజంలోని కొంతమంది పెత్తందారి వర్గానికి చెందినవారు యాదవుల ఆర్థికాభివృద్ధిని, రాజకీయాభివృద్ధిని చూసి ఓర్వలేకనే ఇలాంటి దాడులకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. యాదవ ఇంటలెక్చువల్స్ మీద, వైద్య సహాయం చేసి రోగులకు ప్రాణం పోసే హాస్పిటల్స్ మీద దాడిని, అధికార దుర్వినియోగాన్ని అందరూ ఖండించాలని వెంకట్ యాదవ్, ఉపాధ్యక్షులు ఎన్.సీతారాములు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అచ్యుత యాదవ్, బాలు యాదవ్, డి. శ్రీనివాస్ యాదవ్, రాష్ట్ర కార్యదర్శి అల్లి వేణు యాదవ్, మట్టిపల్లి సతీష్ యాదవ్ ఒక ప్రకటనలో కోరారు.

# డివిజన్ సమస్యలపై నిరంతర దృష్టి!!

- నాళాలో చెత్త, బురద మట్టి తొలగింపు
- పెద్దెల్లి తేజస్వి ప్రకాష్, 11వ డివిజన్ కార్పొరేటర్



పెద్దపల్లి/ గోదావరిఖని: జూన్ 13 (వార్తాప్రభ ప్రతినిధి)వర్షాకాలం సమీపిస్తున్న తరుణంలో డివిజన్ సమస్యలపై దృష్టి సారించారు రామగుండం నగర పాలక సంస్థ 11వ డివిజన్ కార్పొరేటర్ పెద్దెల్లి తేజస్వి ప్రకాష్. ఈ మేరకు గురువారం డివిజన్ పరిధిలోని నాళాలలో పేరుకుపోయిన చెత్త, బురద మట్టిని కార్పొరేషన్ వాహనాలతో తొలగించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ...... డివిజన్ ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ ఆదర్శవంతమైన డివిజనుగా తీర్చిదిద్దడానికి అహర్నిశలు కృషి చేస్తున్నామని తెలిపారు. పూర్తి సహాయ సహకారాలు అందిస్తున్న ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ఆలోచన విధానం, రామగుండం అభివృద్ధి పలువురికి ఆదర్శమని కొనియాడారు.

# గురువుకు సత్కారం... అభినందన!!

- భావి భారత సమాజపు నిర్మాతలు టీచర్లు
- విద్యార్థుల భవిష్యత్తు రూపకల్పలు గురువులు
- కందుల సంధ్యారాణి, రామగుండం నియోజకవర్గం బిజెపి ఇంచార్జ్



పెద్దపల్లి/ గోదావరిఖని: జూన్ 13 (వార్తాప్రభ ప్రతినిధి)భావి భారత సమాజపు నిర్మాతలు టీచర్లు అని ప్రశంసించారు రామగుండం నియోజకవర్గం భారతీయ జనతా పార్టీ ఇంచార్జ్ కందుల సంధ్యారాణి. ఈ మేరకు గురువారం ప్రభుత్వ పాఠశాలలో వందకు వందశాతం ఉత్తీర్ణత సాధించేందుకు కృషిచేసిన ప్రధాన ఉపాధ్యాయులు తారా తస్నీమ్, సంగీత, టీచర్లను ఘనంగా సత్కరించి అభినందించారు. లింగాపూర్ మోడల్ హై స్కూల్, పొట్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గురువులకు



శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సంధ్యారాణి మాట్లాడుతూ..... విద్యార్థుల భవిష్యత్తు రూపకల్పలు గురువులు అని కొనియాడారు. రాబోవు రోజుల్లో ప్రభుత్వ పాఠశాలలు మరింత అభివృద్ధి చెంది మౌలిక వసతులను ఏర్పాటు చేసుకోవాలి అని దానికి ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపించాలి అని కోరారు. వివిధ కార్యక్రమాలలో సంధ్యారాణితో పాటు బిజెపి నాయకులు కొండపర్తి సంజీవ్, అనిత, రాజ్, వినయ్, సుమంత్ తదితరులు పాల్గొన్నారు.

# వర్షాకాలంలో నాలాలు డ్రైనేజీల సమస్యలపై దృష్టి సారించండి.

- జోనల్ కమిషనర్ అభిలాష అభినవ్



కూకట్ వల్లి, జూన్ 13(వార్తాప్రభ)ప్రజా సమస్యల పరిష్కారంలో అటు ప్రభుత్వానికి ఇటు ప్రజలకు వారధిగా ఉంటూ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో స్థానిక సమస్యల పరిష్కారం కోసం కాంగ్రెస్ నాయకులు అసోసియేషన్ సభ్యులతో కలిసి ఆయన కూకట్ పల్లి జోనల్ కమిషనర్ అభిలాష అభినవ్ ను బుధవారం ఆమె కార్యాలయంలో కలిశారు. వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో నాలాలు డ్రైన్లు పొంగిపొర్లుతున్నాయని, వాటికి సైడ్ వాల్స్ దానిపైన స్లాబ్ వేయడం, నాలాల్లో పూడిక తీయడం వంటి పనులపై రమేష్ కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై ఆమె సానుకూలంగా స్పందించినట్లు రమేష్ తెలిపారు. సమస్యల పరిష్కారంలో స్థానిక సంక్షేమ సంఘాలు కూడా ప్రభుత్వ అధికారులకు సహకరించాలని జోనల్ కమిషనర్ స్థానిక నాయకులకు సూచించారు. వీటితోపాటు నియోజవర్గం లో కూరగాయల మార్కెట్లు ఏర్పాటు, చెత్త తరలింపు, పారిశుధ్య నిర్వహణ వంటి సమస్యలను కమిషనర్ దృష్టికి రమేష్ తీసుకెళ్లారు. అధిక నిధులు అవసరమైన పక్షంలో రాష్ట్ర ప్రభుత్వంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో మాట్లాడి తాము సమకూర్చగలమని పేర్కొన్నారు. వీలైనంత త్వరగా సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏ, బి బ్లాక్ అధ్యక్షులు, మరియు డివిజన్ అధ్యక్షులు, మరియు సీనియర్ నాయకులు, మహిళా నాయకురాలు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర మంత్రి బండి సంజయ్ కి శుభాకాంక్షలు తెలియజేసిన మహారాష్ట్ర మాజీ గవర్నర్ చెన్నమనేని విద్యాసాగర్

వేములవాడ,జూన్ 13, ( వార్త ప్రభ ప్రతినిధి )బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు , కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రిగా గురువారం రోజున పదవి బాధ్యతలు స్వీకరించిన నేపథ్యంలో మహారాష్ట్ర మాజీ గవర్నర్ చెన్నమనేని విద్యాసాగర్ రావు ఢిల్లీలోని హెూం మంత్రిత్వ శాఖ కార్యాలయంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా విద్యాసాగర్ రావు మాట్లాడుతూ కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ రాజకీయ ప్రస్థానం బిజెపి కార్యకర్తలకు స్ఫూర్తిదాయకమన్నారు.



# డివిజన్ అభివృద్ధిలో భాగమే షాపింగ్ కాంప్లెక్స్!!

## దుకాణ సముదాయాలతో వ్యాపార కేంద్రంగా రామగుండం

## కన్నూరి సతీష్ కుమార్, 20వ డివిజన్ కార్పొరేటర్

పెద్దపల్లి/ గోదావరిఖని: జూన్ 13 (వార్తాప్రభ ప్రతినిధి)డివిజన్ అభివృద్ధిలో భాగమే షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం అని అన్నారు రామగుండం నగర పాలక సంస్థ 20వ డివిజన్ కార్పొరేటర్ కన్నూరి సతీష్ కుమార్. ఈ మేరకు గురువారం రామగుండం రైల్వే స్టేషన్ ప్రాంతంలో చేపడుతున్న మున్సిపల్ కార్పొరేషన్ షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణ పనులను పరిశీలించారు కార్పొరేటర్. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ...... దుకాణ సముదాయాలతో రామగుండం ప్రాంతం వ్యాపార కేంద్రంగా మారుతుంది అని అన్నారు . అభివృద్ధికి సహకరిస్తున్న ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ కు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు కార్పొరేటర్.

# సీ.ఏం.ఆర్.ఎఫ్.పేదలకు ఆపన్నహస్తం -శాసనసభ్యులు అరికపూడి గాంధీ



శేరిలింగంపల్లి,జూన్ 13 (వార్తాప్రభ):కష్ట కాలంలో ఉన్న పేదలకు సీఎంఆర్ఎఫ్ ఆపన్న హస్తం లాంటిదని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. గురువారం గచ్చిబౌలి డివిజన్రాయదుర్గంకు చెందిన కొడారి కాంతారావు అత్యవసర వైద్య చికిత్సనిమిత్తంముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకొన్నారు. మంజూరైన రూ1 లక్ష20 వేల ఆర్థిక సహాయానికి సంబంధించిన మంజూరీ పత్రాన్ని వివేకానందనగర్ లోని ఆయన నివాసంలోగురువారం ఎమ్మెల్యే గాంధీబాధితుడికి అందజేశారు. ఈ సందర్భంగాహౌ వైద్య చికిత్స కి సహకారం అందించిన ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీకి బాధితహౌ కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# శ్రీ “ఎస్.ఎన్. మోటార్స్” బైక్ షోరూం ప్రారంభోత్సవం



జగద్గిరిగుట్ట జూన్ 13 (వార్తాప్రభ) : జగద్గిరిగుట్ట - కూకట్ పల్లి ప్రధాన రహదారిలోని వెంకటేశ్వర నగర్ లో సృజన్ గౌడ్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ “ఎస్. ఎన్. మోటార్స్” బైక్ షోరూంను గురువారం ఎమ్మెల్యేలు కేపీ. వివేకానంద, అరికెపూడి గాంధీ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో శ్రీ వెంకటేశ్వర దేవస్థానం చైర్మన్ వేణు యాదవ్, మాజీ వార్డ్ మెంబర్ అంజన్ గౌడ్, జగద్గిరిగుట్ట డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారం దిశగా ఎమ్మెల్యే కేపీ.వివేకానంద



కుత్బుల్లాపూర్ జూన్ 13 (వార్తాప్రభ) : కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద నియోజకవర్గానికి చెందిన ప్రజలు, కార్యకర్తలు, అభిమానులు, సంక్షేమ సంఘాల సభ్యులు గురువారం ఎమ్మెల్యే కేపీ వివేకానంద ని కలిసి పలు సమస్యలపై వినతిపత్రం అందజేశారు. ఈ సంధర్బంగా ఎమ్మెల్యే కేపీ.వివేకానంద మాట్లాడుతూ ఎన్నికల సమయంలో నిలిచిపోయిన పనులను త్వరితగతిన పూర్తి చేసేలా అధికారులను ఆదేశించి పెండింగ్ లో ఉన్న పనులను పూర్తిచేసి త్వరలోనే నూతన పనులను చేపడతామన్నారు.

# టోల్ చార్జీల పెంపు సరికాదు

- మండల రైతుబంధు సమితి మాజీ అధ్యక్షులు నాగరాజ్ గౌడ్

కామారెడ్డి, జూన్ 13 (వార్తాప్రభ) కామారెడ్డి జిల్లా బిబిపేట్ లో మండల రైతుబంధు సమితి మాజీ అధ్యక్షులు అంకన్నగారి నాగరాజ్ గౌడ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం టోల్ గేట్ ఛార్జీలు మూడు నుంచి ఐదు శాతం పెంచడం శోచనీయం అన్నారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని టోల్ ఛార్జీల పెంపును వాయిదా వేసిన కేంద్రం ఎన్నికలు ముగియడంతో ఈ నెల 3 నుంచి టోల్ చార్జీలను పెంచుతూ ఆదేశాలు జారీ చేయడం సమంజసం కాదన్నారు. కేంద్ర ప్రభుత్వం ఎన్నికల్లో లబ్ధి పొందడానికి ఎన్నికల వరకు వేచి ఉండి చివరి దశ ఎన్నికలు పూర్తయిన వెంటనే వినియోగదారు రుసుము రేట్ల సవరణ అమలులోకి తీసుకురావడం కేంద్ర ప్రభుత్వానికి తగదన్నారు

# ఎడిటోరియల్

## జగన్ ని ఓడగొట్టింది రెడ్లు నా ?

కులం లేనిదే మనిషి లేడు. మనిషి ఆస్తి అస్తిత్వం కులం ప్రాంతం మతం ఇలా చాలా ఉన్నాయి. నీవు ఎవరివి అని అడిగితే ఏమి చెబుతారు. పేరు చెబుతారు. ఆ పేరులోనే కులం ఉంటుంది తోక లేకపోయినా కులం సౌండ్ ఇండైరెక్ట్ గానైనా ఉంటుంది. అలా మనిషి అస్తిత్వం గా కులం మారిపోయింది.భారదేశం లాంటి సనాతన దేశంలో కులం కూడు పెడుతుందా అంటే గద్దెను అందిస్తుంది. రాజుని చేస్తుంది. కాదనుకుంటే జాతకం మారుతుంది. జగన్ విషయంలో అక్షరాలా జరిగింది ఇదే అని వైసీపీ ఓటమి వెనక అసలైన గ్రౌండ్ రిపోర్ట్ చెబుతోంది. అహం బ్రహస్మీ అని జగన్ అనుకున్నారో లేదో తెలియదు కానీ రెడ్డి అన్న పవర్ ఫుల్ ట్యాగ్ ని మాత్రం లైట్ తీసుకున్నారు అన్నదే రిజల్ట్ చెప్పిన అసలైన సత్యం. జగన్ ఎందుకు ఓడారు అంటే జవాబులు లేని ప్రశ్నలు ఎన్నో. అలాగే ఎన్నో అర్ధం కాని జవాబులూ ఉంటాయి. అందులో చాలా తప్పులు కనిపిస్తాయి. అదే జగన్ గెలిస్తే ఈ తప్పులు ఏవీ ఎవరికీ కనిపించవు. కానీ ఇపుడు జగన్ అయిదేళ్ల పాలనలో బూతద్దంతో వెతికిపట్టి తప్పుల అన్వేషణ చేస్తున్న వారే ఎక్కువ.ఇవన్నీ పక్కన పెడితే జగన్ అధికారంలోకి రావడానికి కానీ ఆయన పార్టీ పురుడు పోసుకోవడానికి కానీ ఆయన రాజకీయ అస్తిత్వం వెనక ఊపిరిగా నిలిచిన వారు కానీ చూస్తే బలమైన రెడ్లు కనిపిస్తారు. వారికి జగన్ కి మధ్య బంధం ఏంటి అంటే కులమే. మా వాడు అన్న దానితోనే కలుపుకున్నారు. జగన్ తోనే తమ రాజకీయ పయనం అనుకున్నారుజగన్ కి సీఎం కుర్చీ అంత సులువుగా దక్కలేదు. ఆయన 2009 సెప్టెంబర్ 2న తండ్రి వైఎస్సార్ హెలికాప్టర్ ప్రమాదంలో దుర్మరణం పాలు అయ్యేనాటికి మూడు నెలల ఎంపీ మాత్రమే. ఆ కాంగ్రెస్ పార్టీ నుంచి బయటకు వచ్చినపుడు ఆయన వెన్నంటి ఉన్నది బలమైన రెడ్డి సామాజిక వర్గమే. జగన్ కోసం కాంగ్రెస్ ని వదిలేసి వచ్చిన ఎమ్మెల్యేలలో ఎక్కువ మంది వారే కనిపిస్తారు.ఆనాటి నుంచి జగన్ రాజకీయ పోరాటం మొదలెడితే 2019 నాటికి అధికారం అందుకున్నారు మరి ఈ పదేళ్ళలో జగన్ వెంట నడిచిన వారు తమ ఆస్తులు అమ్ముకున్నారు. కోట్లు తీసి ఖర్చు పెట్టారు. జగన్ కోసం అప్పటి అధికార పార్టీలకు కన్నెర్ర అయ్యారు. టార్గెట్ గా మారారు. అయినా సరే మా జగన్ గెలిస్తే చాలు అనుకున్నారు.జగన్ మీటింగులకు కానీ పోరాటాలకు కానీ ఆఖరుకు రెండేళ్ళ పాటు సాగిన పాదయాత్రకు కానీ ఇబ్బడి ముబ్బడిగా డబ్బులు ఖర్చు పెట్టింది జనాలను పోగు చేసింది జగన్ చుట్టూ వలయంగా ఏర్పడింది రెడ్లు కాక మరి ఎవరు అంటే జవాబు అదే అవుతుంది తప్ప వేరొకటి కాదు.అంతలా జగన్ కోసం పనిచేసిన రెడ్లకు జగన్ ప్రభుత్వంలోకి వచ్చాక సామాజిక న్యాయం పేరు చెప్పి దూరం పెట్టారు అన్నది కఠిన వాస్తవం. కాంగ్రెస్ ప్రభుత్వం ఉమ్మడి ఏపీలో ఏర్పడితే రెడ్లకు జనాభాతో సంబంధం లేకుండా ఎక్కువ పదవులు దక్కేవి. దానికి కారణం వారు ప్రభావవంతమైన సామాజిక వర్గం. వారి వల్ల మిగిలిన సామాజిక వర్గాలు ప్రభావితం అవుతాయి.ఏపీలో చూసుకుంటే కనీసం డెబ్బై అసెంబ్లీ నియోజకవర్గాలలో రెడ్లు గెలుపోటములను ప్రభావితం చేసే స్థాయిలో ఉన్నారు. సమాజంలో వారు భాగమవుతూ జగన్ చెబుతున్న ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీలతో కలసి మెలసి ఉంటూ అందరి హితం కోసం పనిచేయడం చాలా దశాబ్దాల నుంచే అలవాటు చేసుకున్నారు. అలాంటి రెడ్లను పక్కన పెట్టడం వల్ల వారు పూర్తిగా కుమిలిపోయారు. తమ ప్రభుత్వం అని అనుకోవాల్సిన చోట పరాయివారుగా మారిపోయారు. పై స్థాయిలో తన వంది మాగధులు లాంటి ఒక నలుగురైదుగురు రెడ్లను జగన్ సమాదరించవచ్చు కాక కానీ క్షేత్ర స్థాయిలో రెడ్ల పరిస్థితి మాత్రం దారుణం. అంతే కాదు వైసీపీ 151 సీట్లలో గెలిస్తే అందులో మూడవ వంతు అంటే 50 దాకా రెడ్లు నాడు గెలిచారు. మరి ఆ లెక్క ప్రకారం చూసుకున్నా పాతిక మంది మంత్రులలో వారికి కచ్చితంగా దక్కాల్సింది మూడవ వంతు కదా అన్న వాదన ఉంది. అంటే తొమ్మిది మంత్రి పదవులు అన్న మాట. అది కాకపోయే అందులో సగం కూడా లేవు. మూడు నాలుగు అని ఇచ్చి బహుజనులకు అంటూ సింహ భాగం పంచేయడం ద్వారా జగన్ తన సొంత రాజకీయ పునాదులు వేసుకోవాలని చూశారు. అందులో తప్పేమీ లేదు. కానీ ముందుగా తనను సమాదరించిన వారి రుణం తీర్చుకుంటూ మెల్లగా తరువాత ఎన్నికల నాటికి తన సొంత రాజకీయ సిద్ధాంతాన్ని అమలు చేసుకుంటూ పోతే ఏమో కానీ అన్నప్రాసన నాడే ఆవకాయ పెట్టినట్లుగా రెడ్ల మీద పగ పట్టినట్లుగా పదవులలో కోత పెట్టడం వల్లనే వారంతా దూరం అయ్యారు అన్నది సిసలైన నగ్న సత్యం అంటున్నారు. అదే చంద్రబాబు కమ్మ కులం నుంచి తనను వేరుగా చూపించుకోవడానికి ఇష్టపడరు. వారు కూడా ఆయనను తమ ప్రతినిధిగా చూసారు. అలాగే పవన్ కళ్యాణ్ కూడా 2019 ఎన్నికల్లో ఓడాక కులం అవసరం తెలుసుకుని చాలా లౌక్యంగా నడచుకున్నారు. ఫలితంగా 2024 ఎన్నికల్లో గోదావరి జిల్లాలలో జనసేన ప్రభంజనం కనిపించింది. కానీ జగన్ మాత్రం నేల విడిచి సాము చేశారు అని అంటున్నారు. దాంతో కాంగ్రెస్ నుంచి బయటకు వచ్చిన జగన్ ని నెత్తిన పెట్టుకుని లక్షల మెజారిటీ ఇచ్చిన కడపలోనే వైసీపీకి ఘోర పరాజయంతో పలకరించారు. ఇక మతం గురించి వస్తే ఇది హిందూ జనాభా అధికంగా ఉండే మతం. జగన్ హిందూ ధర్మాన్ని పాటించకుండా వారిని అవమాన పరచారు అన్నది ఉంది. దేవాలయాలకు వెళ్ళినపుడు తన సతీమణిని ఆయన పక్కన పెట్టుకుని వెళ్ళి ఉంటే బాగుండేది అని కూడా అంటున్నారు. కానీ జగన్ అలా చేయలేదు. దాంతో ఆయన మీద ఉన్న మత్ర ముద్రను ప్రత్యర్థులు పెంచి రాజకీయ లబ్దిని పొందారు. అదే విధంగా మరి కొన్ని కారణాలు చూస్తే కనుక ఉద్యోగులు – నిరుద్యోగులు కూడా జగన్ని ఓడించారు. ఉద్యోగుల డిమాండ్లను పూర్తిగా నిర్లక్ష్యం చేశారని జగన్ మీద వారు కోపం పెంచుకున్నరు. అలాగే నిరుద్యోగుల విషయంలో నోటిఫికేషన్లు నిర్లక్ష్యం చేశారని వారు ఫైర్ అయి ఓట్లు వేయలేదు. ఇంత జరిగినా జగన్ వైసీపీ బలం బాగానే ఉంది. ఎలా అంటే సింగిల్ గా పోటీ చేసిన వైసీపీకి కూటమికి మధ్య 20 లక్షల ఓటు బ్యాంకు మాత్రమే తేడా ఉన్నది. ఈసీ వివరాల ప్రకారం టీడీపీకి 1.53 కోట్లు, వైసీపీకి 1.32 కోట్ల ఓట్లు పోలయ్యాయి. జనసేన పార్టీకి 28 లక్షలు, బీజేపీకి 9.5 లక్షల ఓట్లు వచ్చాయి. కాంగ్రెస్ పార్టీ 5.8 లక్షల ఓట్లు దక్కించుకుంది. అలా బలంగానే వైసీపీ ఉందని చెప్పుకోవాలి అలాగే సంస్థాగతంగా వైసీపీ బలంగానే ఉంది. భవిష్యత్తులో పుంజుకునే పరిస్థితి ఉన్నది. అయితే గెలుపు కోసం చేయాల్సింది చాలా ఉంది. నేను మారానూ అని జగన్ అనిపించుకోవాలి. కేవలం ఏసీ గదుల్లో కూర్చుని ప్రజల నాడిని అంచనా వేసే సలహాదారుల్ని పక్కకు పెట్టాలి. జనాల్లో తిరిగే నిజమైన నాయకుల్ని కార్యకర్తల్ని నమ్మాలి. దూరమైన సామాజిక వర్గాలను చేరదీయాలి. రెడ్ల విశ్వాసం పూర్తిగా పొందాలి. తన పేరులోని రెడ్డి ట్యాగ్ పవర్ ఏంటో అర్థం చేసుకుని గమనం సాగిస్తే బూత్ లెవెల్ క్యాడర్ కి భరోసాగా నిలిస్తే పార్టీలో అందరికీ బాధ్యుడిగా కనిపిస్తే పార్టీతోనే అంతా అని విశ్వసిస్తే జగన్ కి మంచి రోజులు వస్తాయని అంటున్నారు.

## అధికార మదంతో అడ్డగోలుగా వాగిన వారు తప్పకుండా శిక్ష అనుభవిస్తారు

■ విజయసాయిరెడ్డి పై టిడిపి మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న ఫైర్

**విజయవాడ పశ్చిమ జూన్ 13 :(వార్తా ప్రభ ప్రతినిధి)**వైసిపిలో మంత్రులు, ఎమ్మెల్యే లు బూతులు తిడితే



జగన్, విజయసాయి రెడ్డికి కనిపించలేదా.. వినిపించలేదా.....కొడాలి నాని, వంశీ అనే పిల్లల తాటాకు చప్పుళ్లకు మీరు మురిసి పోయారు.అధికార మదంతో వాగిన వారు శిక్ష అనుభవించక తప్పదని మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న అన్నారు. గురువారం పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని ఆయన తెదేపా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన వైసీపీ మంత్రులు, ఎమ్మెల్యే లు నాయకులు ఆనాడు పెట్రేగిన వారందరిపై బుద్దా ధ్వజమెత్తారు.లోకేష్ జూమ్ మీటింగ్ లోకి వస్తే వాళ్లకి తప్పు అని చెప్పలేదే దాడులు చేయవద్దని మా నాయకులు ముందే చెప్పారని గుర్తు చేశారు.ఎక్కడో ఏదో ఒక ఘటన జరిగితే విజయసాయి రెడ్డి రాద్ధాంతం చేస్తున్నారు.ఈ ఐదేళ్లల్లో నువ్వు, మీ జగన్ మీ వాళ్ల నోళ్లు ఎందుకు అదుపు చేయలేదని బుద్దా ప్రశ్నించారు.ప్రభుత్వం పోగానే పిల్లి అరుపులు అరుస్తున్నారని ఎద్దేవా చేశారు.విజయసాయి రెడ్డి ఒక లుచ్చా.. ఉత్తరాంధ్ర దోచేశాడువిజయసాయి రెడ్డి ఉత్తరాంధ్రను దొచేశాడు వీటి పై విచారణ చేసి చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు.నిజంగా మేము దాడులు చేయాలని అనుకుంటే... ఇలా ఉంటుందా పరిస్థితికక్ష సాధింపు రాజకీయాలు వద్దని మా అధినేత ప్రకటించారు.అందుకే ఆయన మాటకు కట్టుబడి ఉన్నామనిజగన్ ఎప్పుడైనా ఇలా ఒక్క ప్రకటన చేశాడా అన్నారు.చంద్రబాబు ప్రమాణ స్వీకారం అద్భుతంగా జరిగిందిముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారం అద్భుతంగా జరిగింది దానిని డైవర్ట్ చేయడానికే విజయసాయి రెడ్డి ప్రెస్ మీట్ పెట్టాడు.సింహాలు, పులులు అన్న వాళ్లు... అధికారం పోగానే పిల్లులు అయిపోయారా అంటూ హేళన చేశారు.టిడిపి కార్యాలయం పై దాడి చేసిన దేవినేని అవినాష్ కి గన్ మెన్లు ఇచ్చారు.బూతులు తిట్టే నాని ద్వయంలకు ,వంశీకి భద్రత పెంచింది మీరు....వల్లభనేని వంశీ మాత్రం మాట్లాడకూడని మాటలు మాట్లాడాడువాడిని మాత్రం వదిలే ప్రసక్తే లేదు.. శిక్ష పడాల్సిందేనని బుద్దా అన్నారు.మీ వంశీ తో నాకు ఫోన్ చేయించండి ... నేను వాడితో మాట్లాడతాఅధికార మదంతో చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ఇంట్లోవాళ్లను తిట్టించారు.అప్పుడు మీకు వాళ్ల బాధ తెలియలేదా... చట్టాలు గుర్తు రాలేదాముసలి నక్కా... నువ్వు ఇంకా నక్క వేషాలు మాను అని విజయసాయి రెడ్డి కి సలహా ఇచ్చారు.ఈ ఐదేళ్లల్లో మేము ధైర్యం గా పోరాడి నిలబడ్డాం మా చంద్రబాబు సవాల్ చేసి, సిఎం అయ్యాక అసెంబ్లీ లో అడుగు పెడుతున్నారు.మీ అవినీతి, అక్రమాల పై విచారణ చేసి చర్యలు తీసుకుంటాం....చంద్రబాబు కు ప్రతిపక్ష పాత్ర అయినా వచ్చింది... జగన్ కు అదీలేదుగా అంటూ గతాన్ని తవ్వారు.మీకు సిగ్గు, శరం ఉంటే... వైసిపి ని పూర్తిగా రద్దు చేయండి.విజయసాయి రెడ్డి నీ మాయ మాటలు ఎవ్వరూ నమ్మరునువ్వు ముసలి నక్కవి, శకునివి...నిన్ను వదిలేది లేదన్నారు. వంశీని పిలిపించి పక్కన కూర్చో పెట్టుకుని ప్రెస్ మీట్ పెట్టు మీ ఆగలడాలను ఐదేళ్లు భరించాం... కేసులకు భయపడకుండా పోరాటాలు చేశాం ఐదు రోజుల్లోనే ఫిర్యాదు లు అంటూ హడావుడి చేస్తున్నారు.అధికార మదంతో అడ్డగోలుగా వాగిన వారు తప్పకుండా శిక్ష అనుభవించాలని బుద్దా అన్నారు.

## కనక దుర్గమ్మ అమ్మవారిని దర్శించుకున్న ముఖ్యమంత్రి దంపతులు

■ ఇంద్రకీలాద్రిపై ఘన స్వాగతం పలికిన అధికారులు, ప్రజాప్రతినిధులు

■ దర్శనానంతరం వేద పండితుల ఆశీర్వచనం అందుకున్న ముఖ్యమంత్రి దంపతులు



**విజయవాడ పశ్చిమ జూన్ 13 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా నాలుగోసారి ప్రమాణ స్వీకారం చేసిన గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గురువారం ఆయన సతీమణి నారా భువనేశ్వరితో కలిసి ఇంద్రకీలాద్రిపై కొలువుదీరిన కనక దుర్గమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు. అమ్మవారి దర్శనానికి విచ్చేసిన ముఖ్యమంత్రి దంపతులకు ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు, దేవాదాయ శాఖ కమిషనర్ ఎస్.సత్యనారాయణ, ఆర్‌జేసీ రత్నరాజు, శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం కార్యనిర్వహణ అధికారి ఎస్.రామరావు, మునిసిపల్ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, ఆర్‌డీవో బీహెచ్ భవానీ శంకర్, రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర, పార్లమెంటు సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని), ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ, గుడివాడ శాసనసభ్యులు వెనిగండ్ల రాము, తెలుగుదేశం నాయకులు బుద్దా వెంకన్న, కె.పట్టాభి రామ్, నాగుల్ మీరా, జంపాల సీతారామయ్య తదితరులు ఘన స్వాగతం పలికారు. అనంతరం చిన్నారులు సంప్రదాయ నృత్యంతో స్వాగతం నడుమ ముఖ్యమంత్రి దంపతులు రాజగోపురం వద్దకు చేరుకున్నారు. అక్కడి నుంచి



ఆలయ వేద పండితులు పూర్ణకుంభంతో ముఖ్యమంత్రి దంపతులకు స్వాగతం పలికి వేదమంత్రోచ్చారణతో అమ్మవారి దర్శనానికి తోడ్కొని వెళ్లారు. అంతరాలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసిన అనంతరం ఆశీర్వాద మండపంలో వేద పండితులు ఆశీర్వచనం పలికారు. దేవాదాయ శాఖ కమిషనర్, ఆలయ ఈవోలు ముఖ్యమంత్రి దంపతులకు అమ్మవారి శేషవస్త్రం, పట్టు వస్త్రాలను, అమ్మవారి చిత్రపటాన్ని అందజేశారు. అనంతరం ముఖ్యమంత్రి దంపతులు అమ్మవారి ప్రసాదాన్ని స్వీకరించారు.

## అభివృద్ధి వ్యూహాల అమలుకు కృషి చేయాలి

■ లక్ష్యాల సాధనకు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలి.

■ ఆకాంక్షిత బ్లాక్ కార్యక్రమం (ఏబీపీ)పై అధికారులతో కలెక్టర్ ఎస్.డిల్లీరావు.

**విజయవాడ పశ్చిమ జూన్ 13 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఆకాంక్షిత బ్లాక్ కార్యక్రమం (ఏబీపీ) కింద కేంద్ర



ప్రభుత్వం ఎంపిక చేసిన జిల్లాలోని ఇబ్రహీంపట్నం, పెనుగంచిప్రోలు మండలాల్లో అభివృద్ధి వ్యూహాలను ప్రణాళికాయుతంగా అమలు చేయడం ద్వారా లక్ష్యాలను చేరుకోవచ్చని.. ఇందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ డిల్లీరావు అధికారులకు సూచించారు. గురువారం న్యూఢిల్లీ నుంచి నీతి ఆయోగ్ సీఈవో బీవీఆర్ సుబ్రహ్మణ్యం ఆకాంక్షిత జిల్లాలు, బ్లాక్‌లలో పురోగతిపై ఆయా జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వర్చువల్ సమావేశానికి కలెక్టర్ డిల్లీరావు.. అధికారులతో కలిసి ఆర్ అండ్ బీ భవంతిలోని ఎన్ఐసీ కార్యాలయం నుంచి హాజరయ్యారు. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించి, అమలుచేసిన ఆకాంక్షిత జిల్లాల కార్యక్రమం (ఏడీపీ) మంచి ఫలితాలు ఇవ్వడంతో గత అక్టోబర్‌లో 100 ఆకాంక్షిత బ్లాకులను ఎంపిక చేయడం జరిగింది. ఈ జాబితాలో ఎన్‌టీఆర్ జిల్లా నుంచి ఇబ్రహీంపట్నం, పెనుగంచిప్రోలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఆకాంక్షిత బ్లాక్‌లలో వివిధ సూచికల్లో ప్రగతిపై నీతి ఆయోగ్ సీఈవో మార్గనిర్దేశనం చేశారు. ముఖ్యంగా మహిళా, శిశు ఆరోగ్యం, పోషణకు సంబంధించిన ఆరు సూచికల్లో జులై చివరి నాటికి 100 శాతం పురోగతి సాధించేందుకు కృషిచేయాలని సూచించారు. వీసీ అనంతరం కలెక్టర్ డిల్లీరావు క్షేత్రస్థాయి అధికారులకు సూచనలు చేశారు. ఇబ్రహీంపట్నం, పెనుగంచిప్రోలు మండలాల్లో సామాజిక, ఆర్థిక సూచికల్లో ప్రగతికి అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. అయిదు కేటగిరీలకు సంబంధించి ఆరోగ్యం, పోషణ, విద్య, వ్యవసాయం, అనుబంధ రంగాలు, తాగునీరు, పారిశుద్ధ్యం, ప్రాథమిక మౌలిక వసతులు, సామాజిక అభివృద్ధి, ఆర్థిక సమ్మిళిత రంగాల్లో మొత్తం 40 సూచికల్లో ప్రగతిని నీతి ఆయోగ్ ఎప్పటికప్పుడు మదింపడం జరుగుతుందన్నారు. అందుబాటులో ఉన్న సామాజిక, ఆర్థిక వనరులను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవడం ద్వారా ఈ సూచికల్లో ప్రగతిని కనబరచొచ్చని.. ఇందుకు విద్య, వైద్య, ఆరోగ్యం, గ్రామీణ నీటిసరఫరా, వ్యవసాయం తదితర శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. గర్భిణుల ఆరోగ్యం, ఆసుపత్రుల్లో ప్రసవాలు, హైపర్ టెన్షన్ స్క్రీనింగ్, ఐసీడీఎస్ కార్యక్రమాల ద్వారా పోషకాహారం పంపిణీ తదితర సూచికలపై దృష్టిసారించాలన్నారు. వర్చువల్ సమావేశంలో పెనుగంచిప్రోలు ఎంపీడీవో సాయి హర్ష, ఈవో (పీఆర్ అండ్ ఆర్డీ) ఎం.వరప్రసాద్, ఏబీపీ బ్లాక్ కోఆర్డినేటర్ మోహన్ సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## సత్యకుమార్ కు శుభాకాంక్షలు తెల్పిన శ్రీరామ్



**ధర్మవరం జూన్ 13 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంత్రివర్గంలో నూతన మంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన ధర్మవరం నియోజకవర్గ శాసన సభ్యులు సత్య కుమార్ యాదవ్ నీ పరిటాల శ్రీరామ్ గురువారం కలిశారు. ఈ సందర్భంగా విజయవాడలోని ఆయన కార్యాలయంలో కలసి పూలబొకే అందించి, అభినందనలు తెలిపారు. అనంతరం ధర్మవరం నియోజక వర్గ సమస్యలు పై చర్చించారు.



## శ్రీ కనకదుర్గమ్మ సన్నిధిలో ఎమ్ పి కేశినేనిశివనాధ్( చిన్ని),కుటుంభ సభ్యులు

**విజయవాడ పశ్చిమ జూన్ 13 :(వార్తా ప్రభ ప్రతినిధి)**శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానము ఇంద్రకీలాద్రి పై గురువారం శ్రీ కనకదుర్గ అమ్మవారి దర్శనార్థం ఆలయమునకు ఎమ్ పి కేశినేని శివనాధ్ (చిన్ని) తన కుటుంబసభ్యులతో కలిసి వచ్చారు. వీరికి శ్రీ అమ్మవారి ఆలయ ఈవో కె.ఎస్ రామరావు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. కేశినేని కుటుంభ సబ్యులకు దగ్గరుండి శ్రీ అమ్మవారి దర్శనం చేయించారు. దర్శనానంతరం వీరికి వేదపండితులు, అర్చకులు వేదాశీర్వచనం చేయగా, ఈవో శ్రీ అమ్మవారి ప్రసాదములు, శేషవస్త్రములు, చిత్రపటం అందజేశారు ..

## శ్రీ కనకదుర్గమ్మ నిత్యాన్నదాన ట్రస్టు కి రూ 1 లక్ష విరాళం అందజేత



**విజయవాడ పశ్చిమ జూన్ 13 :(వార్తా ప్రభ ప్రతినిధి)**శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రి పై ఆలయము నందు ప్రతిరోజూ జరుగు నిత్య అన్నదానము పథకంనకు గుంటూరుకు చెందిన బొమ్మారెడ్డి శివమ్మ రూ.1,00,000/-లను దేవస్థానం నందు జరుగు అన్నదానం నిమిత్తం విరాళముగా ఆలయ ఈవో కె. ఎస్ రామరావు ని కలిసి దేవస్థానంనకు అందజేశారు. దాత కుటుంబంనకు ఆలయ అధికారులు అమ్మవారి దర్శనము కల్పించగా, వేదపండితులు వేదాశీర్వచనం చేయగా, ఆలయ ఈవో కె ఎస్ రామారావు అమ్మవారి ప్రసాదములు, శేషవస్త్రం, చిత్రపటం అందజేశారు.

## బెజవాడ కనకదుర్గమ్మను దర్శించుకున్న రాష్ట్ర మంత్రి గుమ్మడి సంధ్యా రాణి



**విజయవాడ పశ్చిమ జూన్ 13 :(వార్తా ప్రభ ప్రతినిధి)**శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానము, ఇంద్రకీలాద్రి పై గురువారం శ్రీ కనకదుర్గ అమ్మవారి దర్శనార్థం ఆలయమునకు కుటుంబసభ్యులతో కలసి విచ్చేసిన రాష్ట్ర మంత్రివర్యులు శ్రీమతి గుమ్మడి సంధ్యా రాణి కి ఆలయ అధికారులు సంప్రదాయం ప్రకారం ఘన స్వాగతం పలికారు.మంత్రికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికిన ఆలయ ఈ ఓ కె ఎస్ రామారావు శ్రీ అమ్మవారి దర్శనం చేయించారు.శ్రీ అమ్మవారి దర్శనానంతరం వీరికి వేదపండితులు, అర్చకులు వేదాశీర్వచనం చేయగా, ఈవో శ్రీ అమ్మవారి ప్రసాదములు, శేషవస్త్రములు, చిత్రపటం అందజేశారు ...

## మంత్రి కొల్లుకు శుభాకాంక్షలు తెలిపిన ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని)



**విజయవాడ పశ్చిమ జూన్ 13 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంత్రి వర్గంలో స్థానం దక్కించుకున్న మంత్రి కొల్లు రవీంద్రను విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. గురువారం భారతీనగర్ కాలనీలోని మంత్రి కొల్లు రవీంద్ర నివాసానికి కేశినేని శివనాథ్ (చిన్ని), గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము, టిడిపి జాతీయ అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభిరామ్ తో కలిసి వెళ్లారు. తనకి శుభాకాంక్షలు తెలియజేసేందుకు వచ్చిన వారికి మంత్రి కొల్లు కృతజ్ఞతలు చెప్పారు. ఈ సందర్భంగా భవిష్యత్తు కార్యచరణ పై వీరంతా కాసేపు చర్చించుకోవటం జరిగింది.

## సత్యకుమార్ కు శుభాకాంక్షలు తెల్పిన శ్రీరామ్

**ధర్మవరం జూన్ 13 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంత్రివర్గంలో నూతన మంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన ధర్మవరం నియోజకవర్గ శాసన సభ్యులు సత్య కుమార్ యాదవ్ నీ పరిటాల శ్రీరామ్ గురువారం కలిశారు. ఈ సందర్భంగా విజయవాడలోని ఆయన కార్యాలయంలో కలసి పూలబొకే అందించి, అభినందనలు తెలిపారు. అనంతరం ధర్మవరం నియోజక వర్గ సమస్యలు పై చర్చించారు.

## శక్తి స్వరూపిణి అయిన అమ్మవారిని కొలవడం వల్ల అష్టైశ్వర్యాలు సిద్ధిస్తాయి- ఎమ్మెల్యే కేపీ.వివేకానంద



**జగద్గిరిగుట్ట జూన్ 13 (వార్తాప్రభ)** : కుత్బుల్లాపూర్ 126 – జగద్గిరిగుట్ట డివిజన్ సీసలబస్తి లోని శ్రీ జైదుర్గ నవదుర్గ ఆలయ మొదటి వార్షికోత్సవ వేడుకలకు ఎమ్మెల్యేలు వివేకానంద, అరికెపూడి గాంధీ ముఖ్య అతిథులుగా హాజరై ఆలయంలో చండీ హెూమ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శక్తి స్వరూపిణి అయిన జై దుర్గ నవదుర్గ అమ్మవారిని కొలవడం ద్వారా అష్టైశ్వర్యాలు సిద్ధిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు జగన్, మంత్రి సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, శ్రీ వెంకటేశ్వర దేవస్థానం చైర్మన్ వేణు యాదవ్, డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, కొలుకుల జైహింద్, పాపయ్య గౌడ్, విట్టల్ ముదిరాజ్, మెట్ల శీను, దాసు, అజ్రత్ అలీ, సాయిలు యాదవ్, విటల్, మహంకాళి, వెంకటేష్, బ్రహ్మాచారి, భోగ రాజేష్, ఆంజనేయులు యాదవ్, రాయి రాజేష్, నరసింహారెడ్డి, నర్సింగ్ గౌడ్, లక్ష్మణ్, గణేష్, విగ్నేష్, రామరాజు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కనకదుర్గమ్మ వారిని దర్శించుకున్న రాష్ట్ర మంత్రి శ్రీమతి వంగలపూడి అనిత



**విజయవాడ పశ్చిమ జూన్ 13 :(వార్తా ప్రభ ప్రతినిధి)**శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానము, ఇంద్రకీలాద్రిపై గురువారం శ్రీ కనకదుర్గ అమ్మవారి దర్శనార్థం ఆలయమునకు కుటుంబసభ్యులతో కలసి విచ్చేసిన రాష్ట్ర మంత్రివర్యులు శ్రీమతి వంగలపుడి అనిత కి ఆలయ అధికారులు ఆలయ లాంఛనాలతో స్వాగతం పలికారు.వీరికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికిన ఆలయ ఈవో కె ఎస్ రామరావు అమ్మవారి దర్శనం చేయించారు. శ్రీ అమ్మవారి దర్శనానంతరం వీరికి వేదపండితులు, అర్చకులు వేదాశీర్వచనం చేయగా, ఈవో శ్రీ అమ్మవారి ప్రసాదములు, శేషవస్త్రములు, చిత్రపటం అందజేశారు ...

## శ్రీ కనకదుర్గమ్మ సన్నిధిలో రాష్ట్ర మంత్రి బి సి జనార్ధన రెడ్డి



**విజయవాడ పశ్చిమ జూన్ 13 :(వార్తా ప్రభ ప్రతినిధి)**శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వార్ల దేవస్దానము, ఇంద్రకీలాద్రి పై గురువారం శ్రీ కనకదుర్గ అమ్మవారి దర్శనార్థం ఆలయమునకు కుటుంబసభ్యులతో కలసి విచ్చేసిన రాష్ట్ర మంత్రి బిసి జనార్దన్ రెడ్డికి ఆలయ అధికారులు సంప్రదాయం ప్రకారం స్వాగతం పలికారు.వీరికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికిన ఈ ఓ కే ఎస్ రామారావు అమ్మవారి దర్శనం కల్పించారు.శ్రీ అమ్మవారి దర్శనానంతరం వీరికి వేదపండితులు, అర్చకులు వేదాశీర్వచనం చేయగా, ఈవో శ్రీ అమ్మవారి ప్రసాదములు, శేషవస్త్రములు, చిత్రపటం అందజేశారు ...

## ముఖ్యమంత్రిని కలిసిన జంపాల



**ఇబ్రహీంపట్నం జూన్ 13(వార్తా ప్రభ ప్రతినిధి):–** కనకదుర్గమ్మ తల్లి దర్శించుకోవడానికి వచ్చిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ను మర్యాదపూర్వకంగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి జంపాల సీతారామయ్య. గుడి దర్శనార్థం చంద్రబాబు దంపతులు గురువారం నాడు కనకదుర్గమ్మ గుడికి వచ్చారు. ఈ సందర్భంగా విజయవాడ పార్లమెంటు సభ్యులు కేశినేని చిన్ని, మంత్రి కొల్లు రవీంద్ర, ఎమ్మెల్యే వెనిగండ్ల రాము లతో కలిసి జంపాల సీతారామయ్య వారికి స్వాగతం పలికారు. అనంతరం జంపాల చంద్రబాబును వ్యక్తిగతంగా కలిసి కండువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు. ఆ అమ్మవారి ఆశీస్సులతో చంద్రబాబు పాలన రాష్ట్రం సమీక్షంగా ఉండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు జంపాల తెలిపారు.

# వసతి గృహ విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలి

- విలువలతో కూడిన విద్య ద్వారా విద్యార్థుల సమగ్రాభివృద్ధి
- పరీక్షల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధనకు కృషిచేయాలి
- వసతి గృహాలపై సమీక్షలో జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు





**విజయవాడ పశ్చిమ జూన్ 13 :(వార్తా ప్రభ ప్రతినిధి)**సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో ఉండి చదువుకుంటున్న పదో తరగతి, ఇంటర్మీడియెట్ విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలని.. విలువలతో కూడిన విద్య ద్వారా విద్యార్థుల సమగ్రాభివృద్ధి సాధ్యమవుతుందని జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు అన్నారు.గురువారం కలెక్టరేట్ శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు.. ప్రి మెట్రిక్, పోస్ట్ మెట్రిక్ సాంఘిక సంక్షేమ, సహాయ సాంఘిక సంక్షేమ అధికారులు, వసతి గృహ సంక్షేమ అధికారులతో సమావేశం నిర్వహించారు. 2024–25 విద్యా సంవత్సరం ప్రారంభమైన నేపథ్యంలో వసతి గృహాల్లో ప్రవేశాలు, బోధన, నిర్వహణ, గత పరీక్షల్లో విద్యార్థులు సాధించిన ఫలితాలు తదితరాలపై చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ డిల్లీరావు మాట్లాడుతూ వసతి గృహాల్లో పూర్తిస్థాయిలో ప్రవేశాలు జరిగేలా చూసి.. నాణ్యమైన బోధన అందించేందుకు, వసతి కల్పించేందుకు అనువుగా వసతి గృహాలను తీర్చిదిద్దాలన్నారు. జిల్లాలో ప్రి మెట్రిక్ 25, పోస్ట్ మెట్రిక్ 13 వసతి గృహాల్లో 2,095 మంది విద్యార్థులకు అవకాశముందని.. మార్గదర్శకాలకు అనుగుణంగా ప్రవేశ ప్రక్రియను పూర్తిచేయాలని సూచించారు. వసతి గృహాల్లో ఉండి చదువుకుంటున్న ప్రతి విద్యార్థిపైనా ప్రత్యేకంగా దృష్టిసారించాలని.. కెరీర్ పరంగా భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకునేలా నైపుణ్యాలను అందించాలన్నారు. గత పరీక్షల్లో ఫలితాలను విశ్లేషించుకొని ఏవైనా లోపాలు ఉంటే సరిదిద్ది 100 శాతం ఉత్తీర్ణత సాధించేలా బోధన సిబ్బంది కృషిచేయాలన్నారు. విద్యార్థులు మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించి, విలువలతో బయటకు వచ్చినప్పుడు వారి తల్లిదండ్రులకు కలిగే ఆనందం వర్ణనాతీతమని పేర్కొన్నారు. సబ్జెక్టు నిపుణులు, ట్యూటర్లతో ప్రత్యేక శిక్షణ ఇప్పించడం, విద్యార్థులు ఏ అంశాల్లో వెనుకబడి ఉన్నారో ఆయా అంశాలపై పట్టు సాధించేలా చూడాలన్నారు. ఎప్పటికప్పుడు స్లిప్ టెస్ట్లు నిర్వహించి విద్యార్థుల పురోగతిని విశ్లేషించి.. వారిని సరైన విధంగా తీర్చిదిద్దాలన్నారు. ఎప్పటికప్పుడు విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశాలు నిర్వహించాలన్నారు. విద్యార్థులకు పోషక విలువలతో కూడి మంచి ఆహారాన్ని అందించాలని కలెక్టర్ డిల్లీరావు సూచించారు. తరచు ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తానని.. నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవన్నారు. సమావేశంలో సాంఘిక సంక్షేమ శాఖ ఇన్ఛార్జ్ డీడీ కె.శ్రీనివాసరావు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అనిల్, సూపరింటెండెంట్ ఎ.ఆంజనేయులు, సాంఘిక సంక్షేమ, సహాయ సాంఘిక సంక్షేమ, వసతి గృహపు సంక్షేమ అధికారులు పాల్గొన్నారు.

## జనసేన మండల అధ్యక్షుడు కాంతారావు ఆధ్వర్యంలో కేక్ కటింగ్



**రెడ్డిగూడెం జూన్ 13, ( వార్త ప్రభ ప్రతినిధి )**::జనసేన అధినేత పవన్ కళ్యాణ్ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా బుధవారం రాత్రి రెడ్డిగూడెం మండల కేంద్రము అయిన రెడ్డిగూడెం ప్రధాన సెంటర్ నందు జనసేన పార్టీ మండల అధ్యక్షులు చాపలమడుగు కాంతారావు ఆధ్వర్యంలో కేక్ కటింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి కోసం ఎన్డీఏ కూటమిని ఏర్పాటు చేసి సీట్లను కూడా త్యాగం చేసి తీసుకున్న 21అసెంబ్లీ స్థానాలకు 21 గెలిపించి 2పార్లమెంటు స్థానాలకు 2గెలిపించి కూటమి అభ్యర్థులు గెలుపుకోసం కృషి చేసిన గొప్ప వ్యక్తి పవన్ కళ్యాణ్ అలాంటి నాయకులు మన రాష్ట్రానికి ఎంతో అవసరమని ప్రజలు ఏవిధంగా అయితే నమ్మకంతో గెలించారో ఆ నమ్మకాన్ని నిలబెట్టుకునే విధంగానే ప్రభుత్వం పనిచేస్తుంది అన్నారు. అనంతరం పవన్ కళ్యాణ్ నినాదాలతో సందడి చేస్తూ నాయకులు విజయబాబు,కాంతారావు,నాగేశ్వరరెడ్డి,సుందరామిరెడ్డి, క్రాంతిబాబు,గోపి,బాలకృష్ణ,ప్రకాష్ చేతుల మీదగా కేక్ కటింగ్ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన,టిడిపి,బీజేపీ నాయకులు రవీం ద్రారెడ్డి,కోటేశ్వరరావు,బాబు,పరమేశ్వరరావు, రామారావు,మణికంఠ,రామకృష్ణ, బాబురావు, చినలాజరు,కొండలరావు,విజయ్,అనంత్ కుమార్, భూషణం, శివనాగులు,సురేష్,ప్రవీణ్,చందు,ఆదర్శ్,ఉదయ్ మరియు కూటమి కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆనంను కలిసిన ఏఎస్ పేట టిడిపి శ్రేణులు



**అనుమసముద్రంపేట జూన్ 13 (వార్తాప్రభ)** ఆత్మకూరు నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థిగా ఆనంరామనారాయణరెడ్డి పోటీ చేసి విజయం సాధించి నారా చంద్రబాబు నాయుడు మంత్రి వర్గంలో మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన శుభ సందర్భం గా ఏఎస్ పేట మండలంలోని టిడిపి నేతలు మర్యాదపూర్వకంగా కలిశారు. విజయవాడలోని ఆనం గెస్ట్ హౌస్ లో మర్యాదపూర్వకంగా కలసి శాలువాలు కప్పి బొకేలను అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు ఏ.ఎస్.పేట మండల అధ్యక్షుడు అబ్బూరి రమేష్ నాయుడు అధ్వర్యంలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన తెలుగుదేశం నాయకులు చిరమణ గ్రామం టీడీపీ నాయకుడు రాజవోలు సొసైటీ మాజీ అధ్యక్షులుకాటంరెడ్డి నరసింహారెడ్డి, పెద్దబ్బిపురం సర్పంచ్ అల్లంపాటి మాధవరెడ్డి, గుడిపాడు కు చెందిన దేవరాల హజరతయ్య జమ్మవరం శ్రీనివాసులు నాయుడు చౌట భీమవరం సర్పంచ్ మాదాల లక్ష్మీ నరసయ్య మాలకొండ రెడ్డి తదితరులు పాల్గొన్నారు అలాగే మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన ఆనం రామ నారాయణ రెడ్డి ని శ్రీ కొలను గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు నంది వివేకానంద రెడ్డి అనుమసముద్రం గ్రామ నాయకులు పులిమి సుధాకర్ రెడ్డి ఏఎస్ పేటకు చెందిన షేక్ షబ్బీర్ తదితరులు ఆనంను కలిసి శాలువా కప్పిపుష్పగుచ్ఛం అందజేసిశుభాకాంక్షలు తెలియజేశారు.



## గొట్టిపాటి హామీ ఇప్పటికి నెరవేరింది..!



**అమరావతి జూన్ 13, ( వార్త ప్రభ ప్రతినిధి )**:తాజాగా చంద్రబాబు కేబినెట్లో మంత్రి పదవి దక్కించుకున్న అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవి. వాస్తవానికి ఎంతో మందిసీనియర్లు ఉన్నా.. ఎంతో మంది పార్టీ నాయకులు నిబద్ధతతో ఉన్నా.. గొట్టిపాటికి ఈ పదవి ఎలా లభించిందన్న చర్చ అయితే సాగుతోంది. ఆయనకు ఇవ్వడాన్ని ఎవరూ తప్పుబట్టడం లేదు. కానీ, రీజన్లపైనే చర్చ సాగుతోంది. వైసీపీ సర్కారు హయాంలో ఆయన అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని.. అనేక కేసులు కూడా ఎదుర్కొన్నారని.. అయినా.. నిబద్ధతతో పార్టీలోనే ఉన్నారని.. అందుకే ఇప్పుడు పదవి ఇచ్చారని చెప్పేవారు ఉన్నారు.ఇది ఒక కారణమై ఉండడంలో తప్పులేదు. కానీ, ఇంతకన్నా ఎక్కువగానే పొన్నూరు ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్కు పరాభవం ఎదురైంది. ఆయన డెయిరీ వ్యాపారాలపైనా దాడులు జరిగాయి. వేధించారు. అయినా.. ఆయనకు పదవి చిక్కలేదు. ఇక, మరో కీలక నాయకుడు కూడా.. ఇలాంటి ఇబ్బందులే ఎదుర్కొన్నారు. అయినా.. కూడా మంత్రి పీఠం దక్కలేదు. కానీ, అనూహ్యంగా గొట్టిపాటికి మాత్రమే పదవి ఇచ్చారు. దీనికి ప్రదాన కారణం.. చంద్రబాబుగతంలో ఇచ్చిన హామీ. 2014లో వైసీపీ తరఫున విజయం దక్కించుకున్న గొట్టిపాటి.. తర్వాత టీడీపీలోకి వచ్చారు.ఆ సమయంలోనే ఆయనకు చంద్రబాబు మంత్రి పదవి ఇస్తామని చెప్పారు. కానీ, వైసీపీ చేసిన యాగీతో ఇది సాధ్యం కాలేదు. దీంతో 2019లో పార్టీ అధికారం దక్కించుకుంటే ఇస్తామని చంద్రబాబు మరోసారి హామీ ఇచ్చారు. అయితే.. అప్పటి ఎన్నికల్లో పార్టీకి అధికారం దక్కలేదు. దీంతో ఇప్పుడు చంద్రబాబు తన హామీని నిలబెట్టుకున్నారు. కమ్మ సామాజిక వర్గమే అయినా.. ఈక్వేషన్లుకుదరవని అనుకున్నా.. చంద్రబాబు సంచలన నిర్ణయం తీసుకున్నారు. నిజానికి పొరుగునే ఉన్న పరుచూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు కూడా మంత్రి పదవిని ఆశించారు.ఆయన కూడా గత ఆరు మాసాలుగా వైసీపీ బాధితుడిగానే మిగిలారు. పార్టీలోనూ నిలదొక్కుకున్నారు. 2023లో పార్టీ మారా లంటూ ఆయనపైనా ఒత్తిళ్లు వచ్చాయి. అయినప్పటికీ.. మారకుండా టీడీపీలోనే ఉన్నారు. దీంతో ఆయనకు కూడా పదవి ఇవ్వడం తప్పుకాదన్న అభిప్రాయం ఏర్పడింది. అయినా కూడా.. గొట్టపాటికి ఇచ్చిన హామీనే చంద్రబాబు నిలబెట్టుకున్నారు. ఇక, రవి విషయానికి వస్తే.. ఐదు సార్లు వరుసగా పార్టీలతో సంబంధం లేకుండా ఆయన విజయం దక్కించుకున్నారు. 2004 లోకాంగ్రెస్(మార్టూరు), 2009లో కాంగ్రెస్(అద్దంకి), 2014లో వైసీపీ, 2019, 2024లో టీడీపీ తరఫున ఆయన విజయం సాధించారు.

## మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా ఎస్పీ!!!



**మచిలీపట్నం జూన్ 13, ( వార్త ప్రభ ప్రతినిధి )**:మచిలీపట్నం గురువారం ఇటీవల ఎన్నికలలో విజయం సాధించి చంద్రబాబునాయుడు క్యాబినెట్లో మంత్రిగా ఉన్న కొల్లు రవీంద్ర ని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన జిల్లా ఎస్పీ. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన కొల్లు రవీంద్రని జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మీ ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## టీడీపీకి గవర్నర్ పదవి... బాబు ఛాయిస్ ఆ ఇద్దరు నేతలేనా?



**అమరావతి జూన్ 13, ( వార్త ప్రభ ప్రతినిధి )**:ఏపీలో కొత్త ప్రభుత్వం కొలువుదీరింది. అంతకంటే ముందు కేంద్రంలోనూ ఎన్డీయే ప్రభుత్వం కొలువుదీరింది. ఈసారి కేంద్రంలోని ప్రభుత్వంలో టీడీపీ కీలకంగా మారిన సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా ఇప్పటికే రెండు కేంద్రమంత్రి పదవులు టీడీపీకి దక్కాయి. ఈ సమయంలో బీజేపీ పెద్దల నుంచి టీడీపీకి మరో ఛాన్స్ దక్కే అవకాశం ఉందని అంటున్నారు. ఇందులో భాగంగా గవర్నర్ పదవి తెరపైకి వచ్చింది.అవును... కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వంలో ముఖ్య భాగస్వామి, కీలక భాగస్వామిగా ఉన్న తెలుగుదేశం పార్టీకి గవర్నర్ పదవి ఇచ్చేందుకు బీజేపీ అధినాయకత్వం అంగీకరించిందని అంటున్నారు. ఈ సమయంలో తెలుగుదేశం నుంచి ఒక అభ్యర్థి పేరు సూచించాలని చంద్రబాబును బీజేపీ పెద్దలు కోరారని తెలుస్తుంది. దీంతో... ఆ పదవికి చంద్రబాబు ఎవరిని ఎంపిక చేస్తారనేది ఆసక్తిగా మారింది.కేంద్రంలోని ప్రభుత్వంలో టీడీపీ రెండు మంత్రి పదవులను దక్కించ్కున్న సంగతి తెలిసిందే. ఏపీ ప్రభుత్వంలో బీజేపీకి ఒక మంత్రి పదవి దక్కింది. ఈ సమయంలో కేంద్రంలోని మంత్రివర్గ ప్రమాణ స్వీకారం అనంతరం కొంతమందికి గవర్నర్ పదవులు ఇవ్వాలని బీజేపీ కసరత్తులు ప్రారంభించిందని చెబుతున్నారు. ఈ సందర్భంగా కీలక మిత్రపక్షాలకూ ఒక్కో పదవి ఇవ్వబోతున్నారని అంటున్నారు. దీంతో... టీడీపీకి ఒక గవర్నర్ పదవి ఇవ్వబోతున్నారని అంటున్నారు.ఈ సమయంలో... టీడీపీ నుంచి ఇద్దరు సీనియర్ నేతల పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. ఇందులో భాగంగా... అశోక్ గజపతిరాజు, యనమల రామకృష్ణుడి పేర్లు తెరపైకి వచ్చాయి. ఈ ఇద్దరిలో ఒకరి పేరును చంద్రబాబు సెలక్ట్ చేసే అవకాశం ఉందని అంటున్నారు. ఈ ఇద్దరు నేతలూ తొలి నుంచీ టీడీపీలో కీలకంగా ఉంటూ బాబుకు అత్యంత సన్నిహిత నేతలగా పేరు సంపాదించుకున్నారు!ఇదే సమయంలో... ఇద్దరూ అసెంబ్లీ స్పీకర్లు గానూ, ఆర్థిక మంత్రులు గానూ పనిచేసిన అనుభవాన్ని కలిగి ఉన్నారు. అదే విధంగా... అశోక్ గజపతిరాజైతే కేంద్రమంత్రిగానూ పనిచేశారు. ఈ క్రమంలో అశోక్ గజపతిరాజుకు గవర్నర్ పదవి దక్కితే... యనమలను రాజ్యసభకు పంపే అవకాశం ఉందని అంచనాలు తెరపైకి వస్తున్నాయి.కాగా... 2014లోనే నాడు టీడీపీ.. ఎన్డీయేలో భాగస్వామిగా ఉన్నప్పుడూ ఈ తరహా వార్తలొచ్చాయి! ఈ సమయంలో తెలంగాణ టీడీపీ నేత మోత్కుపల్లికి ఈ అవకాశం ఇచ్చే అవకాశం ఉందనే ప్రచారం తెరపైకి వచ్చింది. అయితే... విభజన హామీల డిమాండ్స్ వల్ల నాడు ఎన్డీయే నుంచి టీడీపీ బయటకు రావడంతో ఈ అవకాశం కార్యరూపం దాల్చలేదని అంటారు. అయితే... ఈసారి మాత్రం సక్సెస్ ఫుల్ గా టీడీపీ నుంచి గవర్నర్ గా వెళ్లే అవకాశం ఉందని చెబుతున్నారు.ఇక గత పదేళ్ల కాలంలో తెలుగు రాష్ట్రాల నుంచి నలుగురు బీజేపీ నేతలు గవర్నర్లు అయిన సంగతి తెలిసిందే.

# కామఖ్యదేవి శక్తిపీఠం..



అష్టాదశ శక్తిపీఠాలలో 13 వ శక్తి పీఠం శ్రీ కామఖ్యదేవి శక్తిపీఠం. అమ్మవారు యోని రూపం లో దర్శనం ఇస్తారు. అమ్మవారికి సంవత్సరం ఒక సారి పీరియడ్స్ వస్తాయి ఆఆ మూడు రోజులు అంబుబాచి మేళా ని నిర్వహిస్తారు జూన్ 22 నుండి 26.. అమ్మను దర్శించుకొని అమ్మ అనుగ్రహం పొందగలరు.. మనదేశంలోని అస్సాం నందలి గౌహతి నగర పశ్చిమ భాగంలోని నీలాచల కొండల వద్ద ,బ్రహ్మపుత్రా నదీ తీరంలో ఈ కామఖ్య అమ్మవారు వెలసినది. ఈ అమ్మవారిని కామరూపాదేవి అని కూడా పిలుస్తారు. పూర్వం ఈ ఆలయాన్ని రాజవంశులు నిర్మించారు. ఆలయం లోపల అంత పెద్ద గుహ,ఆ గుహలోకి వెళ్లాక ఇంకా లోపలికి వెళ్ళినట్లైతే భూగర్భంలోనికి మెట్లు ఉంటాయి. గర్భాలయంలోని మూడు అడుగుల చదరంగాను,ఒకటిన్నర అడుగులోతున గుంట ఉన్నది. ఈ గుంట లోపల ఉన్న రాతి నేలపై యోని ముద్ర కనిపిస్తుంది. అదే అమ్మవారి రూపం ఈ రూపం నుంచి నీరు ఊరుతూ ఉంటుంది. ఈ నీరు ఎక్కడ నుండి వస్తుందో ఎవరికీ తెలియదు. దీనినే తీర్థంగా సేవిస్తారు.

**ఈ ఆలయ ప్రాముఖ్యత:** పురాణాల ప్రకారం ఇక్కడ శివుని కోసం సతీదేవి తన సోగసును అర్పించిన ఏకాంత ప్రదేశం అని చెప్తుంటారు. మరియు శివుడు సతీదేవి శవంతో నృత్యం ఆడినపుడు ఆమె యోని పడిన స్థలం ఇది. ఇక్కడ కామాఖ్య అమ్మవారిని కాళికా అమ్మవారితో పోలుస్తారు. ఇక్కడ అమ్మవారు సంవత్సరంలో మూడు రోజులు రజస్వల అవుతారు. ఆ సమయంలో శిల నుంచి వచ్చే నీరు ఎర్రగా మారుతుందని చెపుతారు. ఈ మూడు రోజులు పూర్తిగా గుడిని మూసివేస్తారు. నాలుగవ రోజు గుడిని అంతా శుభ్రం చేసి అమ్మవారి పండుగలు జరుపుతారు. దీనినే అంబుజమేళా పండుగ అంటారు. మరొక వారికోత్సవం మానసపూజ,నవరాత్రి సమయంలో దుర్గాపూజను కూడా కామాఖ్య ఆలయంలో వార్షికంగా నిర్వహిస్తుంటారు. ఇది ఐదు రోజుల పండుగ. అనేక వేలమంది భక్తులు ఇక్కడికి వచ్చి అమ్మవారిని దర్శించుకొంటరు.

శ్రీ మాత్రే నమః...

సర్వేజనాః సుఖినోభవంతు.

**-గార్ల యశ్వంత్ రాజ్ యాదవ్**

# మైలవరం జనసేన సారథి కి ఘన సత్కారం

## కూటమి విజయంతో అక్కల గాంధీకి కార్యకర్తల ఆత్మీయ సన్మానం



**ఇబ్రహీంపట్నం జూన్ 13(వార్తా ప్రభ ప్రతినిధి):** –ఎన్డీఏ కూటమి ఘన విజయం సాధించిన సందర్భంగా మైలవరం నియోజకవర్గంలో విజయోత్సవ వేడుకలో భాగంగా నియోజకవర్గ జనసేన ఇంచార్జి మరియు అధికార ప్రతినిధి అక్కల రామ్మోహన్ రావు ను కార్యకర్తలు ఘనంగా సన్మానించారు. రాష్ట్ర పార్టీ లో ముఖ్య నేతగా ఉంటూ..గత 5ఏళ్లుగా ప్రభుత్వా వ్యతిరేక పోరాటం చేస్తూ...నేడు మైలవరం కూటమి విజయం అత్యధిక మెజారిటీ సాధించడం లో కీలక పాత్ర పోషించారు అక్కల గాంధీ. ఈ సందర్భంగా ఆయనకు జానసేనా కార్యకర్తలు ఘన సన్మానం చేశారు. ఈ సందర్భంగా అక్కల గాంధీ మాట్లాడుతూ విజయం కార్యకర్తల విజయమని, కార్యకర్తలు అందరూ కష్టపడి జనసేనానికి అండగా నిలబడ్డారని తెలిపారు. ప్రజా పాలనకు ప్రజలు ఓటేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ కార్యకర్తలు,వీర మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# వైజాగ్ లో ఆర్.బి. ఐ .ప్రాంతీయ కార్యాలయం



**విశాఖ పట్నం:జూన్ 13, ( వార్త ప్రభ ప్రతినిధి ):** విశాఖపట్నంలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రాంతీయ కార్యాలయం ఏర్పాటు చేయనున్నారు. నగరంలోని విమర్శ భవనంలో ఈ కార్యాలయం ఏర్పాటు చేయాలని ఆర్బీఐ అధికారులుభావిస్తున్నారు. ఆ భవనంలోని ఐదో అంతస్తును కేటాయించాల్సిందిగా జిల్లా కలెక్టర్ ఎ.మల్లికార్జున ను ఆర్బీఐ జనరల్ మేనేజర్ రాజేశ్ కుమార్ కోరారు. కాగా ప్రతి రాష్ట్రంలో ఆర్బీఐ ప్రాంతీయ కార్యాలయంఉంటుంది. దీంతో రాష్ట్రంలోనూ ఈ కార్యాలయం ఏర్పాటు చేయనున్నారు.

## ప్రభుత్వ స్థలాలను ఆక్రమించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి.. జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్

**నిర్మల్, జూన్ 13, ( వార్త ప్రభ ప్రతినిధి )::** ప్రభుత్వ స్థలాలను ఆక్రమించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో రెవెన్యూ, పంచాయతీ, నీటిపారుదల, మున్సిపల్ శాఖల అధికారులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పట్టణ, గ్రామీణ ప్రాంతాలలోని ప్రభుత్వ స్థలాలు, చెరువు శిఖం భూములను ఆక్రమిస్తే బాద్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే అక్రమ లే అవుట్ లపై చర్యలు తీసుకోవాలని రెవెన్యూ, పంచాయతీ, మున్సిపల్ శాఖల అధికారులకు సూచించారు. నూతన లే అవుట్ అనుమతులకు ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. ఇప్పటికే పట్టణ, గ్రామీణ ప్రాంతాలలోని ప్రభుత్వ స్థలాలు, చెరువు శిఖం భూముల ఆక్రమణలను గుర్తించడం జరిగిందని బాద్యులకు నోటీసులు జారీ చేయడం తో పాటు ఎఫ్.ఐ.ఆర్ నమోదు చేయాలనీ ఆదేశించారు.

# ఎమ్మెల్యే ఎమ్మెల్యే గాంధీకి ధన్యవాదాలు

## కూకట్ పల్లి డివిజన్ పరిధిలోని ఆస్బెస్టాస్ కాలనీ కి ఆర్టీసీ బస్ సౌకర్యం కల్పించిన ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ.



**కూకట్ పల్లి,జూన్13 (వార్తాప్రభ):** కూకట్ పల్లి డివిజన్ పరిధిలోని ఆస్బెస్టాస్ కాలనీ కి ఆర్టీసీ బస్ సౌకర్యం కల్పించిన శుభసందర్భంగా ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ ని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేసిన ఆస్బెస్టాస్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ 41%౩% ఆర్టీసీ బస్ సౌకర్యం ఈ రోజు నుండి ఆస్బె స్టాస్ కాలనీ నుండి అఫ్జల్ గంజ్ వరకు రవాణా సౌకర్యం కలదు. కావున కాలనీ వాసులు, చుట్టుపక్కల కాలనీ వాసులు ప్రజలందరూ ఈ రోజు నుండి బస్ సౌకర్యం ను సద్వినియోగం చేసుకోవాలని, బస్ సౌకర్యం వలన ఎన్నో ఏండ్ల సమస్య తిరినది అని, ప్రజా రవాణా వ్యవస్థ మెరుగుపడింది అని,మహిళలకు ఉచిత బస్ సౌకర్యం కలదు అని , ప్రజలకు పాఠశాలలకు,కళాశాలలకు వెళ్లే విద్యార్థులకు,ఉద్యోగులకు, వ్యాపారస్తులకు ఎంతగానో ఉపయోగపడుతుంది అని, తక్కువ ఖర్చుతో ,సురక్షిత సుఖవంతమైన ప్రయాణానికి తోడ్పడుతుంది అని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు. ఈ సందర్భంగా కాలనీ అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ ఎమ్మెల్యే గాంధీ ప్రత్యేక చొరవతో బస్ సౌకర్యం కలిపించినందుకు ఎమ్మెల్యే గాంధీ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేస్తున్నాం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆస్బె స్టాస్ కాలనీ అధ్యక్షుడు నరేష్, ఉపాధ్యక్షుడు నర్సింలు, జనరల్ సెక్రెటరీ మహమ్మద్,హుస్సేన్, జాయింట్ సెక్రటరీ ఎం.ఏ రఫీక్, ట్రెజరర్ పుష్ప, మరియు అబుల్ తదితరులు పాల్గొన్నారు.

# కాలుష్యాన్ని తగ్గించండి మొక్కలను పెంచండి

- ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలకుండా చూసుకోండి
- బెంజ్ సర్కిల్ బ్యూటిఫికేషన్ కొరకు అధికారులకు నగర కమిషనర్ ఆదేశాలు



**విజయవాడ పశ్చిమ జూన్ 13 :(వార్తా ప్రభ ప్రతినిధి)** నిత్యం రద్దీగా ఉండే యం జి రోడ్, బెంజ్ సర్కిల్ జంక్షన్ నుండి రాంవరప్పాడు వెళ్ళు ఏలూరు రోడ్ మరియు సర్వీస్ రోడ్డు, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ గురువారం ఉదయం నేషనల్ హైవే మరియు విజయవాడ నగరపాలక సంస్థ అధికారులతో పరిశీలించి బెంజ్ సర్కిల్ బ్యూటిఫికేషన్ పై అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ఈ సందర్భంగా విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ మాట్లాడుతూ ప్రధానమైన జంక్షన్లో బెంజ్ సర్కిల్ జంక్షన్ ఒకటైనందున, కాలుష్యానికి తగ్గించే దిశగా గ్రీనరీ ని పెంచమని, వర్షం వల్ల రోడ్లు నిండి ప్రజలు ఇబ్బంది పడకుండా ఉండాలనే ఉద్దేశంతో సైడ్ డ్రైన్లలో సిల్ట్ తీయడమే కాకుండా, డ్రైన్ లో నీరు ప్రవాహానికి ఎటువంటి అడ్డంకులు లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ఈ పర్యటనలు విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ తోపాటు అడిషనల్ కమిషనర్ (ప్రాజెక్ట్స్ ) కె.సత్యవతి, డిప్యూటీ కమిషనర్ (రెవెన్యూ ) జి.సృజన, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు ఏ యస్ ఎన్ ప్రసాద్, చంద్రశేఖర్, డిప్యూటీ సిటీ ప్లానర్ జూబిన్ చీరన్ రాయ్, నేషనల్ హైవే సైట్ ఇంజనీర్ అనిల్, తదితరులు పాల్గొన్నారు

# కోలాహలంగా టీడీపి, జనసెన,బీజేపీకూటమి సంబరాలు

**పెనమలూరు,జూన్ 13:వార్తా ప్రభ ప్రతినిధి):** రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు ,ఉప ముఖ్యమంత్రిగా పవన కళ్యాణ్ ప్రమాణస్వీకారం చేసిన సందర్భంగా ఉయ్యూరు సుందరమ్మపేటలోగిరిడి వెంకటేష్ ఆధ్వర్యంలో యువకులు నిర్వహించిన ఈ విజయోత్సవసంబరాలలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు వై.వి.బి. రాజేంద్ర ప్రసాద్ పాల్గొన్నారు పెద్ద ఎత్తున యువకులు,మహిళలు ఉత్సాహంగా టపాసులు కాలుస్తూ డి. జె .పాటల తో రాజేంద్ర ప్రసాద్ గారిని ఊరేగింపుగా తీసుకెళ్ళి కేక్ కట్ చేయించి సంబరాలు నిర్వహించారు. ఈసందర్భంగా రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ టీడీపి, జనసేన,బీజేపీ కార్యకర్తల సమిష్టి కృషితోనే ఈ విజయం సాధ్యమైందని,గత వైసిపి పాలనలో ప్రజలు అనేక ఇబ్బందులు పడ్డారని ఇక నుండి చంద్రబాబు పాలనలో మంచిరోజులు వస్తాయని అన్నారు,ఈ కార్యక్రమంలో సగర సాధికార కన్వీనర్ శ్రీనివాస్,మైనారిటీ సెల్ రాష్ట్ర కార్యదర్శి సయ్యద్ అజ్మతుల్లా,బీసీ సెల్ కార్యదర్శి రాజులపాటి ఫణి,లక్ష్మణ,అప్పలనాయుడు,మీసాల అప్పలనాయుడు,పైడియ్య,నాగరాజు,హరి,నాని, శివ,సాయి,పండు,వినయ్,శరత్, వేణు,తదితరులు పాల్గొన్నారు.







# శాంతిభద్రతల సమస్యలు తలెత్తకుండా నిరంతరం అప్రమత్తంగా ఉండండి

- పగలు, రాత్రి వేళల్లో నిర్వహించే బీట్స్ పెంచండి
- తాడిపత్రి అర్బన్, రూరల్ యు.పి.ఎస్ పోలీసు స్టేషన్లను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ



**తాడిపత్రి,జూన్ 13, ( వార్త ప్రభ ప్రతినిధి ):** తాడిపత్రి పట్టణం మరియు పరిసర మండలాల్లో శాంతిభద్రతల సమస్యలు తలెత్తకుండా నిరంతరం అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ గౌతమిసాలి ఆదేశించారు. తాడిపత్రి అర్బన్, రూరల్ యు.పి.ఎస్ పోలీసు స్టేషన్లను ఎస్పీ గారు ఈరోజు ఆకస్మికంగా తనిఖీ చేశారు. పోలింగు రోజు, ఆతర్వాత తాడిపత్రి ప్రాంతంలో చెలరేగిన ఘర్షణలు, అల్లర్లకు సంబంధించిన కేసులను సమీక్షించారు. పగలు, రాత్రి వేళల్లో నిర్వహించే బీట్స్ పెంచాలన్నారు. రౌడీషీటర్లు, సస్పెక్ట్ షీటర్లు, ట్రబుల్ మాంగర్స్ పై గట్టి నిఘా వేయాలన్నారు. ప్రజలు ప్రశాంతంగా జీవించేలా పరిస్థితులు కొనసాగేలా చర్యలు తీసుకోవాలన్నారు. తాడిపత్రి డీఎస్పీ జనార్ధన్ నాయుడు, సి.ఐ లు నాగేంద్ర ప్రసాద్ లు ఎస్పీ తో పాటు ఉన్నారు.



ఢిల్లీలో గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్ శాఖల సహాయమంత్రిగా బాధ్యతలు చేపట్టిన డా. పెమ్మసాని చంద్రశేఖర్ కి అభినందనలు తెలియజేస్తూన్న రాష్ట్ర టి.డి.పి.ప్రముఖులు తాళ్ళ వెంకటేష్ యాదవ్ **–వార్తా ప్రభ,గుంటూరు.**

# అమరావతిలో భూముల ధరలకు రెక్కలు



**విజయవాడ, జూన్ 13, ( వార్త ప్రభ ప్రతినిధి ):** ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో భూముల ధరలకు రెక్కలొచ్చాయి. గత అయిదేళ్లుగా చతికిలపడిన భూముల రేట్లు కూటమి ప్రభుత్వం విజయం సాధించడంతో రాజధాని ఆశలతో తిరిగి పుంజుకున్నాయి. నిజం చెప్పాలంటే 2023 డిసెంబరు నెల నుంచే తిరిగి చంద్రబాబే ముఖ్యమంత్రి కానున్నారనే టాక్ రావడంతో నిర్జీవమైన భూముల ధరల్లో చలనం కనిపించింది. మూడు రాజధానుల అంశాన్ని గత ప్రభుత్వం తెరపైకి తేవడంతో.. ఏపీ రాజధాని అమరావతితో పాటు చుట్టు పక్కల ప్రాంతాల్లో భూముల ధరలు దాదాపు నాలుగేళ్లపాటు నేల చూపులు చూశాయి. ఇక్కడి రియల్ ఎస్టేట్ సంస్థలు దాదాపు మూతపడే పరిస్థితికొచ్చాయి. భూములు కొనుగోళ్ల పరిస్థితి అటుంచితే.. కనీసం అపార్ట్‌మెంట్లలో ఫ్లాట్లు వైపు సైతం చూసేవారు లేని పరిస్థితి నెలకొంది. కానీ కొన్ని నెలల నుంచి పరిస్థితిలో మార్పు కనిపించింది. వైసీపీ ప్రభుత్వంపై రాజధాని అమరావతి ప్రజల్లో కూడగట్టుకున్న వ్యతిరేకత సైతం కూటమికి ఓటు వేసేలా చేసింది. చంద్రబాబు చేతికి తిరిగి పగ్గాలొస్తాయన్న భావించి, చంద్రబాబు సీఎం అయితే అమరావతినే రాజధానిగా అభివృద్ధి చేస్తారనే ప్రచారం జరిగింది. ఈ ప్రచారం ధరలు పెరిగేలా చేయడానికి కారణమైంది. గడిచిన ఆరు నెలల్లో అమరావతి రాజధాని ప్రాంతమైన తుళ్లూరు మండలం తుళ్లూరు, వెలగపూడి, మందడం, రాయపూడి తదితర గ్రామాలు, మంగళగిరి మండలంలోని కృష్ణాయపాలెం, నిడమర్రు, కురగల్లు తదితర ప్రాంతాలు, తాడేపల్లి మండలం లోని పెనుమాక, ఉండవల్లి తదితర ప్రాంతాల్లో మొన్నటి వరకు రూ. 3,500 నుంచి రూ.4,000 వరకు ఉన్న గజం భూమి ఏకంగా రూ.45 వేలకు చేరిపోయిందని ఇక్కడి రియల్టర్లు చెబుతున్నారు. ఇక్కడ ఎకరం భూమి కొనాలంటే 15 నుంచి 20 కోట్లు వెచ్చించాల్సిన పరిస్థితి ఉందంటున్నారు. సమీపంలోని గుంటూరు, విజయవాడ వంటి నగరాల్లోనూ రియల్ వ్యాపారాలు పుంజుకున్నాయి. ఈ నెల ఒకటో తేదీ వరకు డబుల్ బెడ్రూం ఫ్లాట్లు రూ.40 లక్షల నుంచి 45 లక్షల మధ్య ఉండగా ఇప్పుడు 50 లక్షలు పైమాటే పలుకుతున్నాయంటున్నారు. నిర్మాణంలో ఉన్నవాటిని హాట్ కేకుల్లా అమ్ముతున్న పరిస్థితులు కనిపిస్తున్నాయి. ఎటు చూసినా రియల్టర్ల హడావుడి, ప్రాంతాన్ని బాగుచేస్తోన్న కార్మికుల గలగలతో సందడి వాతావరణం నెలకొంది. జూన్ 4న కూటమికి విజయాన్ని అందిస్తూ ఎన్నికల ఫలితాలు రావడంతో.. అమరావతి ప్రాంత రైతులు, ప్రజల ఆశలు, కలలు నిజమయ్యాయి. దాదాపు 1600 రో?జులకు పైగా సుదీర్ఘంగా సాగిన అమరావతి రాజధాని ఉద్యమానికి తెరపడినట్లయింది. సరికొత్త ఆశలతో రాజధాని ప్రాంతమంతా ఊపిరి తీసుకుంది. అమరావతి ప్రాంతంలో కూటమి గెలుపు దరిమిలా నేతల నుంచి సంకేతాలు వెళ్లడంతో అధికారులు బాగుచేత పనులు ప్రారంభించారు. గత ప్రభుత్వ హయాంలో తుప్పు బట్టిపోయిన పరికరాలను పునరుద్ధరించేందుకు ప్రయత్నిస్తున్నారు. తుమ్మచెట్లు కొట్టేస్తూ రహదారులు సైతం నిర్మిస్తున్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ప్రమాణం చేసిన నేపథ్యంలో రాజధాని అంశంపై ఆయన చేసే ప్రకటనలతో ఈ బూమ్ మరింత పెరిగే అవకాశముందని భావిస్తున్నారు. గత ప్రభుత్వం తీసుకున్న ఇసుక విధానంతో నిర్మాణ రంగం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్న నేపథ్యంలో ముఖ్యంగా తొలివారంలోనే కూటమి ప్రభుత్వం ఇసుక విధానంపై సమీక్షించే అవకాశముందని భావిస్తున్నారు. తాజా పరిస్థితుల గతంలో రియల్ పెట్టుబడి పేరెత్తితే గతంలో హైదరాబాద్ వైపు చూసిన పెట్టుబడిదారులంతా ఇప్పుడు గుంటూరు, విజయవాడ పరిసరాల్లోనే కొనుగోలు చేస్తున్నారు. ఎలా చూసుకున్నా రియల్ బూమ్ ఊహించని విధంగా ఊపందుకుంది. కేవలం రాజధాని ప్రాంతమే కాకుండా.. రాజధాని ప్రాంతమైన గుంటూరు, విజయవాడ ప్రాంతాలకే రియల్ బూమ్ పరిమితం కాకుండా అటు ఉమ్మడి గుంటూరు జిల్లాతో పాటు ఇటు ఉమ్మడి కృష్ణా జిల్లా, ఏలూరు జిల్లాల్లోని పలు ప్రాంతాల్లో భూముల ధరలపై ప్రభావం పడే అవకాశముందని రియల్ రంగ నిపుణులంటున్నారు. ఇప్పటికిప్పుడు ఈ తేడా కనిపించకపోయినా రానున్న రెండు మూడు నెలల్లో ధరలు విపరీతంగా పెరుగుతాయని చెబుతున్నారు. రాజధాని ప్రాంతంలో అభివృద్ధి పనులు శరవేగంగా సాగుతున్నాయి. మొన్నటి వరకూ రాత్రుళ్లు చీకటిగా ఉన్న సీడ్ యాక్సిస్ రోడ్డు ఇప్పుడు విద్యుత్తు వెలుగులతో తళతళలాడుతోంది. మంతెన సత్యనారాయణ రాజు ఆశ్రమం నుంచి రాయపూడి వరకూ ఉన్న సీడ్ యాక్సిస్ రోడ్డు 9 కిలోమీటర్ల మేర విద్యుత్తు వెలుగులు పునరుద్ధరించేందుకు అధికారులు త్వరితగతిన చర్యలు తీసుకోవడంతో సోమవారానికే సీడ్ యాక్సిస్ రోడ్డంతా విద్యుత్తు వెలుగులు సంతరించుకుంది. అమరావతికి పట్టిన గ్రహణం వీడిందని ప్రజలంతా సంబరాలు చేసుకుంటున్నారు

# ఏపీకి సూపర్ ఛాన్స్

**విజయవాడ, జూన్ 13, ( వార్త ప్రభ ప్రతినిధి ):** ఏపీలో కొత్త ప్రభుత్వం ఏర్పడింది. కూటమి ప్రభుత్వం కొలువుదీరింది. ఏపీ ప్రజలు ఇచ్చిన ఏకపక్ష తీర్పుతో చంద్రబాబు నేతృత్వంలోని మూడు పార్టీల కూటమి ప్రభుత్వం ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. ప్రధాని నరేంద్ర మోడీతో పాటు అతిరథ మహారథుల సమక్షంలో కొత్త పాలకుల ప్రమాణస్వీకారం పూర్తయింది. ముఖ్యమంత్రిగా చంద్రబాబుతో పాటు మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన పవన్ డిప్యూటీ సీఎం హోదాను దక్కించుకోవడం ఖాయం. ప్రమాణం చేసిన 24 మంది రేపటి నుంచి తమ విధుల్లోకి వెళ్ళనున్నారు. కొత్త పాలన ప్రారంభించనున్నారు. జనసేన తరఫున ముగ్గురు, బిజెపి తరఫున ఒక్కరు ప్రమాణ స్వీకారం చేశారు. తొలిసారిగా ఎమ్మెల్యేలుగా గెలిచిన 17 మందికి ఛాన్స్ ఇచ్చారు. ఈసారి మంత్రివర్గంలో కనిపిస్తున్నది యువ రక్తమే. అందుకే ప్రమాణ స్వీకారం సైతం ఉత్సాహంగా సాగిపోయింది. ఈ ఎన్నికల్లో కూటమి 164 స్థానాల్లో విజయం సాధించడంతో క్యాబినెట్ కూర్పు కూడా అతి కష్టంగా మారింది. సామాజిక సమీకరణలు, అంతకుమించిఆ రెండు పార్టీలకు నాలుగు మంత్రి పదవులు కేటాయించాల్సి రావడంతో చంద్రబాబుకు కత్తి మీద సాముగా మారింది. అందుకే హేమా హేమీలైన సీనియర్లను పక్కన పెట్టి మరి కొత్తవారికి అవకాశం ఇచ్చారు చంద్రబాబు. సహజంగానే అసంతృప్తులు ఉంటాయి. కానీ అవేవీ బయటపడకుండానే ప్రమాణ స్వీకారం సాఫీగా జరిగిపోయింది. చంద్రబాబు,పవన్, లోకేష్ ప్రమాణం చేస్తున్నప్పుడు సభా వేదిక దద్దరిల్లిపోయింది. ఊహించిన దానికంటే పెద్ద ఎత్తున ప్రజలు తరలివచ్చారు. ఇక మెగా కుటుంబమంతా తరలివచ్చింది. పార్టీల ముఖ్య నేతలు, ఇతరులతో గ్యాలరీలన్నీ నిండిపోయాయి. ఏపీ స్టామినాను ఈ విజయం తేల్చి చెప్పింది. గత రెండు ఎన్నికల్లో ఏపీకి రాని అదృష్టం ఈసారి తలుపు తట్టింది. 2014 ఎన్నికల్లో బిజెపి నేతృత్వంలోని ఎన్డీఏ ఏకపక్ష విజయం దక్కించుకుంది. అప్పట్లో టిడిపికి వచ్చిన ఎంపీ స్థానాలు అక్కరకు రాలేదు. అందుకే విభజన హామీలకు పెద్దగా ప్రాధాన్యం దక్కలేదు.

# నూతన ప్రభుత్వం మెగా డీఎస్సీ ప్రకటించడం అభినందనీయం

● జి. ఓ. నెం.117ను రద్దు చేయడం ద్వారా మరిన్ని పోస్టులు అవసరం అవుతాయి. ● రాష్ట్రంలో దాదాపు 50 వేల పోస్టులు ఖాళీగా ఉన్నాయి వీటిని తదుపరి డీఎస్సీలో ప్రకటించాలి.

● నవ్యాంధ్ర టీచర్స్ అసోసియేషన్

**విజయవాడ,జూన్ 13 (వార్తాప్రభ) :** రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు చంద్రబాబు నాయుడు గారు తొలి సంతకం డీఎస్సీ నియామకంపై చేయడం అభినందనీయమని పేర్కొంటూ, ఈ విధంగా ఉపాధ్యాయ పోస్టుల భర్తీ చేయడంద్వారా విద్యా నాణ్యత పెంచడంలో రాష్ట్ర ముఖ్యమంత్రివర్యుల కృషికి ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు నవ్యాంధ్ర టీచర్స్ అసోసియేషన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు హరికృష్ణ మరియు మాగంటి శ్రీనివాస రావు లు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా రాష్ట్రంలో 50వేల పోస్టులు పైన ఖాళీగా ఉన్నాయని పార్లమెంట్ సాక్షిగా తేటతెల్లమైనప్పటికీ, గత ప్రభుత్వం ఉపాధ్యాయ పోస్టులే ఖాళీలు లేవు ఉన్నట్టు చెప్పడం పై నవ్యాంధ్ర టీచర్స్ అసోసియేషన్ నిరంతరం ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్లి గట్టిగా ప్రశ్నిస్తూనే ఉన్నామన్నారు. జీ.ఓ .నంబర్ 117 వల్ల ఉపాధ్యాయ పోస్టులు దాదాపుగా 50వేల పోస్టులు కోల్పోవటంపై అనేకసార్లు ప్రభుత్వంపై పోరాటాలు చేసినట్లు అయినా గత ప్రభుత్వం ఏమాత్రం స్పందించకపోవడంతో ఉపాధ్యాయుల్లో తీవ్ర నిరాశ ఎదురయింది అన్నారు. ఉపాధ్యాయులపై తీవ్రమైన పని భారంతో ఒత్తిడితో ఉండటం వలన అనేకమంది ఉపాధ్యాయులు గత కొన్ని సంవత్సరాలుగా చనిపోవడం దురదృష్టకరమని పేర్కొన్నారు. ఏదేమైనాప్పటికీ ముఖ్యమంత్రి గారి యొక్క తొలి సంతకం ఉపాధ్యాయ నియామకంపై ఉండటం పట్ల ఉపాధ్యాయులు,నిరుద్యోగ యువత హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు అన్నారు. ఈ తొలి సంతకం ద్వారా ప్రభుత్వం యొక్క పరిపాలనా సరళి ఎలా ఉండబోతుందో తేటతెల్లం అవుతుందని, ఉపాధ్యాయులకు మంచి రోజులు వచ్చినట్లు ఉపాధ్యాయులు భావిస్తున్నానన్నారు. రాబోయే కాలంలో 117 జీవోను రద్దు చేయడం ద్వారా కొత్తగా అవసరమైన మరో 30 వేల పోస్టుల పైన కూడా ఒక నిర్ణయం తీసుకొని భవిష్యత్తులో భర్తీ చేయాలని విజ్ఞప్తి చేశారు.

# సత్రవపాలెంలో బాలలకు ఫ్రీ స్కూల్ సర్టిఫికెట్స్ అందజేత




**మచిలీపట్నం,జూన్ 13 (వార్తాప్రభ) :** మండలంలో ఐసిడిఎస్ బందర్ ప్రాజెక్టు ఆధ్వర్యంలోమూడు సంవత్సరాలు నిండిన పిల్లలను అంగన్వాడి కేంద్రాలలో చేర్పించే కార్యక్రమం ముమ్మరంగా సాగుతుంది. మూడు సంవత్సరాలు నిండిన పిల్లలను అంగన్వాడీ కేంద్రాల్లో చేర్పించాలని ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రాజెక్టు సిడిపిఓ గ్లోరై అన్నారు. గురువారంనాడు మండల పరిధిలోని తాళ్లపాలెం సెక్టార్ సత్రవ పాలెం లో బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులకు అవగాహన కల్పించేందుకు గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. అలాగే గ్రాడ్యుయేషన్ కార్యక్రమాన్నికూడా నిర్వహించి ఐదు సంవత్సరాలు పూర్తి చేసుకున్న పిల్లలకు ఫ్రీ స్కూల్ సర్టిఫికెట్లు చేశారు ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ లక్ష్మి కూడా పలు అంశాలపై స్థానికులకు అవగాహన కల్పించారు. అలాగే ఐదు సంవత్సరాలు నిండిన పిల్లలకు గ్రాడ్యుయేషన్ చేయించారు. అంగన్వాడి పూర్తి చేస్తున్న పిల్లలకు ఫ్రీ స్కూల్ సర్టిఫికెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని గర్భవతులు బాలింతలు తల్లులు పిల్లలతో పాటు అంగన్వాడీ కార్యకర్త సీతారత్నం ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# మెగా డీఎస్సీ దస్త్రం పై తొలి సంతకం అభినందనీయం..

● జీవో నెంబర్ 117 ను పునః సమీక్షించాలి.......

● డెమోక్రటిక్ పీ.ఆర్.టి.యు, రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ డి.శ్రీను



**విజయవాడ,జూన్ 13 (వార్తాప్రభ) :** కోట్లాది ప్రజల అభీష్టానికి అనుగుణంగా కొలువుతీరిన నూతన ప్రభుత్వానికి డెమొక్రటిక్ పిఆర్టియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ డి.శ్రీను అభినందనలు తెలియజేశారు. మచిలీపట్నంలో డెమొక్రటిక్ పిఆర్టియు కృష్ణా జిల్లా శాఖ కార్యాలయంలో నిర్వహించబడిన. జిల్లా కార్యవర్గ సమావేశం. మరియు శిక్షణ తరగతులకు. ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ డి. శ్రీను మాట్లాడుతూ నూతన ప్రభుత్వము ద్యారంగానికి ఉన్నత ప్రాధాన్యతనిస్తూ మెగా డీఎస్సీ దస్త్రముపై తొలి సంతకం చేయాలని నిర్ణయించడం. అభినందనీయమని సత్వరమే డీఎస్సీ ని నిర్వహించడం వల్ల. ప్రభుత్వ పాఠశాల లలో బోధన సిబ్బంది కొరత సమస్యను అధిగమించవచ్చన్నారు. జీవో నెంబర్ 117 ను పున సమీక్ష చేయాలని ఒకటి నుండి ఐదు తరగతులను ఒకే యూనిట్ గా పరిగణించి వారికి ప్రాథమిక పాఠశాలలో విద్యాబోధన చేయాలని నూతనంగా తీసుకువచ్చిన నూతనంగా ప్రవేశపెట్టిన హై స్కూల్ ప్లస్ టు లలో పూర్తిస్థాయి పీజీటీలను ప్రిన్సిపాల్ పోస్టులను ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో. కృష్ణా జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు. జీ.వీ.ఎస్, పెరుమాళ్ళు,నున్న రాంబాబు,గౌరవాధ్యక్షులు డి. సత్యనారాయణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, పులిగడ్డ వెంకటేశ్వరరావు,మట్టి వెంకటేశ్వరరావు, జీ. పోతురాజు, రాఘవ శ్రీనివాసరావు,బి. విజయలక్ష్మి,కే గౌరీ, పి.ఉష. వివిధ మండలాల బాధ్యులు ఉపాధ్యాయులు అధిక సంఖ్య లో పాల్గొన్నారు.

# ఘనంగా పునీత అద్భుతాల అంథోని వారి పండుగ



**మైలవరం,జూన్ 13 (వార్తాప్రభ) :** స్థానిక ఆర్ సి యం విచారణ దేవాలయ పరిధిలో పునీత అద్భుతాల అంథోని వారి పండుగ ను గురువారం విచారణ గురువు రెవ.ఫా. అనీల్ ఫ్రాన్సిస్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది.గురువారం సాయంత్రం 5.30 గంటలకు శాంతినగర్ వీధుల లో తేరు ప్రదక్షణగా జపమాల మరియు పాటల తో భక్తి శ్రద్ధలతో నడిపించారు.ఈ సందర్భంగా దివ్యపుజాబలి నిర్వహించిన విచారణ గురువు రెవ.ఫా అనీల్ ఫ్రాన్సిస్ ప్రసంగిస్తూ ఎవరైతే ఈ మహా పునీతుని ప్రార్ధిస్తూ కొనసాగుతున్నారో అట్టివారందరికి ,పోగొట్టుకున్నవి దొరుకుతాయని,అనుకున్నవి జరుగుతా యని ,మహిమలు అద్భుతాలు జరుగు తాయని తెలియజేశారు.ఈ కార్యక్రమం లో లిటిల్ ఫ్లవర్ కాన్వెంట్ సిస్టర్స్, ఉపాధ్యాయ ఉపదేశకులు ,మరియ ధళ సభ్యులు, 16 సంఘాల విశ్వాసులకు ఆశీర్వదించిన అద్భుతాలు కలిగిన రొట్టెలను పంచారు.

# ప్రిన్సిపాల్ సెక్రటరీ ముద్దాడకు శివారెడ్డి శుభాకాంక్షలు



**విజయవాడ,జూన్ 13 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ నూతన ప్రిన్సిపాల్ సెక్రటరీ ముద్దాడ రవిచంద్ర ను మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన ఏపీ ఎన్ జీ వో ప్రెసిడెంట్ కెవి.శివారెడ్డి జనరల్ సెక్రటరీ పురుషోత్తం నాయుడు, రాష్ట్ర నాయకులు ఉద్యోగస్తులు తదితరులు ఉన్నారు.

# బందరు పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాల సౌరిని కలసిన పెడన కౌన్సిల్ సభ్యులు



**పెడన,జూన్ 13 (వార్తాప్రభ) :** బందరు పార్లమెంటు సభ్యులు వల్లభనేని బాలసౌరిని పెడన కౌన్సిల్ పాలకవర్గ సభ్యులు గురువారం. మర్యాదపూర్వకముగా కలిశారు. బందరు లోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో పుష్పగుచ్చం సమర్పించి శాలువాతో సత్కరించారు. మున్సిపల్ కౌన్సిలర్స్ కటకం ప్రసాద్ 4 వార్డు వైసిపి ఇన్చార్జ్ హుమాయున్ గారు 6వ వార్డు కౌన్సిలర్ అబ్దుల్ ఖయ్యూం (బాబూలాల్) 9వ వార్డు కౌన్సిలర్ గరికిముక్కు చంద్రబాబు 18వ వార్డ్ ఇంచార్జ్ కోమట్ల అనిల్ కుమార్ 20వ వార్డు ఇంచార్జ్ కొసనం సత్యనారాయణ 21వ వార్డు కౌన్సిలర్ పిచ్చిక సతీష్ బాబు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు కటకం నాగ కుమార్ గ్రంథాలయ కమిటీ చైర్మన్ రైతుల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ సాగు పద్ధతులపై శిక్షణ







**మైలవరం,జూన్ 13 (వార్తాప్రభ) :** స్థానిక రైతు భరోసా కేంద్రం నందు రైతులకు, ఆర్ బి కె సిబ్బందికి వేసవి దుక్కులు,వ్యవసాయ సాగు పద్ధతులపై మండల వ్యవసాయ అధికారి కె.సంధ్యారాణి ఆధ్వర్యంలో గురువారం శిక్షణా కార్యక్రమం నిర్వహిం చారు.ఈ శిక్షణ కార్యక్రమానికి జిల్లా శిక్షణా కేంద్రం, ఉపసంచాలకులు టి. మాధవీలత, మైలవరం సహాయ వ్యవసాయ సంచాలకులు శ్రీనివాసరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా మాధవి లత మాట్లాడుతూ ప్రస్తుత తరుణంలో వ్యవసాయంలో అవలంబించాల్సిన పద్ధతుల గురించి వివరించారు. వేసవిదుక్కులు, భూసార పరీక్షల ప్రాముఖ్యత,మట్టినమూనా సేకరణ గురించి రైతులకు అవగాహన కల్పించారు.సాయిల్ హెల్త్ కార్డు నందు సూచించ బడిన ఎరువుల మోతాదును,అందులో ఉన్న భూభౌతిక రసాయనం పరిస్థితులు, దాన్ని ఏ విధంగా బాగుచేయవచ్చు,దానిద్వారా సమగ్ర ఎరువుల యాజమాన్యం తదితర అంశాలను వివరించారు.మైలవరం సహాయ వ్యవసాయ సంచాలకులు (రెగ్యులర్) శ్రీనివాసరావు మాట్లాడుతూ ఆర్ బి కె లలో వరి విత్తనాలు యం టి యు–1061(MTU - 1061),బి పి టి– 5204 (BPT–5204) అందుబాటులో ఉన్నాయని అన్నారు.ఈ శిక్షణా కార్యక్రమంలో రైతులకు, ఆర్ బి కె సిబ్బందికి మట్టినమూనా తీసే పద్ధతి ని వివరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వనరుల కేంద్రం సహాయ వ్యవసాయ సంచాలకులు పి.మొనీషా, మండల మైలవరం విఏఏ ఐ. హానస్ రాయ్ తదితరులు పాల్గొన్నారు.

# పార్థసారధికి మంత్రి పదవి రావడంతో స్వీట్లు పంపిణీ చేసిన టిడిపి శ్రేణులు.

● కూటమి ప్రభుత్వంలో రైతులకు మేలు చేకూరుతుంది.







**నూజివీడు,జూన్ 13 (వార్తాప్రభ) :** నూజివీడు పట్టణంలోని ఎన్టీఆర్ కాంప్లెక్స్ లో మాజీ ఏఎంసీ చైర్మన్, నూజివీడు నియోజకవర్గ సర్పంచుల సంఘం అధ్యక్షులు కాపా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో టిడిపి శ్రేణులు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాపా శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు అభివృద్ధి, సంక్షేమ పథకాలను అందిస్తుందన్నారు. నూజివీడులో కూటమి అభ్యర్థి కొలుసు పార్థసారథి అత్యధిక మెజారిటీతో విజయం సాధించటంతో పాటు మంత్రివర్గంలో చోటు సంపాదించుకోవడం పట్ల కాపా శ్రీనివాసరావు హర్షం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వంలో రైతులకు తప్పకుండా మేలు జరుగుతుందన్నారు. నూజివీడు నియోజకవర్గంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను మంత్రి పార్థసారథి తప్పనిసరిగా పరిష్కరించేందుకు చొరవ తీసుకుంటారని కాపా శ్రీనివాసరావు అన్నారు. అదేవిధంగా నూజివీడు నియోజకవర్గంలో రైతుల కోసం చింతలపూడి ఎత్తిపోతల పథకం పూర్తి చేయడంతో పాటు, పోలవరం కాలువ ద్వారా నీటి సరఫరాకు చర్యలు తీసుకుంటామన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం నెరవేర్చడంతోపాటు నూజివీడు నియోజకవర్గ అభివృద్ధికి పార్థసారథి తప్పనిసరిగా తన వంతు కృషి చేస్తారని కాపా శ్రీనివాసరావు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చెరుకూరి దుర్గాప్రసాద్, మిట్టగూడెం గ్రామ సర్పంచ్ కొనకాల నరసింహారావు, పట్టణ కౌన్సిలర్ యార్లగడ్డ శివరామకృష్ణ ప్రసాద్, టిడిపి నాయకులు అక్కినేని చందు, విజయ్, వీరమాచినేని సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ఫస్ట్ ర్యాంకర్ ను సత్కరించిన ఉత్తమ ఉపాధ్యాయుడు



**కృత్తివెన్ను,జూన్ 13 (వార్తాప్రభ) :** జాతీయ ఉపకార వేతన ప్రతిభాన్వేషణ పరీక్షకు జిల్లా స్థాయిలో ప్రథమ ర్యాంకు సాధించిన జ డ్ పి హెచ్ చినగొల్ల పాలెం ఉన్నత పాఠశాల విద్యార్థిని పువ్వాడ నాగశ్రీ ని అదే గ్రామానికి చెందిన రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ గ్రహీత కొప్పినీడి సూర్య ప్రకాష్ దుశ్శాలువా తో సత్కరించారు.వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేసి,నాగ శ్రీ ఉన్నత చదువులు చదివి గ్రామానికి పేరు తీసుకు రావాలని కోరారు.

# రైల్ ఢీకొని గుర్తు తెలియని వ్యక్తి మృతి



**గుడివాడ,జూన్ 13 (వార్తాప్రభ) :** రైల్ ఢీకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన గుడివాడ రైల్వే స్టేషన్ పరిధిలో గురువారం జరిగింది. రైల్వే పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సుమారు 55 సంవత్సరాల వయసు కలిగి ఉన్న వ్యక్తి దోసపాడు రైల్వే స్టేషన్ - గుడివాడ రైల్వే స్టేషన్ మధ్య లోని అప్ లైన్ రైల్వే ట్రాక్ వద్ద గుర్తు తెలియని రైల్ ఢీకొని గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందాడు. మృతుడు బులుగు, కాషాయం రంగు గడులు గల తెలుపు హాఫ్ హాండ్స్ షర్ట్, ఎరుపు గడులు గల బులుగు లుంగి ధరించి ఉన్నట్లు, మృతుని కుడి చేతి మీద శ్రీరాములు అనే పచ్చబొట్టు ఉండడం జరిగిందన్నారు. మృతుని ఆచూకీ తెలిసిన వారు గుడివాడ ప్రభుత్వ రైల్వే పోలీస్ స్టేషన్ ఎస్సై సెల్ నెంబర్ 9440627570 కి సమాచారం ఇవ్వవలసిందిగా ఎస్సై కోరారు.

# టీడీపీ నాయకులు పాదయాత్ర

● జమలాపురం వరకు పాదయాత్ర చేసి శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న నేతలు





**జి.కొండూరు,జూన్ 13 (వార్తాప్రభ) :** సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం కూటమి ఘన విజయం సాధించడంతో పాటు మైలవరం నియోజకవర్గ శాసనసభ్యులు గా వసంత వెంకట కృష్ణ ప్రసాద్ అత్యధిక మెజారిటీ, నారా చంద్రబాబు నాయుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి గా ప్రమాణ స్వీకారం చేసిన శుభసందర్భం గా జి.కొండూరు తెలుగుదేశం పార్టీ గ్రామ అధ్యక్షులు పజ్జూరు వెంకటేశ్వర రావు (బుల్లి), తెలుగు రైతు మైలవరం నియోజక వర్గ ప్రధాన కార్యదర్శి అంకెం సురేష్ ఆధ్వర్యంలో గురువారం తెదేపా యువత, నాయకులు జమలాపురం లోని శ్రీ వెంకటేశ్వర స్వామి సన్నిధి వరకు పాదయాత్ర చేశారు.అనంతరం స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. పాదయాత్ర కు ఏ ఎం సి మాజీ చైర్మన్ ఉయ్యూరు వెంకట నరసింహారావు,పార్టీ సీనియర్ నాయకులు కందుల విశ్వకుమార్ గురువారం ఉదయం జెండా ఊపి ప్రారంభించారు. ఆంధ్ర రాష్ట్రానికి మంచి రోజులు వచ్చాయని, ఆంధ్ర రాష్ట్రం అభివృద్ధి పదంలో ముందుకీ సాగాలని స్వామివారిని కోరుకున్నట్లు నాయకులు తెలిపారు.

# మంత్రులను కలసి అభినందించిన జిల్లా మిల్క్ యూనియన్



**పెడన,జూన్ 13 (వార్తాప్రభ) :** కృష్ణా మిల్క్ యూనియన్ గురువారం నాడు రాష్ట్రంలోని వివిధ మంత్రులను కలసి అభినందించారు. యూనియన్ జిల్లా చైర్మన్ చలసాని ఆంజనేయులు నేతృత్వంలో పాలకవర్గం సభ్యులు దాసరి బాలవర్ధనరావు అర్జా వెంకట నగేష్ తదితరులు మంత్రులను కలిసిన వారిలో ఉన్నారు. మంత్రులు కింజరాపు అచ్చన్నాయుడు కొలుసు పార్థసారథి యాదవ్ కొల్లు రవీంద్ర లను శాలువాలతో సత్కరించారు.

# షుగర్ ఉన్నవారు రాత్రుళ్ళు అన్నం తినొచ్చా..








వార్తాప్రభ ఆరోగ్య చిట్కాలు

షుగర్ ఉన్నవారు ఫుడ్ విషయంలో చాలా జాగ్రత్తగా ఉండాలి. రక్తంలో చక్కెర స్థాయిలను పెంచే ఫుడ్స్ తీసుకోవడం తగ్గించాలి. మరి అన్నం రాత్రుళ్ళు తినడం మంచిదేనా తెలుసుకోండి.షుగర్ ఒక్కసారి వచ్చిందంటే జాగ్రత్తగా ఉండాల్సిందే. లేదంటే మన బాడీలోకి మనమే రోగాలని ఆహ్వానించినట్లు. షుగర్ వచ్చినవారు ఫుడ్ విషయంలో జాగ్రత్తగా ఉండాలి. మరీ ముఖ్యంగా రాత్రి భోజనం తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు పెరుగుతాయి. కాబట్టి, అన్నం తీసుకోకపోవడం మంచిది.

**అన్నం తింటే..** రోజూ అన్నంతింటే షుగర్ పెరిగే అవకాశం ఉంది. బియ్యంలో కేలరీలు ఎక్కువగా ఉంటాయి. అన్నం ఎక్కుగా తింటే రక్తంలో చక్కెర స్థాయిలు పెరుగుతాయి. ఇప్పటికే షుగర్ ఉంటే వైట్‌రైస్ వద్దు. వైట్ రైస్‌తో పోలిస్తే మన ఆరోగ్యానికి బ్రౌన్‌రైస్ మంచిది.

**ఎందుకు వద్దు..** టైప్ 2 షుగర్ ఉన్నవారికి శరీరం ఇన్సులిన్ నిరోధకతని కలిగి ఉంటుంది. రక్తంలో చక్కెర పెరుగుదలని సరిగ్గా భర్తీ చేయడానికి తగినంతగా ఉత్పత్తి చేయకపోవచ్చు. కాబట్టి.. రోజంతా కార్బోహైడ్రేట్స్ తినొచ్చు. రాత్రుళ్ళు మాత్రం వైట్‌రైస్ బదులు బ్రౌన్‌రైస్, క్వినోవా, ఫైబర్ ఎక్కువగా ఉండే ఫుడ్ తీసుకోవాలి. ఎందుకంటే..

**ఎక్కువగా గ్లైసెమిక్ ఇండెక్స్..** తెల్లబియ్యంలో గ్లైసెమిక్ ఇండెక్స్ ఎక్కువగా ఉంటుంది. అంటే త్వరగా జీర్ణమై రక్తంలో చక్కెర స్థాయిలను త్వరగా పెంచుతుంది. రాత్రిపూట జీవక్రియని మందగిస్తుంది. కాబట్టి, ఎక్కువగా %+×% ఫుడ్స్ తినడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు పెరుగుతాయి.

**బరువు పెరగడం..** బరువు పెరగడం అనేది మీరు ప్రతిరోజూ తినే ఆహారం, మీ శరీరంలోని సరైన జీవక్రియ, శోషణ, మీ జీవితంలో ఒత్తిడి స్థాయిలపై ఆధారపడి ఉంటుంది. తెల్లబియ్యంలో కార్బోహైడ్రేట్ కంటెంట్ ఎక్కువగా ఉంటుంది. బియ్యంలో అధిక కేలరీలు, కార్బోహైడ్రేట్స్ కారణంగా, బరువు పెరుగుతుంది. డయాబెటిక్ ఉన్నవారికి బరువు పెరగడం హానికరం.

**జీర్ణ సమస్యలు..** బియ్యంలో ఫైబర్ ఉండదు. కానీ, అధిక చక్కెర స్థాయిల కారణంగా జీర్ణవ్యవస్థపై చెడు ప్రభావం చూపుతుంది. షుగర్ ఎక్కువగా ఉంటే కాలేయం దెబ్బతింటుంది. కాబట్టి, రాత్రుళ్ళు వైట్ రైస్ బదులు, సలాడ్స్, బ్రౌన్‌రైస్, క్వినోవా వంటివి తినడం మంచిది.

# రోజూ ఓ స్పూన్ నెయ్యి తీసుకుంటే శరీరంలో వచ్చే మార్పులివే..





వర్షాకాలం రానే వచ్చేసింది. ఇందులో భాగంగా, మన డైట్‌లో కొన్ని మార్పులు చేసుకోవాల్సింది. అందులో నెయ్యి తీసుకోవడం ఒకటి.మంచి ఆహారమే.. మంచి ఆరోగ్యం అని చెప్పొచ్చు. ఆరోగ్యంగా ఉండడంలో నెయ్యి కీ రోల్ పోషిస్తుంది. ఇందులో భాగంగా వర్షాకాలంలో హెల్త్‌పై ప్రత్యేక శ్రద్ధ వహించాలి. మంచి ఆహారం తీసుకోవాలి. ఈ సీజన్‌లో ఎక్కుగా ఆరోగ్య సమస్యలు వస్తాయి. వాటి నుంచి మనల్ని మనం కాపాడుకోవాలంటే మన ఇమ్యూనిటీ బలంగా ఉండాలి. దాని కోసం ఇమ్యూనిటీని పెంచే నెయ్యి తీసుకోవాలి. నిజానికీ ఈ టైమ్‌లో రోజుకో స్పూన్ నెయ్యి తింటే చాలా సమస్యలు దూరమవుతాయి. అవేంటో తెలుసుకోండి.

**ఇమ్యూనిటీ..** నెయ్యి తీసుకుంటే ఇమ్యూనిటీ పెరుగుతుంది. నెయ్యిలో కొవ్వులో కరిగే విటమిన్స్ డి, కె, ఇ, ఎలు ఉన్నాయి. నెయ్యిలో యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఫంగల్, యాంటీ ఆక్సిడెంట్ లక్షణాలు ఉన్నాయి. ఇది ఇతర ఆహార పదార్థాల నుండి పోషకాలను గ్రహించడంలో సాయం చేస్తుంది. ఇవన్నీ ఇమ్యూనిటీని పెంచుతాయి. వర్షాకాలంలో వ్యాధులు సర్వసాధారణం. నెయ్యి తీసుకుంటే వాటి నుంచి మనల్ని మనం కాపాడుకోవచ్చు.

**జీర్ణ సమస్యలు..** అదే విధంగా, ఈ టైమ్‌లో జీర్ణ సమస్యలు కూడా ఉంటాయి. గ్యాస్ అసిడిటీ సమస్యలకి నెయ్యి ఔషధం. ఇందులో బ్యూట్రిక్ యాసిడ్ ఉంటుంది. పెద్దప్రేగు కణాలు తమకి ఇష్టమైన శక్తి వనరుగా బ్యూట్రిక్ యాసిడ్‌ని వాడతాయి. ఉదయమే ఓ గ్లాసు గోరువెచ్చని నీటిలో ఓ టీస్పూన్ నెయ్యి కలిపి తీసుకుంటే మలబద్ధకం నుండి రిలాక్స్ అయి జీర్ణక్రియ మెరుగ్గా అవుతుంది.

**జుట్టు, చర్మానికి..** నెయ్యి చర్మం, జుట్టుకి చాలా మంచిది. వర్షాకాలంలో ఇది కూడా అవసరమే. జ్ఞాపకశక్తిని పెంచేందుకు హెల్ప్ అవుతుంది. దీనిని తీసుకోవడం వల్ల పిల్లల్లో జ్ఞాపకశక్తి బాగా పెరుగుతుంది.

**బరువు తగ్గడం..** నెయ్యిలో మంచి ఫ్యాట్స్ ఉంటాయి. దీనిని తీసుకోవడం వల్ల బరువు తగ్గుతారు. దీనిని తీసుకున్న తర్వాత జీర్ణక్రియ బలంగా మారుతుంది. అతిగా తినకుండా కూడా ఉంటారు.

# టీటీడీని ప్రక్షాళన చేస్తాం...తిరుమల పవిత్రను కాపాడతాం

(మొదటి పేజీ తరువాయి)

ఉండాలి” అని సీఎం చంద్రబాబు అన్నారు.

**పేదరికం లేని సమాజాన్ని స్థాపించేందుకు శక్తినివ్వాలని కోరుకున్నా..** “పేదరికం లేని సమాజాన్ని స్థాపించేందుకు నాకు శక్తిసామర్థ్యాన్ని ఇవ్వాలని వెంకటేశ్వరస్వామిని కోరుకున్నా. సంపద లేనప్పుడు...సృష్టించడం కోసం రెండవ తరం ఆర్థిక సంస్కరణలు నేను తీసుకొచ్చాను. సంస్కరణలతో బ్రహ్మాండమైన రోడ్లు వచ్చాయి. దేశంలో మొదటి నేషనల్ హైవే నెల్లూరు–చెన్నైకు ఏర్పాటైంది. అది విజయవంతమవడంతో నాటి ప్రధాని వాజ్ పేయ్ దేశమంతా అమలు చేశారు..ఈ విధానం జిల్లాలకు కూడా విస్తరించింది. ఫోన్ అన్నం పెడుతుందా అన్నారు...కానీ ఇప్పుడు నిత్యవసర వస్తువైంది...ఆయుధమైంది. వర్చువల్ వర్క్ కు కూడా పనికొస్తోంది.” అని సీఎం చంద్రబాబు అన్నారు.

**నేను ఒక్కరి వాడిని కాదు...అందరి వాడిని ..** “పరదాలు కట్టడం అధికారులకు అలవాటైంది. జనాలు కలవకుండా కర్ఫ్యూ పెట్టారు..ఇలాంటి సంస్కృతి చూస్తే బాధేస్తోంది. పాలనలో కక్ష సాధింపు చర్యలు ఉండకూడదు...కానీ తప్పు చేసిన వారికి శిక్ష వేయకపోతే దేవుడు కూడా సహకరించరు. మంచివారిని కాపాడుకోవాలి...చెడు వ్యక్తులను శిక్షించి సమాజాన్ని కాపాడాలి. నా జీవితంలో నా కుటుంబానికి ఏమీ ఇవ్వాల్సిన అవసరం లేదు. 35 ఏళ్ల క్రితమే చిన్న వ్యాపారం స్థాపించి పెట్టి నా కుటుంబం రాజకీయాలపై ఆధారపడకుండా చేశాను. నా జీవితంలో కుటుంబానికి ఎక్కువ సమయం కూడా ఇవ్వలేదు. ఇప్పుడు కుటుంబానికి సమయం ఇస్తా. ఆదరించిన ప్రజలకు రుణపడి ఉంటా. మొన్నటి ఎన్నికల్లో ప్రజలను భయపెట్టారు. నాకు ప్రజలపై అపారమైన నమ్మకం, గౌరవం ఉంది. ప్రజలు గెలవాలి...రాష్ట్రం నిలవాలి...తెలుగువారు ఎక్కడున్నా తమ బాధ్యత నిర్వర్తించాలని కోరుతున్నా. ప్రజలు గెలిచారు...రాష్ట్రాన్ని నిలబెట్టారు...ప్రజలను గౌరవించాల్సిన బాధ్యత మాపై ఉంది. నేను ఏ ఒక్కరి వ్యక్తిని కాదు...అందరి వాడిని. ఐదుకోట్ల ప్రజలకు చెందిన వ్యక్తిని.” అని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.

**ఐదేళ్ల విధ్వంసంతో 30 ఏళ్లు వెనక్కి..** కొందరు మీడియా ప్రతినిధులు కూడా ప్రజాస్వామ్యం కోసం పోరాడి కోర్టుల చుట్టూ తిరిగారు. వాస్తవాలు చెప్పలేని దుస్థితి అనుభవించారు. నాయకులు, కార్యకర్తలు విపరీతమైన క్షోభ అనుభవించారు. శనివారం వస్తే ఎప్పుడు ఎవరి ఇంటిపైకి ప్రొక్లెయిన్ వస్తుందో...41ఏ నోటీసులిస్తారో భయపడే పరిస్థితి కల్పించారు. కానీ ఇప్పుడు చెట్లు నరకడం, పరదాలు కట్టడం, ప్రొక్లెయిన్ పంపడాలు ఉండవు. రాష్ట్రంలో ఇక ప్రజా పాలన ప్రారంభమైంది. ఉద్యోగులు కూడా ఇబ్బంది పడ్డారు. ప్రజలు కూడా అన్యాయం జరిగిందని చెప్పుకోవడానికి ఇబ్బంది పడ్డారు. ప్రతి ఒక్కరికీ న్యాయం జరుగుతుందని నాపై నమ్మకం పెట్టుకున్నారు...ఆ నమ్మకాన్ని నేను నిరూపించుకోవాలి. ఐదేళ్లలో జరిగిన విధ్వంసంతో రాష్ట్రం 30 ఏళ్లు వెనక్కి వెళ్లింది. తిరిగి పునర్నిర్మించుకోవాలి. పాలనలో రాగద్వేషాలకు తావు లేదు. ప్రజలు మమ్మల్ని ఆశీర్వదించి ప్రభుత్వంలో భాగం కావాలి. 2047 నాటికి దేశం ప్రపంచంలోనే నెంబర్–1 గా ఉంటుంది. ఏ దేశానికి వెళ్లినా భారతీయులు ఖచ్చితంగా ఉంటారు...అందులో తెలుగువారు ఎక్కువగా ఉంటారు. టెక్నాలజీ, ఐటీని అందిపుచ్చుకుని అంచలంచలుగా ఎదిగి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ దాకా వచ్చాం. రాబోయే రోజుల్లో కార్పొరేట్ గవర్నెన్స్, పబ్లిక్ గవర్నెన్స్ లో భారతీయులు రాణిస్తారు. సర్వీస్ ఎకానమీలో భారతీయుల సేవలు ప్రపంచానికి అవసరం ఉంటుంది. 2047 నాటికి నాటికి తెలుగుజాతి నెంబర్–1గా ఉంటుంది.” అని సీఎం చంద్రబాబు ఆకాంక్షించారు.

**తెలుగు జాతికి పెద్దగా ఉంటా..** “రాష్ట్రంలో పేదరిక నిర్మూలన చేయాల్సి ఉంది. ఆంధ్రప్రదేశ్ తో పాటు తెలంగాణ కూడా బాగుండాలి. తెలుగుజాతికి నేను పెద్దగా ఉంటా. విభజన జరిగినప్పుడు హైదరాబాద్ తెలంగాణకు వెళ్లింది...కష్టపడి ఏపీకి మంచి నగరం నిర్మించి అభివృద్ధి చేసి రుణం తీర్చుకోవాలనుకున్నా. అందుకే అమరావతి, పోలవరం ప్రారంభిస్తే అవి రెండూ గత ప్రభుత్వంలో పడకేశాయి, అమరావతి విధ్వంసం పాలైంది...ప్రతి ఎకరాకు నీళ్లిచ్చే జీవనాడి పోలవార్ని గోదావరిలో కలిపారు, ప్రజలు, ఎన్డీయే కార్యకర్తల ఆరోగ్యంతో బాగుండాలి...నేను అనుకున్న సంకల్పం ముందుకు వెళ్లేలా దేవుడు ఆశీర్వదించాలి. తిరుమల పవిత్రమైన దివ్యక్షేత్రం...ఈ దివ్య క్షేత్రాన్ని అపవిత్రం చేయడం భావ్యం కాదు. ప్రసాదాల నాణ్యత లేకుండా, శుభ్రం లేకుండా తిలోదకాలు తెచ్చారు. ఓం నమో వెంకటేశాయా...గోవింద నామస్మరణ తప్ప మరో మరో నినాదం కొండపై ఉండకూడదు. మొత్తం ప్రక్షాళన చేసి ప్రపంచమంతా అభినందించేలా టీటీడీని తీర్చిదిద్దుతాం. దొంగలే దొంగ దొంగ అంటూ అటెన్షన్ డైవర్షన్ చేస్తున్నారు...అలాంటి వారికి నేను సమాధానం చెప్పాల్సిన అవసరం నాకు లేదు. సంఘవిద్రోహ శక్తులు, రౌడీలు లేకుండా చేశాను. రాజకీయ ముసుగులో నేరస్తులు ఉండకూడదు. నేరాలు చేసినా తప్పించుకోలేరని సీఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు.

# ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు 5 అంశాలపై తొలి రోజు సంతకాలు

(మొదటి పేజీ తరువాయి)

పెంచాం... పెంచిన పెన్షన్ మూడు నెలలకు వర్తిస్తున్నందున జూలైలో దివ్యాంగులు రూ.12 వేలు తీసుకుంటారు. వృద్ధులు, దివ్యాంగులు, వితంతువుల సమస్యలను దృష్టిలో పెట్టుకుని పెన్షన్ పెంచాము. ఇబ్బందులు పడేవారిని గుర్తించి ప్రతి ఒక్కరికీ న్యాయం చేస్తాం.” అని సీఎం శ్రీ చంద్రబాబు అన్నారు.

**నైపుణ్య గణన పై 4వ సంతకం..** “యువత నైపుణ్యం లెక్కించేందుకు, దానికి అనుగుణంగా శిక్షణ ఇచ్చేందుకుక నైపుణ్య గణన కార్యక్రమానికి శ్రీకారం చుట్టాం. ప్రతి ఒక్కరికీ కోరికలు ఉంటాయి..కానీ వాటిని సాధించుకోవాలంటే కావాల్సిన నాలెడ్జ్, నైపుణ్యం కావాలి. ఉన్నత చదువులు చదివినా...సరైన స్కిల్స్ లేకపోవడంతో ఉద్యోగాలు రావడం లేదు. నాలెడ్జ్ ఎకానమీలో ముందుకు వెళ్తున్న సమయంలో తగిన స్కిల్స్ ఉంటే ప్రపంచంలో రాణించవచ్చు. ప్రపంచంలో ఇప్పటి వరకు జనాభా లెక్కలు చేశారు. కులాల వారీగా లెక్కులు తీశారు..కానీ మొదటి సారిగా స్కిల్ గణనకు శ్రీకారం చుట్టాం. ఎవరికి ఎలాంటి నైపుణ్యం ఉంది...దేశంలో ఏ ఉద్యోగాలు ఉన్నాయి...దానికి తగ్గ స్కిల్స్ ఉన్నాయా లేదా అన్నది లెక్కిస్తున్నాం. పెట్టుబడులు వచ్చినప్పుడు వేరే రాష్ట్రాల నుండి ఉద్యోగులు రాకుండా మనరాష్ట్రం నుండే కావాల్సిన మానవ వనరులు అభివృద్ధి చేయాలి. కావాల్సిన నైపుణ్యాన్ని అభివృద్ధి చేసేందుకు ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టాం. ఇది యువత భవిష్యత్తుకు సంబంధించిన అంశం.” అని సీఎం శ్రీ చంద్రబాబు పేర్కొన్నారు.

**అన్న క్యాంటీన్ ల పునరుద్ధరణపై 5వ సంతకం..** “పేదవాళ్లకు అన్నం పెట్టాలన్న ఉద్దేశ్యంతో గత టీడీపీ ప్రభుత్వ హయాంలో అన్నక్యాంటీన్ తీసుకొచ్చాం. రూ.5లకే అల్పాహారం, రూ.5 మధ్యాహ్న భోజనం, రూ5.లకే రాత్రి భోజనం అందించాం. చిరు ఉద్యోగులకు, కూలీ పనులకు వెళ్లేవాళ్లకు ఎంతో ఉపయోగపడింది. కర్నాటకలో ఇందిరా గాంధీ, తమిళనాడులో అమ్మ క్యాంటీన్ పేరుతో క్యాంటీన్ లు పెట్టారు...మనం ఇక్కడ అన్న క్యాంటీన్ పెట్టాం. కానీ గత ప్రభుత్వం అధికారంలోకి రాగానే మూసేసింది. చాలా మంది అన్నా క్యాంటీన్ లలో భోజనాలకు విరాళాలు కూడా ఇచ్చారు. కానీ ఇలాంటి బృహత్తర కార్యక్రమాన్ని రద్దు చేసి పైశాచిక ఆనందం పొందారు. అందుకే ఐదవ సంతకం అన్న క్యాంటీన్ల ఏర్పాటుపై చేశాను. ఎన్ని క్యాంటీన్లు పెట్టాలి అనేది పరిశీలించి త్వరలో నిర్ణయం తీసుకుంటాం” అని సీఎం చంద్రబాబు అన్నారు. 5 సంతకాల ద్వారా లబ్ధి పొందే వర్గాల సమక్షంలో ముఖ్యమంత్రి ఆయా ఫైళ్లపై సంతకాలు పెట్టారు.

# ఎన్టీఆర్‌కు ఆహ్వానం అందలేదా.. అల్లు అర్జున్‌కు చేదు అనుభవమేనా...?



**వార్తాప్రభ సినిమా..**

ఏపీ సీఎంగా చంద్రబాబు మరోసారి ప్రమాణ స్వీకారం చేశారు. తెలుగు రాజకీయాల్లో నాలుగు సార్లు సీఎంగా ప్రమాణ స్వీకారం చేసి చంద్రబాబు రికార్డు సృష్టించారు. ఈ కార్యక్రమానికి ప్రధాని మోదీ పలువురు కేంద్ర మంత్రులు సినీ ప్రముఖులు హాజరయ్యారు. సినీ ఇండస్ట్రీ నుంచి మెగాస్టార్ చిరంజీవి, రజినీకాంత్ మొదలగు వారు హాజరైయ్యారు. ఇక పవన్ కల్యాణ్ మొదటిసారి ఎమ్మెల్యే కావడంతో పాటు మంత్రిగా ప్రమాణస్వీకారం చేయడంతో ఆయన కుటుంబ సభ్యులు ఈ కార్యక్రమానికి హాజరైయ్యారు. రామ్ చరణ్ సైతం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఇదిలా ఉంటే చంద్రబాబు ప్రమాణ స్వీకారం కార్యక్రమానికి హరికృష్ణ కుమారులైన ఎన్టీఆర్ , కల్యాణ్ రామ్‌లు దూరంగా ఉన్నారు. ఈ కార్యక్రమానికి వీరికి ఆహ్వానం అందిందని ప్రచారం జరగ్గా.. తాజాగా అందుతున్న సమాచారం ప్రకారం ఎన్టీఆర్‌కు ఎటువంటి ఆహ్వానం అందలేదని తెలుస్తోంది. చంద్రబాబును అరెస్ట్ చేసిన సందర్భంలో ఎన్టీఆర్ నుంచి కనీస స్పందన కూడా లభించలేదు. దీంతో టీడీపీ అభిమానులు ఎన్టీఆర్‌పై అప్పట్లోనే తీవ్రం ఆగ్రహం వ్యక్తం చేశారు. దీని కారణంగానే ఎన్టీఆర్ , కల్యాణ్ రామ్‌లను ఈ కార్యక్రమానికి దూరం పెట్టినట్టు తెలుస్తోంది. ఇక మెగా ఫ్యామిలీ నుంచి అల్లు అర్జున్‌కు సైతం ఆహ్వానం అందలేదట. ఎన్నికల సమయంలో అల్లు అర్జున్ వైసీపీ అభ్యర్థికి మద్దతుగా నిలిచారు. మెగా ఫ్యామిలీ అంతా కూడా పవన్ కల్యాణ్‌కు అండగా నిలిస్తే..ఒక్క అల్లు అర్జున్ మాత్రం వైసీపీ అభ్యర్థికి తన మద్దతు ప్రకటించారు. నంద్యాల వైసీపీ అభ్యర్థి, తన స్నేహితుడు శిల్పా రవిచంద్ర కిశోర్ రెడ్డికి మద్దతు ప్రకటించడమే కాకుండా..అక్కడి వెళ్లి మరీ ప్రచారంలో పాల్గొన్నారు. ఈ ఘటనతో మెగా ఫ్యామిలీ వర్సెస్ అల్లు ఫ్యామిలీ అన్నట్టుగా మారిపోయింది పరిస్థితి. దీని కారణంగానే అల్లు అర్జున్‌కు ఈ కార్యక్రమానికి ఆహ్వానం అందలేదని సమాచారం. మొత్తానికి ఇండస్ట్రీలో స్టార్ హీరోలైన వీరిద్దరికి ఏకకాలంలో ఏపీలో కొత్తగా ఏర్పడిన ప్రభుత్వం షాకిచ్చిందనే కామెంట్స్ వినిపిస్తున్నాయి.

# నటుడు పృథ్వీరాజ్‌కు షాక్.. నాన్ బెయిలబుల్ అరెస్టు వారెంట్ జారీ

- భార్య శ్రీలక్ష్మి మనోవర్తి కేసులో విజయవాడ ఫ్యామిలీ కోర్టు ఆదేశాలు
- మనోవర్తి విషయంలో కోర్టు ఆదేశాలను పాటించని నటుడు
- హైకోర్ట్ ఆదేశాలనూ ఖాతరు చేయని వైనం




‘30 ఇయర్స్ ఇండస్ట్రీ’ పేరిట మంచి గుర్తింపు తెచ్చుకున్న సినీనటుడు పృథ్వీరాజ్‌కు ఊహించని షాక్ తగిలింది. విజయవాడ స్థానిక ఫ్యామిలీ కోర్టు అతడికి బుధవారం నాన్ బెయిలబుల్ అరెస్టు వారెంట్ జారీ చేసింది. మనోవర్తి చెల్లించాలంటూ పృథ్వీ భార్య బలిరెడ్డి శ్రీలక్ష్మి అతడిపై ఫ్యామిలీ కోర్టులో వేసిన కేసులో ఈ పరిణామం చోటుచేసుకుంది. భార్య బలిరెడ్డి శ్రీలక్ష్మికి నెలకు రూ.8 లక్షలు చెల్లించాలని ఫ్యామిలీ కోర్టు గతంలో ఆదేశాలు ఇచ్చింది. అయితే ఈ ఆదేశాలను పాటించని పృథ్వీ హైకోర్టులో సవాలు చేశారు. కేసును పరిశీలించిన న్యాయస్థానం తాత్కాలిక ఉపశమనం కల్పిస్తూ భార్యకు నెలకు రూ.22వేల చొప్పున చెల్లించాలని ఆదేశించింది. అప్పటి వరకు ఉన్న బకాయిలు మొత్తం చెల్లించాలని స్పష్టం చేసింది. అయితే పృథ్వీరాజ్ హైకోర్టు ఆదేశాలను కూడా ఖాతరు చేయలేదు. దీంతో భార్య శ్రీలక్ష్మి తన న్యాయవాదులు సుంకర రాజేంద్రప్రసాద్, సప్పా రమేష్, సీహెచ్ వడ్డీకాసులును సంప్రదించి ఫ్యామిలీ కోర్టులో పిటిషన్ వేశారు. పృథ్వీరాజ్ కోర్టుకు హాజరుకాకుండా కేసు వివరాలను ఒక దినపత్రికలో ప్రకటన చేశారని, కోర్టుకు హాజరుకావడం లేదని లాయర్లు పిటిషన్‌లో వివరించారు. ఫ్యామిలీ కోర్టు జడ్జి బుధవారం పిటిషన్‌ను పరిశీలించారు. పృథ్వీరాజ్‌కు నాన్‌బెయిలబుల్ అరెస్ట్ వారెంటు జారీ చేశారు. దీంతో పృథ్వీరాజ్ చిక్కుల్లో పడ్డట్టు అయింది.

# విరహ వేదనలో శోభితా .. నాగ చైతన్య ఎక్కడ అంటూ పోస్ట్

ఇటీవల సోషల్ మీడియాలో బాగా వినిపిస్తోన్న పేర్లలో శోభితా ధూళిపాళ ఒకరు. చేసింది తక్కువ సినిమాలే అయినప్పటికి అతి తక్కువ కాలంలోనే తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంది. ముఖ్యంగా నాగ చైతన్య వల్ల శోభితా ధూళిపాళ లైఫ్ లైన్‌లోకి వచ్చిందనే చెప్పాలి.సమంతతో విడాకుల తీసుకున్న తర్వాత తెలుగు హీరోయిన్ శోభిత ధూళిపాళతో రిలేషన్‌లో ఉన్నాడనే పుకార్లు షికార్లు చేస్తున్నాయి. దీనికి తగ్గట్టుగానే వీరిద్దరు కలిసి దర్శనం ఇవ్వడంతో ఇదింతా కూడా నిజమే అని అంతా భావిస్తున్నారు. నాగ చైతన్య, శోభిత ధూళిపాళతో కలిసి యూరప్ వెళ్లిన ఫొటోలు వైరల్ అయ్యాయి. ఓ వైన్ టేస్ట్ పార్టీ జరుగుతుండగా అక్కడికి వీరిద్దరూ కలిసి వెళ్లినట్లు తెలుస్తోంది.శోభిత పక్కనే నాగ చైతన్య దర్శనం ఇవ్వడంతో అందరు ఒక్కసారిగా షాక్ అయ్యారు. వీరిద్దరు పార్టీలో కలిసిన ఫొటోలు ఓ నెటిజన్ తన సోషల్ మీడియాలో పంచుకున్నాడు. దీంతో నాగ చైతన్య, శోభిత డేటింగ్‌లో ఉన్నారనేది మరోసారి రుజువు అయిందని నెటిజన్లు అభిప్రాయపడుతున్నారు. సమంతతో విడిపోయిన తర్వాత శోభితతో నాగ చైతన్య సీక్రెట్‌గా రిలేషన్ మెయిన్‌టైన్ చేస్తున్నారు.దీంతో నాగ చైతన్య, శోభిత ధూళిపాళ మధ్య డేటింగ్‌లో ఉన్నారంటూ వార్తలు పుట్టుకొచ్చాయి.

## ఏపీ సీఎంగా బాధ్యతలు తీసుకున్న అనంతరం..

# చంద్రబాబును సత్కరించిన ఎమ్మెల్యే వెనిగండ్ల రాము




**గుడివాడ,జూన్ 13 (వార్తాప్రభ) :** సీఎంఓలో గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు తీసుకున్న అనంతరం.. సీఎం చంద్రబాబును సత్కరించిన ఎమ్మెల్యే రాము. సీఎం హోదాలో ఐదు నిర్ణయాలపై సంతకం చేసిన అనంతరం చంద్రబాబును కలిసిన ఎమ్మెల్యే రాము. పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేస్తూ.. శాలువా వేస్తు సీఎం చంద్రబాబుకు గౌరవ సత్కారం చేసిన ఎమ్మెల్యే రాము. ఈ క్రమంలో ఏపీ చీఫ్ సెక్రటరీ నిరబ్ కుమార్ ప్రసాద్.. మంత్రి కొలుసు పార్థసారథిలతో కొద్దిసేపు ముచ్చటించిన ఎమ్మెల్యే రాము. సీఎంఓ మీడియా పాయింట్ లో ఎమ్మెల్యే రాము కామెంట్స్.. నేటి నుంచి పాతాళంలో ఉన్న ఆంధ్ర రాష్ట్ర.. దశా దిశా మారుతుంది. అన్ని వర్గాల ప్రజలు ప్రగతి పథంలో వెళతారు. భావితరాల ఉన్నతికి బాటలు ఏర్పడతాయి.. మెగా డీఎస్సీ పై సంతకం చేయడమే నిదర్శనం. ఎన్నికల ప్రచారంలో చెప్పిన ప్రతి హామీని చంద్రబాబు అమలు చేసి తిరతారనీ స్పష్టం చేశారు. ఇచ్చిన హామీ మేరకు బాధ్యతలు చేపట్టిన వెంటనే.... ప్రజల మంచి కోసం ఐదు నిర్ణయాలపై సంతకం చేయడం చంద్రబాబు నిబద్ధతకు నిదర్శనం. ఏపీ పునర్ నిర్మాణంలో నేను భాగస్వామ్యం అవుతున్నందుకు గర్విస్తున్నాను

# ఘనంగా నిర్వికల్పానంద భారతీ స్వామి వారీ 20వ ఆరాధన మహోత్సవం




**గుడివాడ,జూన్ 13 (వార్తాప్రభ) :** గురువారం ప్రణవశ్రమంలో శ్రీ శ్రీ నిర్వికల్పానంద భారతి స్వామి వారి 20 ఆరాధన మహోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగినది. స్వామి వారి విగ్రహానికి అభిషేకాలు అర్చనలు మొదలగు పూజా కార్యక్రమాలు శ్రీ ప్రణవశ్రమం పీఠాధిపతి శ్రీ శ్రీ స్థైర్యానంద సరస్వతి స్వామి వారు నిర్వహించడం జరిగింది. అనంతరం భక్తులకు అన్న ప్రసాదం కార్యక్రమం ఏర్పాటు చేసినారు. ఈ కార్యక్రమంలో పెయేటి చంద్రశేఖర్, రేలా శివప్రసాద్, ఆశ్రమం మేనేజర్ రామధేని వేణుబాబు, ఆదిరాజు మల్లికార్జున రావు, నల్లారి శేషగిరిరావు, మల్లంపల్లి వెంకట్రావు, పురోహితులు పొన్నాల గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# వైసిపికి దేవరపల్లి కోటి రాజీనామా



**గుడివాడ,జూన్ 13 (వార్తాప్రభ) :** బిసి నాయకుడు దేవరపల్లి కోటి వైసిపికి రాజీనామ చేస్తునట్లు తెలిపారు. గురువారం స్థానిక బంటమిల్లి రోడ్డులోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్లు సమావేశంలో కోటి మాట్లాడుతూ ప్రజా తీర్పును ప్రతి ఒక్కరు గౌరవించాలన్నారు. ప్రజలు టిడిపి, జనసేన, బిజెపిలకు ఓట్లు వేసి గెలిపించినప్పుడు తమ లాంటి వారు ఓడిపోయిన పార్టీలో ఉండడం మంచిది కాదని తాను వైసిపి పార్టీకి రాజీనామ చేస్తునట్లు తెలిపారు. త్వరలోనే తన అనుచరులతో సమావేశం ఏర్పాటు చేసి భవిష్కత్‌పై నిర్ణయం తీసుకుంటామన్నారు.

# విజయవంతంగా ముగిసిన ప్రభుత్వ పాఠశాలల.. వ్యాయామ ఉపాధ్యాయుల వాలీబాల్ పోటీలు

- విజేతలకు బహుమతులు అందజేసిన శ్రీ విజయనంద జూనియర్ అండ్ డిగ్రీ కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ కె. జ్యోతి రాజు..




**గుడివాడ,జూన్ 13 (వార్తాప్రభ) :** పట్టణం లోని ఎజీకే మున్సిపల్ పాఠశాల వాలీబాల్ కోర్టులో గత మూడు రోజులుగా జరుగుతున్న ప్రభుత్వ పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయుల వాలీబాల్ పోటీలు గురువారం విజయవంతంగా ముగిశాయి. వ్యాయామ ఉపాధ్యాయుడు ఎస్ .నాగేశ్వరరావు జట్టు ప్రథమ స్థానంలో నిలవగా, వై కిరణ్ కుమార్ మరియు మృత్యుంజయ రావుల జట్టులు ద్వితీయ తృతీయ స్థానాల్లో నిలిచాయి. పోటీల్లో విజేతలకు శ్రీ విజయనంద జూనియర్ అండ్ డిగ్రీ కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ కె. జ్యోతి రాజు బహుమతులు అందజేశారు. పోటీల్లో పాల్గొన్న ఉపాధ్యాయులందరూ చక్కటి క్రీడా స్ఫూర్తితో ఆడుతూ.. వారీ బాల్య దశను జ్ఞప్తికి చేసుకునేలా పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్నారని జ్యోతి రాజు అన్నారు. సెలవుల్లో తమలో ఫిట్నెస్ తగ్గకుండా, వాలీబాల్ పోటీలు ఎంతో ఉపయోగపడ్డాయని వ్యాయామ ఉపాధ్యాయుల పేర్కొన్నారు. పోటీలు నిర్వహణకు అన్ని విధాలుగా సహకరించిన శ్రీ విజయనంద జూనియర్ అండ్ డిగ్రీ కళాశాల యాజమాన్యానికి ప్రభుత్వ వ్యాయామ ఉపాధ్యాయులు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ పోటీల్లో పీడీలు గుంటూరు ప్రసాద్, జై శ్రీనివాసరావు, సిహెచ్ రవి, ఎం రాంబాబు లు ఎంపైర్లుగా వ్యవహరించారు. అలాగే ఈ పోటీల్లో జిల్లాలోని పలు ప్రభుత్వ పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం చంద్రబాబు తో కలిసి అమ్మ వారీ దర్శనంలో పాల్గొన్న ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

- సీఎం చంద్రబాబుకు ఘన స్వాగతం పలికిన ఎమ్మెల్యే వెనిగండ్ల రాము..





**గుడివాడ,జూన్ 13 (వార్తాప్రభ) :** ఇంద్రకీలాద్రి శ్రీ కనకదుర్గ అమ్మవారిని దర్శించుకున్న సీఎం చంద్రబాబు నాయుడు.. సీఎంతో కలిసి ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అమ్మవారి దర్శనంలో పాల్గొన్నారు. సీఎంగా చంద్రబాబు బాధ్యతలు చేపట్టనున్న నేపథ్యంలో.. గురువారం ఆయనకు ఎమ్మెల్యే రాము శుభాకాంక్షలు తెలియజేసారు. సీఎం చంద్రబాబు, టిడిపి నేతలకు వేద ఆశీర్వచనాలు అందజేసిన దేవస్థాన వేద పండితులు. ఆలయ సాంప్రదాయం ప్రకారం సీఎం చంద్రబాబు –భువనేశ్వరి దంపతులను.. శేష వస్త్రాలతో సత్కరించి అమ్మవారి ఫోటో.. ప్రసాదాన్ని దేవాదాయ శాఖ అధికారులు అందజేసారు. ఈ సందర్భంగా వెనిగండ్ల రాము మాట్లాడుతూ నమ్మి గెలిపించిన ప్రజల మేలు కోసం.. మనమందరం కష్టపడాలని చంద్రబాబు అన్నారన్నారు. నేటి నుండి రాష్ట్ర ప్రజలకు రామ రాజ్యపాలన అందుతుందని ఆకాంక్షించారు. ప్రజల శ్రేయస్సు.. రాష్ట్ర అభివృద్ధికై కూటమి నేతలందరం కష్టపడతామనీ స్పష్టం చేశారు. ఈ క్రమంలో అమ్మవారి కృపతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని కోరుకున్నారు. సీఎం చంద్రబాబు కుటుంబ సభ్యులతో కలిసి.. మహిమాన్వితమైన శ్రీ కనకదుర్గ అమ్మవారి దర్శించుకోవడం సంతోషకరమని పేర్కొన్నారు. సీఎం చంద్రబాబుతో పాటుగా మంత్రి కొల్లు రవీంద్ర, విజయవాడ ఎంపీ కేశినేని చిన్ని, పలువురు టిడిపి నాయకులు అమ్మవారిని దర్శించుకున్న వారిలో ఉన్నారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188